WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం, జూలై 21, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 306 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భారీ వర్షాలు

నేడు విద్యాసంస్థలకు సెలవు!



**అమరావతి (నినాదం):** ఏపీలో గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలుకురుస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ,

వివరాలు 2లో..

TV3 CHANNEL

శుభాంశు శుక్లా వల్ల విలువైన సమాచారం వచ్చింది

## రండి.. ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుందాం

### ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



**అమరావతి (నినాదం):** తాజాగా మహేంద్రా గ్రూప్ సంస్థ.. ఒక ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండంటూ ఒక యాడ్‌ను తయారు చేసింది. ఈ యాడ్‌ను ఆ సంస్థ చైర్మన్ ఆనంద్ మహింద్రా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ఏ భాషలో అయినా మాట్లాడండి.. ఏ దుస్తులైనా ధరించండి.. ఏ ఆహారమైన తీసుకొండి.. ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకుందామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రండి ఆంధ్రప్రదేశ్ నిర్మించుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేష్ ఆదివారం స్పందించారు.

తాజాగా మహేంద్రా గ్రూప్ సంస్థ.. ఒక ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండంటూ ఒక యాడ్‌ను తయారు చేసింది. ఈ యాడ్‌ను ఆ సంస్థ చైర్మన్ ఆనంద్ మహింద్రా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మంత్రి నారా లోకేష్.. ఈ యాడ్‌పై స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరిష్టమైన విధానాలతో వ్యాపార వాతావరణం అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రంలో తయారీ యూనిట్‌ను ఏర్పా టు చేయాలని మహేంద్ర గ్రూప్ సంస్థను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. 2లో

## సమాధానం చెప్పకుండా కక్షసాధింపు అంటే ఎలా?

### మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ, (నినాదం):** కల్తీ మద్యం తీసు కొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, డిజిటల్ పేమెంట్లు లేకుండా రూ.వేల కోట్ల

2

## వైకాపా నేత అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు




**సత్తెనపల్లి, (నినాదం):** వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు నోటీసులు జారీ చేశారు.

## విద్యార్థులకు శుభవార్త..

# తల్లికి వందనం

### 9, 10 తరగతుల ఎస్సీ డే- స్కాలర్ విద్యార్థులకు రూ.10,900 మొత్తాన్ని, హాస్టల్ విద్యార్థులకు రూ.8,800 నగదు మొత్తాన్ని ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో వేసింది





**అమరావతి (నినాదం):** కూటమి ప్రభుత్వం ఒక్కొ పథకాన్ని అమలు చేసుకుంటూ ముందుకెళ్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్‌తోపాటు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 9, 10 విద్యార్థులకు.. అలాగే ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవ త్సరం షెడ్యూల్డ్ క్యాస్ట్(ఎస్సీ) విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ పథకం ద్వారా 3.93 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంలో 40 శాతం వాటాగా.. రూ.382.66 కోట్లను తల్లుల ఖాతాలకు చంద్రబాబు సర్కార్ జమ చేసింది. అలాగే 9, 10 తరగతుల ఎస్సీ డే–స్కాలర్ విద్యార్థులకు రూ.10,900 మొత్తాన్ని విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేసింది. ఇక 9, 10 తరగతుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు రూ.8,800 నగదు మొత్తాన్ని ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో వేసింది. అదే విధంగా ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు.. మొత్తం ర్యాంకింగ్ ఆధారంగా రూ.5, 200 నుంచి రూ.10, 972 వరకూ పిల్లల తల్లుల ఖాతాలో నగదు వేసింది. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాయి. ఆ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ▸▸వివరాలు 2లో

## మృతదేహాలను పసిగట్టేస్తాయ్

### ఎన్డీఆర్ఎఫ్'లోకి ప్రత్యేక జాగిలాలు!



**న్యూఢిల్లీ, (నినాదం):** విపత్తుల నిర్వహణలో 'జాతీయ విపత్తు ప్రతిస్పందన దళానిది' కీలక పాత్ర. రెస్క్యూ ఆపరేషన్ల సమయంలో మానవ మృతదేహాలు, అవశేషాల ఆచూకీని పసిగట్టేలా ఎన్డీఆర్ఎఫ్ తొలిసారి జాగిలాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. దీని కోసం మృతదేహాల నుంచి వచ్చే వాసనను పోలి ఉండే ప్రత్యేక సెంట్‌ను విదేశాల నుంచి తీసుకు రావడం గమనార్హం. ▸▸వివరాలు 2లో

## మలేరియాపై పోరుకు ఐసీఎంఆర్ కొత్త వ్యాక్సిన్



**న్యూఢిల్లీ, (నినాదం):** మలేరియాను నివారించడంలో భారత్ మరో ముందడుగు వేసింది. దేశంలో మలేరియాను రూపుమాపడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అనే బహుళదశల స్వదేశీ రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఐసీఎంఆర్ దాని ప్రాంతీయ వైద్య పరిశోధన కేంద్రం, భువనేశ్వర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ ద్వారా బయోటెక్నాలజీ విభాగం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ భాగస్వామ్యంతో ▸▸వివరాలు 2లో

## జీతం.. పొజిషన్ ఆధారంగా హెచ్-1బి వీసా

### అమెరికాలో కీలక మార్పు..!




**న్యూఢిల్లీ, (నినాదం):** ట్రంప్ కార్యవర్గం తాజాగా హెచ్–1బి వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు యత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్

2

## ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధం



**న్యూఢిల్లీ, (నినాదం):** ఈ నెల 21 నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఉభయ సభల్లోని నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి, రాజ్యసభాపక్షనేత జేపీ నడ్డా అధ్యక్షత వహించారు. పహల్గాం ఉగ్రదాడి, బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ, ట్రంప్ కాల్పుల విరమణ వాదనలు వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి. ▸▸వివరాలు 2లో



2

## మంటల్లో ఫెర్రీ...

### సముద్రంలోకి దూకిన ప్రయాణికులు

**ఇండోనేషియా:** ఇండోనేషియా లోని సులవేసి ద్వీపంలో ఆదివారంనాడు ఘోర ప్రమాదం జరిగింది. సుమారు 300 మందితో వెళ్తున్న ఫెర్రీ మంటల్లో చిక్కుకోవడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో పలువురు హాహాకారాలు చేస్తూ నీటిలోకి దూకారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు స్థానిక మత్స్యకారుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద వివరాల ప్రకారం, 'కేఎం బార్సిలోనా 5' ఫెర్రీ టేలీజ్ ద్వీపం నుంచి మనడో పోర్ట్‌కు వెళ్తుండగా స్థానిక కాలమానం మధ్యాహ్నం 1.30 గంటలకు ఫెర్రీలో మంటలు చెలరేగాయి. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు సముద్రంలోకి దూకారు. ప్రమాదంలో ముగ్గురు మరణించగా, సుమారు 260 మందిని సహాయక బృందాలు కాపాడినట్లు ప్రావిన్షియల్ సెర్చ్ అండ్ రెస్క్యూ కార్యాలయ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

## ప్రజలు స్పష్టమైన మార్పును గమనిస్తున్నారు

### కేంద్ర మంత్రి పెమ్మసాని



**అమరావతి (నినాదం):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పరిపాలన, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.

## విశాఖలో రూ. 100 కోట్లు వసూళ్లు

### బోర్డు తిప్పేసిన సంస్థ



2

## ఏఏఐబీ దర్యాప్తుపై నాకు పూర్తి నమ్మకముంది

### పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు

**అమరావతి (నినాదం):** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఊహాజనిత కథనాలను ప్రచురించాయని పేర్కొంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు భారత పైలట్ల సమాఖ్య (ఎఫ్ఐపీ) లీగల్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎయిరిండియా విమాన ప్రమాదంపై తప్పుడు కథనాలు, ఊహాగానాలు ప్రచారం చేయొద్దని పాశ్చాత్య మీడియా వర్గాలను కోరారు. తనకు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తుపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎయిరిండియా ప్రమాదంపై తుది నివేదిక వచ్చే వరకు ప్రభుత్వం వేచి ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో మొదటి సారిగా ఎయిరిండియా బ్లాక్ బాక్స్ డేటాను విజయవంతంగా డీకోడ్ చేసినందుకు రామ్మోహన్ నాయుడు ఏఏఐబీని ప్రశంసించారు. ▸▸వివరాలు 2లో



## ఏఈఈ ఆత్మహత్యాయత్నం

### చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు



**అమరావతి (నినాదం):** సంచలనం కలిగించిన జలవనరులశాఖ తిరువూరు ఏఈఈ వి.కిషోర్ అదృశ్యం కేసు మిస్టరీ వీడింది. రాజమహేంద్రవరంలో గోదావరి ఒడ్డున ఆత్మహత్యకు యత్నిస్తున్న క్రమంలో ఏఈఈ కిషోర్‌ను పోలీసులు గుర్తించి కాపాడారు. శనివారం ఉదయం అతడు విశాఖ చేరుకుని అక్కడి నుంచి చనిపోవాలనే ఉద్దేశంతో రాజమహేంద్రవరం వచ్చాడు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా కిషోర్‌ను గుర్తించిన పోలీసులు.. అతని భార్యతో ఫోన్‌లో మాట్లాడిస్తూ ఆదివారం ఉదయం 8.20 గంటలకు పట్టుకున్నారు. ▸▸వివరాలు 2లో

## మద్యం కుంభకోణం

### వైకాపా ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

**విజయవాడ, (నినాదం):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ4గా ఉన్న వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మిథున్‌రెడ్డిని పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. మిథున్‌రెడ్డిని శనివారం అరెస్టు చేసిన సిట్ అధికారులు.. ఇవాళ విజయవాడ కోర్టు ఎదుట హాజరుపరిచిన సంగతి తెలిసిందే. అంతకు ముందు సిట్ కార్యాలయం నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని నిర్ధరించడంతో అధికారులు ఆయన్ను ఏసీబీ కోర్టు జడ్జి ఎదుట హాజరు పర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ కోర్టుకు నివేదించింది. సెక్షన్ 409, 420, 120(బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్టు 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపింది. సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని ▸▸వివరాలు 2లో



## తలసీమియా బాధితుల కోసం విశాఖలో రన్



### ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తలసీమియా బాధితులకు అండగా నిలవాలనే మా ప్రయత్నానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు వందనాలు : స్పందించిన సీఎం

**అమరావతి (నినాదం):** తలసీమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్టు అండగా నిలబడుతుంది. ఆ వ్యాధి బాధితుల కోసం శనివారం సాయంత్రం అంటే.. జులై 19వ తేదీ విశాఖపట్నం సాగర తీరంలో తలసీమియా రన్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రన్‌లో లక్షలాది మంది పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నా రంటే.. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తలసీమియా బాధితులకు అండగా నిలవాలనే మా ప్రయత్నానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు వందనాలు. తలసీమియా బాధితుల కోసం విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ ▸▸వివరాలు 2లో

## ప్రజలు స్పష్టమైన
# మార్పును గమనిస్తున్నారు

సంవత్సర కాలంలో సుపరిపాలన కంటే సూపర్ పాలన అందించామని పెమ్మసాని తెలిపారు. ప్రజలంతా గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మార్పు గమనిస్తున్నారని అన్నారు. ఈ గ్రామంలో సుమారు రూ.4.5 కోట్లతో రోడ్డు వేయడమే కాకుండా, కొంతమందికి ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేశామన్నారు. రూ.4 వేల పెన్షన్‌తోపాటు, ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ తల్లికి వందనం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనప్పటికీ.. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని చెప్పారు. గ్రామానికి పెమ్మసాని రావడం సంతోషమని, ప్రతి ఇంటికి వెళ్లి కూటమిపాలన, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో వైకాపా ప్రభుత్వం చేయని పనులను, కేవలం సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

# మద్యం కుంభకోణం...

సిట్ తరపు న్యాయవాది కోరారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. మిథున్‌రెడ్డి ప్యానెల్ స్పీకర్‌గా పనిచేశారని, ఆయన అరెస్టుపై స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## భారీ వర్షాలు... నేడు విద్యాసంస్థలకు సెలవు!

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయని పేర్కొంది. కాగా ఇప్పటికే విజయవాడ, గుంటూరులో కుండపోత వర్షాలు కురుస్తుండగా.. రేపు స్కూళ్లకు, కాలేజీలకు సెలవు ప్రకటించాలని కోరుతున్నారు. కాగా దీనిపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు.

## మలేరియాపై పోరుకు ఐసీఎంఆర్ కొత్త వ్యాక్సిన్

అడ్‌ఫాల్సీవాక్స్ అనే రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. అడ్‌ఫాల్సీవాక్స్ అనేది మలేరియాను కలిగించే ప్లాస్మోడియం పరాన్నజీవి రక్తంలో ఉన్న రెండు క్లిష్టమైన దశలను లక్ష్యంగా చేసుకోవడానికి రూపొందించిన మొట్టమొదటి చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్. ఈ వ్యాక్సిన్ మానవులను మలేరియా సంక్రమణ నుంచి రక్షించడమే కాకుండా.. వ్యాధి వ్యాప్తిని తగ్గిస్తున్నట్లు గుర్తించింది. ఐసీఎంఆర్ రూపొందించిన ఈ వ్యాక్సిన్ ప్రీక్లినికల్ దశలో మంచి ఫలితాన్ని చూపింది. ఇప్పటికే ఉన్న సింగిల్–స్టేజ్ వ్యాక్సిన్‌ల కంటే అడ్‌ఫాల్సీవాక్స్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు ఉన్నట్లు ప్రీ–క్లినికల్ డేటా చెబుతోంది. ఇది మానవుల్లో మెరుగైన దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని పెంచి..మలేరియా నిర్మూలనకు దోహదపడుతుంది. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన దశలోనే ఉంది. ఇంకా మార్కెట్‌లోకి అందుబాటులోకి రాలేదు.

## ఆపరేషన్ సిందూర్'పై చర్చకు సిద్ధం

**న్యూఢిల్లీ, (నినాదం):** పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా సమావేశాల్లో అన్ని అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్',భారత్– పాక్ కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న వాదనలపై ప్రతిపక్షాల లేవనెత్తే అంశాలపై తగిన విధంగా స్పందిస్తామన్నారు. పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగడంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, రాందాస్ ఆఠవలే, కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, గౌరవ్ గొగొయ్, ఎన్సీపీ–ఎస్పీ నాయకురాలు సుప్రియా సులె, డీఎంకే నేత టీఆర్ బాలు తదితరులు సమావేశానికి హాజరైనవారిలో ఉన్నారు. భారత్– పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ ప్రకటనలు, పహల్గాం దాడికి దారితీసిన లోపాలు, బిహార్‌లో ఓటరు జాబితా సవరణ తదితర అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొయ్ డిమాండ్ చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోసం తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియ ఇటీవల ప్రారంభమైన విషయం తెలిసిందే. సంబంధిత నోటీసుపై సంతకాలు చేసిన ఎంపీల సంఖ్య ఇప్పటికే 100 దాటిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. దిల్లీలోని అధికారిక నివాసంలో పెద్దమొత్తంలో కాలిపోయిన కరెన్సీ కట్టలు బయటపడిన వ్యవహారంలో జస్టిస్ యశ్వంత్ వర్మ చిక్కుకున్న విషయం తెలిసిందే. దీనిపై యశ్వంత్ వర్మ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## సమాధానం చెప్పకుండా
# కక్షసాధింపు అంటే ఎలా?

కుంభకోణానికి పాల్పడిన వారిని సిట్ అధికారులు విచారణ జరిపి అరెస్టు చేస్తున్నారని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్‌పై మంత్రి స్పందించారు. చేసిన తప్పులకు, అవినీతిపై.. ప్రజలకు, విచారణ అధికారులకు సమాధానం చెప్పకుండా కక్షసాధింపు అంటూ విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజా సేవే ముఖ్యమని, కక్షసాధింపు చర్యలు తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. మద్యం కుంభకోణం మాత్రమే కాదు.. రాష్ట్రంలో జరిగిన భూకుంభకోణాలు, ఇతర అవినీతి వ్యవహారాలల్లో భాగమైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యార్థులకు శుభవార్త..
# తల్లికి వందనం

దీంతో ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికి తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం ద్వారా 42,69,459 మంది తల్లుల ఖాతాల్లో 67,27,164 మంది విద్యార్థులకు రూ. 15 వేలు చొప్పున నగదు జమ చేస్తున్నారు. అయితే ఈ రూ.15 వేలల్లో రూ.2వేలు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే ఖాతాలకు మళ్లించి.. పాఠశాలల నిర్వహణ, అభివృద్ధి, పారిశుద్ధ్యం కోసం వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ తల్లికి వందనం నిధులను ఆయా కార్పొరేషన్ల ద్వారా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

# వైకాపా నేత అంబటి
# రాంబాబుకు పోలీసుల నోటీసులు

జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించారని ఆయనపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా జులై 21న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో సత్తెనపల్లి పట్టణ పోలీసు స్టేషన్‌లో అంబటి రాంబాబుపై కేసు నమోదైంది. తాజాగా సత్తెనపల్లి గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# మృతదేహాలను పసిగట్టేస్తాయ్..

బెల్జియన్ మాలినోయిస్, లాబ్రడార్ జాతులకు చెందిన శునకాలకు దీనిపై శిక్షణ ఇస్తున్నామని.. త్వరలోనే ఫస్ట్ బ్యాచ్‌ను విధుల్లోకి తీసుకోనున్నట్లు ఎన్డీఆర్‌ఎఫ్ అధికారులు తెలిపారు. "విపత్తు సమయంలో ప్రాణాలను కాపాడటంపైనే ఎన్డీఆర్‌ఎఫ్ ఇన్నేళ్లుగా ప్రధానంగా దృష్టి సారిస్తూ వచ్చింది. మృతదేహాలను, మానవ అవశేషాలను గుర్తించడం అంత ప్రాధాన్యమైన అంశంగా ఉండేది కాదు. అయితే.. కొండచరియలు విరిగిపడటం, రైలు, రోడ్డు ప్రమాదాల వంటి సందర్భాల్లో మృతదేహాలను వెలికితీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మృతులకు గౌరవప్రదంగా తుది వీడ్కోలు పలికేందుకు వారి మృతదేహాలను, అవశేషాలను కనుగొనడం చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలోనే తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఎన్డీఆర్‌ఎఫ్ బెటాలియన్‌లలో కొన్ని నెలల క్రితం అర డజను జాగిలాలకు ప్రత్యేక శిక్షణ ప్రారంభించాం" అని వెల్లడించారు. "ప్రాణాలతో ఉన్నవారికంటే చనిపోయినవారిని గుర్తించడం చాలా కష్టం.

దేశంలోని ఆయా రాష్ట్రాల రెస్క్యూ బృందాల్లో ఇటువంటి ప్రత్యేక జాగిలాలు ఉన్నప్పటికీ.. వాటి సంఖ్య చాలా తక్కువ. పైగా.. వాటి సక్సెస్ రేటు ఆశించిన స్థాయిలో లేదు. ఘటనాస్థలంలో వాతావరణ పరిస్థితులు, మంచు, ఇతర వాసనల వంటివి వాటి పనితీరుపై ప్రభావం చూపొచ్చు. మరోవైపు.. శునకాలకు ఇటువంటి శిక్షణ ఇవ్వడం సవాళ్లతో కూడుకున్న అంశం. ఎందుకంటే.. మానవ మృతదేహాలు, శరీరభాగాల లభ్యత అంత సులభమేమీ కాదు. అందుకే విదేశాల నుంచి ప్రత్యేక సెంట్ తీసుకొచ్చాం" అని చెప్పారు. "వచ్చే నెలలో ఈ జాగిలాలకు శిక్షణ పూర్తవు



తుందని భావిస్తున్నాం. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఎన్డీఆర్‌ఎఫ్ బెటాలియన్లలో వీటిని అందుబాటులో ఉంచుతాం. క్షేత్ర స్థాయిలో రంగంలోకి దించిన అనంతరం.. వీటి సక్సెస్ రేటు గురించి తెలుస్తుంది" అని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇటీవల తెలంగాణలోని శ్రీశైలం ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో కార్మికులు చిక్కుకుపోయిన సమయంలో కేరళ పోలీసు విభాగానికి చెందిన రెండు జాగిలాలను మోహరించిన విషయం తెలిసిందే. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడినప్పుడు కూడా సహాయక చర్యల్లో వీటినే ఉపయోగించారు.

# ఏఈఈ ఆత్మహత్యాయత్నం

ప్రస్తుతం రాజమహేంద్రవరం నుంచి తిరువూరుకు తీసుకొస్తున్నారు. తనకు బదిలీ జరిగినా స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితో తమ శాఖ ఉన్నతాధికారులు రిలీవ్ చేయడంలేదని ఆరోపిస్తూ, ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ శుక్రవారం లేఖ రాసి ఏఈఈ అదృశ్యమవడం కలకలం రేపింది. ఆ లేఖ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, అతని సెల్‌ఫోన్‌ను ట్రాక్ చేస్తే ఖమ్మం జిల్లా వీఎం బంజరులో సిగ్నల్ చివరిసారి ఆగినట్లు గుర్తించారు. ప్రత్యేక బృందాలతో రాత్రి పొద్దుపోయే వరకు ఆ పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ దొరకలేదు. ఒకవైపు సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తూనే సెల్‌ఫోన్ సిగ్నల్స్‌పై పూర్తి నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 7.02 గంటల సమయంలో కొన్ని నిమిషాల పాటు సెల్‌ఫోన్ ఆన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఏఈఈ భార్య ఫోన్ మాట్లాడేందుకు ప్రయత్నించినా స్పందించలేదని తెలిసింది. అంతలోనే మళ్లీ ఫోన్ ఆగిపోయింది. దాంతో చివరిసారి సిగ్నల్ ఆధారంగా గాలించడానికి తిరువూరు ఎస్సై సత్యనారాయణ నేతృత్వంలోని పోలీసు బృందం, ఏఈఈ మామయ్య ఆనందరావులతో కలిసి బయలుదేరి సాయంత్రానికి విశాఖపట్నం చేరుకుని గాలించారు. ఏఈఈ శుక్రవారం తిరువూరు నుంచి బస్సులో బంజరు చేరుకుని, అక్కడి నుంచి రాజమహేంద్రవరంలో దిగి, ఏటీఎం నుంచి రూ.500 నగదు డ్రా చేయడాన్ని పోలీసులు



గుర్తించారు. చివరికి రాజమహేంద్రవరంలో గోదావరి ఒడ్డున పోలీసులకు చిక్కాడు. నెల రోజుల కిందట కంచికచర్ల డివిజన్ పరిధిలోని గౌరవరం సెక్షన్‌కు బదిలీ అయినా, అప్పటి నుంచి అధికారులు రిలీవ్ ఉత్తర్వులు ఇవ్వలేదు. అదృశ్యం నేపథ్యంలో ఈఎన్‌సీ ఆదేశాలతో వెంటనే రిలీవ్ చేస్తూ శనివారం డీఈఈ లిఖిత పూర్వక ఆదేశాలిచ్చారు. తిరువూరుకు సంబంధించిన బాధ్యతలు స్పెషల్ డివిజన్ అధికారులకు అప్పగించి, కంచికచర్ల డివిజన్‌లో బాధ్యతలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# రండి.. ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుందాం

తమ రాష్ట్రంలో.. మీరు పెట్టుబడులు పెట్టాలనుకోవడాన్ని తాము చాలా విలువైన అంశంగా పరిగణిస్తున్నామన్నారు. అదీకాక మీ సంస్థ ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ, ఏరో స్పేస్ తయారీ రంగాన్ని విస్తరించాలనుకుంటున్నట్లు తాను తెలుసుకున్నాని ఈ సందర్భంగా నారా లోకేశ్ వివరించారు. ఇక మీ యాడ్ సైతం తన మనస్సును కట్టిపడేసిందన్నారు. రాష్ట్రంలో మీ వాహనాలకు పెద్ద మార్కెట్ ఉందన్నారు. సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో మీ తయారీ సంస్థ ఏర్పాటును తాము పరిగణలోకి తీసుకుంటామన్నారు. మీ బృందానికి ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నాను.. అలాగే ఇక్కడ అందుబాటులో ఉన్న సమృద్ధి అవకాశాలను ప్రదర్శించాలనుకుంటున్నానని ఆనంద్ మహేంద్రకు నారా లోకేశ్ తెలిపారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ వద్ద ఏరో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం విరమించుకుందంటూ ఈ వారం ప్రారంభంలో వార్తలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చేందుకు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మంత్రి నారా లోకేష్ స్పందించారు. బెంగళూరులో ఏరో స్పేస్‌లో పెట్టాలనుకున్న పెట్టుబడుదారులకు ఆయన కీలక సూచన చేశారు. మీ కోసం నా వద్ద మంచి ఆలోచన ఉందన్నారు. మీరు ఆంధ్రప్రదేశ్ వైపు ఎందుకు దృష్టి కేంద్రీకరించకూడదని ప్రశ్నించారు. అత్యుత్తమ ప్రోత్సాహకాలతోపాటు వేలాది ఎకరాల భూమిని మీ కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు త్వరలో మిమ్మల్ని కలిసి మాట్లాడాలని ఆశిస్తున్నామన్నారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

# గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా



**హైదరాబాద్, (నినాదం):** గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్' వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్‌ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడికి 'గద్దర్' పురస్కారం దక్కలేదని, అతడి ప్రతిభకు తగ్గ అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు. 'కాలేజ్ బుల్లోడా', 'వాస్తు బాగుందే', 'రంగా రంగా రంగస్థలానా', 'బొమ్మోలే ఉన్నదిరా పోరి', 'నాటు నాటు' వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర స్పెషల్ సాంగ్స్‌తో రాహుల్ శ్రోతలను అలరించారు. 'రంగమార్తాండ'తో నటుడిగానూ ఆకట్టుకున్నారు.

## నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగవద్దు: కేటీఆర్

జైపూర్: నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాదికి నష్టం జరగకూడదన్నారు. "బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు వస్తున్నాయి. రాజకీయలబ్ధి కోసం విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. ప్రజలు రోడ్ల మీద ధర్నాలు చేయనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ప్రజలు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు" అని చెప్పారు. హిందీ భాష గురించి మాట్లాడుతూ.. భాష అనేది మాట్లాడానికే కాదని, సంస్కృతికి ఒక గుర్తింపు లాంటిదన్నారు. భారత్‌లో 22 అధికార భాషలు, 300 అనాధికార భాషలు ఉన్నాయని చెప్పారు. తాము ఎవరిపైనా తెలుగు భాషను రుద్దనప్పుడు.. వాళ్లు (కేంద్రం) ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.





## హైదరాబాద్‌లో బోనాల సందడి

హైదరాబాద్: నగర వ్యాప్తంగా బోనాల జాతర సందడి మొదలైంది. అమ్మవారి ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు బోనాలతో బారులు తీరారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రులు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు



# విశాఖలో రూ. 100 కోట్లు వసూళ్లు

**అమరావతి (నినాదం):** విశాఖలో మాక్స్ సంస్థ ఘరానా మోసానికి పాల్పడింది. స్నేహ ముచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ పేరిట డిపాజిట్ల పేరుతో 2008 నుంచి వసూళ్లు చేసింది. 12 శాతం వడ్డీ ఇస్తామని యాజమాన్యం హామీ ఇవ్వ దంతో 2500 మంది జనాలు డిపాజిట్లు చేశారు. రూ. 100 కోట్లు వసూలు అయిన తర్వాత బోర్డు తిప్పేశారు. దీంతో దువ్వాడ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో మాక్స్ సంస్థ చైర్మన్, రిటైర్డ్ ఐఆర్‌ఎస్ శివభాగ్యరావు కోసం పోలీసులు గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రధానంగా రిటైర్డ్, ప్రభుత్వం ఉద్యోగుల నుంచే భారీగా డిపాజిట్లు సేకరించినట్లు తేలింది. మాక్స్ సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, సంస్థ డైరెక్టర్లు సీతామహాలక్ష్మి , విశ్వేశ్వరరావుతో పాటు ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

## శుభాంశు శుక్లా వల్ల విలువైన సమాచారం వచ్చింది
### ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**కర్నూలు, (నినాదం):** ఇస్రో ఆధ్వర్యంలో ఎన్నో అంతరిక్ష పరిశోధనలు కొనసాగుతున్నాయని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. కర్నూలు ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. అంతరిక్ష పరిశోధనలపై మీడియాతో మాట్లాడారు. శుభాంశు శుక్లాను ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు పంపి క్షేమంగా తిరిగి రప్పించడం వల్ల గగన్ యాన్ మిషన్‌కు ఎంతో ఉపయోగకరమైన సమాచారం వచ్చిందన్నారు. ఈ సంవత్సరాన్ని గగన్ యాన్ సంవత్సరంగా ప్రకటించామన్నారు. నాసా, ఇస్రో ఆధ్వర్యంలో 12 రాకెట్లను రూపొందిస్తున్నామని, దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్ని విధాల ప్రోత్సాహం ఇస్తున్నారని నారాయణన్ వెల్లడించారు. రాకెట్లో ప్రయాణం చేసేటప్పుడు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, క్షేమంగా బయటకు వచ్చేందుకు ప్రయోగం చేస్తున్నామని అందుకోసం శుక్లా, ప్రశాంత్ నాయర్‌కు పది నెలల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు.




## జీతం.. పొజిషన్
# ఆధారంగా హెచ్-1బి వీసా

సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికి పంపింది. వాస్తవానికి ఎన్ని హెచ్–1బి వీసాలు జారీ చేయాలనే చట్టపరమైన పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉంది. వీటిల్లో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ ఉన్న వర్కర్ల కోసం రిజర్వు చేశారు. ఇక ఎటువంటి పరిమితి లేని వీసాలను విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. 2026 కోసం వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడంతో ప్రాసెస్‌ను నిలిపివేసినట్లు శుక్రవారం యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో 2026 సంవత్సరానికి లాటరీ విధానం ఉండకపోవచ్చు. ప్రస్తుతం పరిమితి ఆధారంగా లాటరీ విధానంలో వీసాదారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సిన కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి. ట్రంప్ తొలివిడత అధికారంలోకి వచ్చాక.. లాటరీ విధానంలో కాకుండా.. సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశారు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్సహించేందుకు ఈ విధానం అమలు చేసినట్లు తెలుస్తోంది. దీంతోపాటు తక్కువ శ్రేణి జీతాలున్న పొజిషన్లలో విదేశీయుల నియామకాలను నియంత్రిచేందుకు ఉపయోగపడింది. నాడు 'బై అమెరికన్, హైర్ అమెరికన్' అనే కార్యక్రమం కింద దీనిని నిర్వహించారు. 2021లో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీనిని పక్కనపెట్టారు. ఇక తాజాగా డీహెచ్‌ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు 1,000 వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్లు బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ చేసింది. దీని వల్ల హెచ్–1బి ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని పేర్కొంది. వాస్తవానికి ఏ కంపెనీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకుండా లాటరీ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ, చాలా పెద్ద కంపెనీలు అధిక దరఖాస్తులు చేసి.. ఎక్కవ వీసాలను దక్కించుకొంటున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్రొగ్రెస్ అనే మేధోమథన సంస్థ ఈ లాటరీ విధానాన్ని తొలగించాలని సూచించింది. సీనియార్టీ, జీతం ఆధారంగా వీసాలు జారీ చేస్తే వాటి ఆర్థిక విలువ 88 శాతం పెరుగుతుందని పేర్కొంది.

## ఏఏఐబీ దర్యాప్తుపై
# నాకు పూర్తి నమ్మకముంది

గతంలో బ్లాక్ బాక్సును డీకోడ్ చేయాలంటే విదేశాలకు పంపే వారని.. కానీ, ఇప్పుడు ఆ పనిని దిల్లీలోనే చేయడం అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ఇప్పటికే ఏఏఐబీ పాశ్చాత్య మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేసినప్పటికీ.. అవి తమ స్వలాభం కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తుది నివేదిక వచ్చే వరకు విమాన ప్రమాదంపై ఎవరూ ఎటువంటి నిర్ణయానికి రావద్దని పునరుద్ఘాటించారు. నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేశాక తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామన్నారు. కాగా ఏఏఐబీ ఇటీవల 15 పేజీలతో ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని తెలిపింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది.

## తలసీమియా బాధితుల
# కోసం విశాఖలో రన్

నిర్వహిస్తే వందల మంది ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేశారు. ప్రమాదకరమైన ఈ వ్యాధిపై చైతన్యం తెచ్చేందుకు, బాధితులకు అండగా ఉండేందుకు విశాఖ సాగర తీరంలో శనివారం సాయంత్రం నిర్వహించిన తలసీమియా రన్‌కు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ మద్దతు తెలియజేశారు. ఒక మంచి కార్యక్రమం చేపడితే ప్రజలు ఎంత మద్దతుగా ఉంటారో చెప్పడానికి ఈ స్పందనే ఉదాహరణ. అందరికీ ధన్యవాదాలు. మీ అందరి మద్దతుతో మా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేస్తాం.. అని పేర్కొన్నారు. ఈ తలసీమియా బాధితుల కోసం విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో ప్రముఖ దర్శకుడు ఎస్ ఎస్ తమన్ సారథ్యంలో సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. అలాగే శనివారం సాయంత్రం విశాఖపట్నంలో సైతం తలసీమియా బాధితుల కోసం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెయిట్ లిఫ్టర్ కరణం మల్లేశ్వరి సైతం హాజరయ్యారు. ఈ కార్యక్రమం కూడా సూపర్ డూపర్ సక్సెస్ అయింది.

# సామాజిక సేవకుడు, పర్యావరణవేత్త కిష్టయ్య గుప్తా..

## సేవే దైవం దయా గుణమే ముఖ్యం





**జవహర్‌నగర్, జూలై 20 ( నినాదం):** సేవే దైవమని దయా గుణమే ముఖ్యమని సేవకు మించిన పుణ్యం లోకంలో ఇంకేదీ లేదని సేవకు ప్రతిరూపం మనీ గండ్ల కృష్ణయ్య గుప్తాయే నని ఆయన గురించి తెలిసినవారు ఇట్టే చెప్పేస్తారు. ఆ రోజుల్లో అయినా ఈ రోజుల్లో అయినా ఏ కార్యక్రమం చేయాలన్నా డబ్బులతో కూడుకున్న పని అయినప్పటికీ తాము పది మందికి ఆదర్శంగా ఉండాలని ఉద్దేశంతో గత 20 సంవత్సరాల నుండే పలు సేవా, సంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఆ కుటుంబం పదిమందికి కాదు వేల మందికి ఆదర్శంగా నిలుస్తూ వస్తుంది. రంగారెడ్డి జిల్లా అమీర్పేట మండలం సమీపంలోని జెగ్గంగూడ గ్రామ వాస్తవ్యులైన మనీగండ్ల కిష్టయ్య గుప్తా తమ కుటుంబం 20 సంవత్సరాల నుండి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులకు తాము ఏడుగురు కుమారులు, ఏడుగురు కుమార్తెలు సంతానం అన్నారు. తాను మా కుటుంబంలో 14వ సంతానం అన్నారు. తనకు 17 సంవత్సరంలోనే జెగ్గంగూడ వాస్తవ్యులైన కొవ్వూరి విశ్వనాథం, కొవ్వూరి పెంటవ్వ మూడవ కూతురైన వీరమనితో వివాహం జరిగిందన్నారు. తనకు నలుగురు కుమారులు అని వారికి పెండ్లిలు చేయడం జరిగిందన్నారు వారి సంతానం తో కలిసి మొత్తం 18 మంది ప్రస్తుతం ఉమ్మడి కుటుంబం గానే ఉన్నామన్నారు. ప్రస్తుతం మాది ఉమ్మడి కుటుంబం గనే కొనసాగుతుందని అందరూ ఆత్మీయతలతో కూడి ఆదర్శ కుటుంబంగా నిలుస్తుందని ఇటీవల తమ గ్రామ పంచాయతీ నుండి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు కలిసి ఉత్తమ ఆదర్శ కుటుంబంగ పురస్కారాన్ని అందించారన్నారు. మేము రైస్ మిల్, కిరాణా షాప్, ఆటోమొబైల్స్ వివిధ వ్యాపారాలలో రాణిస్తున్నామని చిన్ననాటి నుండే మేము కష్టపడి పైకి వచ్చామని, మా పెద్దలు సేవా కార్యక్రమాలలో పాల్గొనగా 2005 వ సంవత్సరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉచిత వివాహాల చారిటబుల్ ట్రస్టును అనే సంస్థను 2005 సంవత్సరంలో స్థాపించడం జరిగిందనరు. ఈ సంస్థ 15 మంది సభ్యులతో ప్రారంభమై, ఈ 15 మంది సభ్యులు ఒక్కొక్కరు 1100 రూపాయలు చొప్పున నిధులను సమకూర్చి అప్పుడు రత్నాలయం ప్రస్తుతం ( శామీర్పేట్ ) వేదికగా సిద్దిపేటకు చెందిన ఆరుగురు జంటలకు ఉచిత వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. 2006 వరకు తమ సంస్థలో 15 మంది సభ్యులు నుండి 60 మంది సభ్యుల వరకు సభ్యత్వం పెరిగిందన్నారు. 60 మంది సభ్యులు ఒక్కొక్కరు 600 రూపాయలు చొప్పున నిధిని ఏర్పాటు చేసుకొని పెద్దల సలహా ప్రకారం 2006, 2007 సంవత్సరంలో కూడా లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణం వేదికగా 20 ఉచిత వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. మా సభ్యత్వలు 60 మంది నుండి 140 మందికి పెరిగిందని తెలిపారు. 2007 నుండి 2017 వరకు 350 ఉచిత వివాహాలు జరిపించామన్నారు. ఇప్పటివరకు 350 వివాహాలు జరిపించడం జరిగిందని, ఈ వివాహంలోని జంటలకు పుస్తె, మట్టెలు, వెండి జంధ్యలు, చెంబు, తాంబూలం, పరదా, జంపకాన, పెళ్లి పీటలు, ఒక కురిచి, ఒడి బియ్యం సామాగ్రి తో పాటు తదితర వస్తువులను అందజేయడంతో పాటు 300 మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని సంస్థ చైర్మన్ మనీగండ్ల కిష్టయ్య గుప్త తెలిపారు. వీరి గురించి చుట్టుపక్కల కాకుండా పలు జిల్లాలో సైతం వీరి శ్రీ కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ గురించి పలువురు చర్చించుకోవడం గమనహర్వం.

**అరుగుదుగా లభించే ఏకబిల్వం మొక్కల పంపిణీ..**

దేశంలోనే అరుదుగా లభించే ఏకై బిల్వం మొక్కలను పంపిణీ చేస్తూ ఉంటారు. మొక్కలను అందుకున్న వారిలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మత్రి ఈటెల రాజేందర్, చేర్యాలకు చెందిన ఎమ్మెల్సీ రాజలింగం గౌడ్, ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, వీరితోపాటు మరికొంతమంది పోలీస్ అధికారులు ఉన్నారు. వీరు గత నాలుగు సంవత్సరాల నుండి ఈ మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కాశీలో కూడా తిలబండేశ్వర్ దేవాలయంలో, నైమిశారణ్యం సాయిబాబా దేవాలయంలో, శ్రీశైలం దేవస్థానంలో, వనములో బాసర ఆర్యవైశ్య సంఘం ఆవరణంలో ఏకబిల్వం మొక్కలను నాటామని తెలిపారు. ఇంకా తనను ఎవరైనా కోరితే వారికి ఉచితంగా ఈ మొక్కలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తన అక్కగారైన శ్రీమతి చింతల జానమ్మ గారు, తాను కొన్ని ఏళ్ల క్రితం తుర్కపల్లి నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో 42 ఎకరాల గుట్టలు కొన్నామని దానిలో మూడు ఎకరాల స్థలంలో కోటిలింగాల గుడి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న శ్రీ మనీగండ్ల కిష్టయ్య గుప్తా గారు ధార్మిక లోకంలో ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని వాసవి కిరణాలు ఆశిస్తున్నట్లు వాసవి సభ్యులు తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే ధ్యేయంతో, అనేకమంది జీవితాలలో వెలుగులు నింపిన మనీగండ్ల కిష్టయ్య గుప్తా ప్రయత్నాలను పాఠకులకు పరిచయం చేస్తున్నాం:

**సామాజిక మరియు సాంస్కృతిక సేవలు..**

350కి పైగా ఉచిత పెళ్లిళ్లు నిర్వహించారు, ఒక్కో వివాహానికి ఆయే మొత్తం కర్చు సమకూర్చారు, సామూహికంగా కాకుండా ఒక్కొక్క వివాహం ఒక ఒక్కరోజు జరిపించడం జరిగింది. పేద కుటుంబాలకు ఉచితంగా సహాయం చేయడం ద్వారా, వారి జీవితాల్లో మేలు కలిగింది. ఇవి అరుదుగా లభించే మొక్కలు, శివునికి అత్యంత ప్రీతికరమైనవి 10,000కి పైగా ఏకబిల్వం మొక్కలు ఉచితంగా అందించడం జరిగింది. వేద సంప్రదాయాలను కాపాడే ప్రయత్నంగా 100 కి పైగా ఉపనయన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం 108 సేవలను ప్రారంభించక ముందే ఉచిత అంబులెన్స్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే విధంగా అంబులెన్స్ సేవలను అందించారు. దివ్యాంగుల కోసం అనేక వీల్ చైర్లను విరాళంగా వివిధ ప్రదేశాలలో దివ్యాంగులకు అందించారు.

**ఉచిత కంటి శస్త్రచికిత్సలు మరియు సేవలు..**

సుమారు 100 పైగా కంటి సమస్యలతో బాధపడే వారికి ఉచిత శస్త్రచికిత్సలు మరియు వైద్య సహాయం అందించారు. ధ్వజస్తంబాల స్థాపనకు కృషి: పలు దేవాలయాలకు పవిత్ర ధ్వజస్తంబాలకు స్థాపనకు పూర్తిస్థాయిలో విరాళాలను అందించారు. కడు బీద స్థితిలో ఉన్న ప్రజలను గుర్తించి వారికి అవసరమైన ఇంట్లో అవసరాలకు కిరాణా సామగ్రి, చలికాలం వచ్చిందంటే దుప్పట్లు, స్కూలుకు వెళ్లే పిల్లల పుస్తకాలు కొనే పరిస్థితిలో లేని వారిని గుర్తించి వారికి పుస్తకాలు తదితర అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. గొప్ప ఆధ్యాత్మిక అర్పణ,

**ఒక కోటి శివలింగాల తయారీ..**

మట్టితో చేతితో తయారు చేసిన సుమారు ఒక కోటి శివలింగాలను కాశికి అనేక సార్లు తరలించి వాటి ప్రతిష్ఠ కి సహకారం చేశారు. ఒకవైపు సమాజం కోసం ఇన్ని పనులు చేస్తూనే ఉమ్మడి కుటుంబం గా ఉన్న వీరిని వీరిని పదిమంది ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు అందరు కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో "ఉత్తమ సమష్టి కుటుంబ అవార్డు" అందజేశారు. మన సంస్కృతిని, కుటుంబ విలువలను నిలబెట్టే ఘనతకు గుర్తింపుగా ఇప్పటికీ ఎప్పటికీ ఈ కుటుంబం నిలుస్తోంది.

### అమ్మవారికి బోనం, పట్టువస్త్రాలు సమర్పించడం

# ఆనందంగా ఉంది

### జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** 57వ బోనాల జాతర సందర్భంగా, చాందులాల్ బెలా, షా అలీ బండాలోని శ్రీ మాథేశ్వరి ముత్యాలమ్మ దేవస్థానంలో అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బోనం మరియు పట్టు వస్త్రాలను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో అర్పించడమైనది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం తరఫున అమ్మవారికి బోనం మరియు పట్టు వస్త్రాలు సమర్పించడం గర్వకారణంగా ఉంది. హైదరాబాద్ బోనాలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. ఇటువంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉంది," అని అన్నారు.

## లాల్ దర్వాజా అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, (నినాదం):** ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టి.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి పాతబస్తీ సింహవాహిని లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారిని మరియు అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనంతో నగర ప్రజలకు శాంతి, సమృద్ధి చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బోనాల జాతర మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**నల్గొండ, (నినాదం):** శ్రావణ మాస బోనాల జాతర మహోత్సవం సందర్భంగా ఈ నెల 25 నుండి ఆగస్టు 23 వరకు నల్లగొండ పట్టణ నడిబొడ్డున శ్రీనగర్ కాలనీలో ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడును. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు చీరసారెలు, మరియు బోనాలు సమర్పించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ ఉత్సవ సభ్యులు కోరారు.

## అంబరాన్నంటిన బోనాల పండుగ



**దమ్మపేట, జూలై 20 (నినాదం):** మండల పరిధిలోని నాచారం గ్రామంలో బోనాల పండుగను గ్రామ ప్రజలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో బోనాలను తలపై పెట్టుకుని నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యాలను గ్రామ దేవతలకు సమర్పించారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలపై అమ్మవారి ఆసిస్సులు ఉండాలని సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు.

## ఘనంగా శ్రీచైతన్య "కావూరి హిల్స్ జోన్" ఫ్రెషర్స్ డే వేడుకలు





**హైదరాబాద్, జూలై 20 (నినాదం):** నలభై ఏళ్లుగా విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న "రోర్-రైజ్ ఆఫ్ ఎచీవర్స్ & రాక్ స్టార్స్ 2కె25" పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను శ్రీచైతన్య కావూరి హిల్స్ జోన్ ఆదివారం ఘనంగా నిర్వహించింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థినీ, విద్యార్థులలో ఉత్తేజాన్ని, నూతన ఆశయాలను నింపాయి. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సుష్మ బొప్పన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... "ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి. శ్రీచైతన్య అందిస్తున్న ప్రపంచస్థాయి విద్యా వేదికను మెరుగైన రిజల్ట్స్ కోసం సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. ప్రతి ఏటా ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థులు సాధిస్తున్న అఖండ విజయాలు, నాసా, ఐఎస్డీసీ వంటి అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలుస్తున్న విద్యార్థుల ప్రతిభాపాటవాలను ఆమె ప్రశంసించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, ఐపీఎస్, గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల్గొని విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు. మాధాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్. జీ, ఐపీఎస్ ప్రత్యేక అతిథిగా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్నన్, ఐఏఎస్ గెస్ట్ ఆఫ్ హానర్స్ గా సందడి చేశారు. సినీ నటుడు హైపర్ ఆది గెస్ట్ గా హాజరై విద్యార్థులతో తమదైన శైలిలో నవ్వులు పంచుకున్నారు. ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో భవిష్యత్ లక్ష్యాలపై మరింత స్పష్టత, ప్రేరణ అందించాయని నిర్వాహకులు వెల్లడించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విజయోత్సాహాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## బిజెపి మత విద్వేష రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు



**వనపర్తి ప్రతినిధి,జులై 20 (నినాదం):** భారత దేశ లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి సాగిస్తున్న మత విద్వేష రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు అన్నారు. ఆదివారం వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలో ఆదివారం ఈనెల 23, 24 తేదీల్లో ఆత్మకూరులో జరగనున్న సిపిఐ జిల్లా మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి, పేదరికానికి మతం లేదని, మతం ముసుగులో ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇది అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ రైతులు కార్మికుల పొట్టలను కొడుతున్నారని అన్నారు. జిల్లాలో యూరియా కొరతను తీర్చాలని, రైతులకు ఖరీఫ్ లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయని పాలమూరు రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా హోదా కల్పించి నిధులు ఇవ్వాలన్నారు. దశాబ్దాలు గడిచిన కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు ఇంకా కొంత అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. మహిళలకు ఫ్రీబస్ పథకం తప్ప రుణమాఫీ, రైతు భరోసా అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. జిల్లాలో 5328 కొత్త రేషన్ కార్డులు ఇచ్చారని, వాటికి ఉచిత బియ్యం వెంటనే పంపిణీ చేయాలని, దరఖాస్తు చేసుకున్న అర్హతగల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు లివ్వాలని డిమాండ్ చేశారు. సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, నిరుద్యోగులకు ఉపాధి అంశాలపై జిల్లా మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి నేతలు, కార్యకర్తలు, ప్రజలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొని జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, ఉపాధ్యక్షుడు శ్రీరామ్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గోపాల్, బొల్లారం సిపిఐ శాఖ కార్యదర్శి చలమారెడ్డి, శివ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పండగలు సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలయాలు

### జెఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, జూలై 20 (నినాదం):** పండుగలు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని, అవి సాంస్కృతిక పునర్జీవానికి ఆలవాలమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవంలో జవహర్ నగర్ సిఐ సైదయ్యతో కలిసి కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం మైసమ్మ ఆలయంలో పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మైసమ్మ తల్లి దీవెనలు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని ఆ తల్లి చల్లని చూపుల వల్ల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ మైసమ్మ తల్లిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ ఉత్సవాలకు జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని, శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు.. ఆర్థికసాయం అందజేత



**సుల్తానాబాద్, జూలై 20 (నినాదం):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయ ణరావుపల్లి గ్రామం మోటం సంపత్ హఠాత్తుగా మరణించగా అక్కడి స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందరంతోవారికి దహన సంస్కారా లకు మూడు వేల రూపాయలు పంపించారు. బు డగ జంగాల కాలనీ లో సంపత్ మృతికి నివాళి అర్పిస్తూ వారి ఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదిం చాలని మనోజ్ గౌడ్ కోరుకున్నారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

### డి.ఎస్.పి ప్రసన్నకుమార్



**సూర్యాపేట ప్రతినిధి జులై 20 (నినాదం) :** వాహనదారులు సరైన పత్రాలను కలిగి ఉండాలని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని రాజీవ్ నగర్ చౌరస్తాలో కార్డెన్ సెర్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని శాంతి భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. నెంబర్ ప్లేట్ లేని 46 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలు కారును సీజ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు ఏడుకొండలు, ఆంజనేయులు, బాలు నాయక్, గోపికృష్ణ ,శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై సాయిరాం, ఏఎస్ఐ శంకర్ ,నరేందర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**CHROME SILICON LIMITED**

(పూర్వపు) VBC Ferro Alloys Limited గా పిలువబడేది)
CIN: L27101TG1981PLC003223
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రోగ్రెస్సివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, తెలంగాణ రాష్ట్రం, టెలి: +91 40 23301200/1230
ఇ-మెయిల్ ఐడి: vbcfalhyd@gmail.com

**పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచారం యొక్క నోటీసు**

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్లు 108 మరియు 110 మరియు ఇతర వర్తించే నిబంధనల ప్రకారం, కంపెనీల చట్టం, 2013 ("చట్టం"), కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014 మరియు ఏప్రిల్ 8,2020 నాటి జనరల్ సర్క్యులర్ నంబర్లు 14/2020, జూన్ 15,2020 నాటి, ఏప్రిల్ 13,2020 నాటి 17/2020, సెప్టెంబర్ 28,2020 నాటి 33/2020, డిసెంబర్ 31,2020 నాటి 39/2020, జూన్ 23,2021 నాటి 10/2021, డిసెంబర్ 8,2021 నాటి 20/2021, మే 5,2022 నాటి 02/2022, డిసెంబర్ 28,2022 నాటి 11/2022, సెప్టెంబర్ 25, 2023 తేదీ 09/2023 మరియు సెప్టెంబర్ 19, 2024 నాటి 09/2024 కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఈ నోటీసుల ప్రకారం, జూలై 17, 2025 గురువారం నాటికి సభ్యుల రిజిస్టర్/ ప్రయోజనకరమైన యజమానుల జాబితాలో పేర్లు ఉన్న సభ్యులందరికీ ("కట్-ఆఫ్" తేదీ) జూలై 19, 2025న ఎలక్ట్రానిక్ విధానము ద్వారా మాత్రమే కంపెనీ పోస్టల్ బ్యాలెట్ నోటీసును పంపించడమైనది. జూలై 08, 2025 తేదీ గల పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న విధంగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా తీర్మానాన్ని ఆమోదించడానికి సభ్యుల ఆమోదం కోరుతూ డిపాజిటరీలు లేదా రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ లేదా డిపాజిటరీ నుండి స్వీకరించబడింది. పోస్టల్ బ్యాలెట్ నోటీసును కంపెనీ వెబ్‌సైట్, సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("CDSL") (https://www.evotingindia.com) మరియు కంపెనీ ఈక్విటీ షేర్లు జాబితా చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా ("BSE") లిమిటెడ్ (www.bseindia.com) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సదరు కాపీని కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ www.vccipl.com.లో కూడా లభ్యమగును.

ఈ క్రింది ప్రత్యేక వ్యాపారాలకు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయడానికి పేర్కొన్న చివరి తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో సూచించబడిన అన్ని పత్రాలను సాధారణ వ్యాపార సమయాల్లో (ఉ. 9.30 గం.ల నుండి సా. 5.30 గం.ల వరకు) అన్ని పని దినాలలో తనిఖీ కొరకు తెరిచి ఉంచబడుతాయి.

1) కృష్ణ పవర్ యుటిలిటీస్ లిమిటెడ్ (KPUL) వారిచే వినియోగించుకున్న రుణాలకు హామీ/ సెక్యూరిటీలను అందించడానికి పరిమితులను పెంచుటకు.
2) కృష్ణ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (KGEL) వారికి కార్పొరేట్ గ్యారెంటీని అందించడం
3) SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015 క్రింద రెగ్యులేషన్ 23 ప్రకారం సంబంధిత పార్టీ లావాదేవీలను ఆమోదించడానికి- కృష్ణ పవర్ యుటిలిటీస్ లిమిటెడ్.
4) SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015 క్రింద రెగ్యులేషన్ 23 ప్రకారం సంబంధిత పార్టీ లావాదేవీలను ఆమోదించడానికి- కృష్ణ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్.

**రిమోట్ ఇ-ఓటింగ్:**

చట్టం మరియు అందులో ఏర్పాటు చేసిన రూల్స్ ప్రకారం వర్తించే నిబంధనలతో చదవబడిన MCA సర్క్యులర్ల ప్రకారం, సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే తమ ఓట్లను వేయగలరు. కంపెనీ తమ సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి NSDL సేవలను ఉపయోగించుకుంటుంది. రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి జూలై 22, 2025 మంగళవారం ఉ. 9.00 గంటలకు (IST) ప్రారంభమై, ఆగస్టు 20, 2025 బుధవారం సా. 5.00 గంటలకు (IST) ముగుస్తుంది. ఆ తర్వాత CDSL ద్వారా ఇ-ఓటింగ్ విధానము నిలిపివేయబడుతుంది. సభ్యుల ఓటింగ్ హక్కులు కట్-ఆఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగి ఉన్న వాటాలకు సమాంతరముగా ఉంటాయి. సభ్యుల సమ్మతి లేదా అసమ్మతి యొక్క సమాచారం రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవస్థ ద్వారా మాత్రమే జరుగుతుంది. కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా కట్-ఆఫ్ తేదీ నాటికి డిపాజిటరీలు నిర్వహించే ప్రయోజనకరమైన యజమానులలో పేర్లు నమోదు చేయబడిన సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటును వేయడానికి అర్హులు. సభ్యుడు తీర్మానంపై ఓటు వేసిన తర్వాత, అతను/ఆమె దానిని తరువాత మార్చడానికి అనుమతించబడరు.

కంపెనీ/డిపాజిటరీలలో ఇ-మెయిల్ చిరునామా నమోదు కాని సభ్యులు, అభ్యర్థించిన పోస్టల్ బ్యాలెట్ నోటీసును స్వీకరించడానికి **info@vccipl.com**కు అభ్యర్థన పంపండి.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాల కొరకు పోస్టల్ బ్యాలెట్ నోటీసును రెఫర్ చేయగలరు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి మీకు ఏవైనా ప్రశ్నలు లేదా సమస్యలు ఉన్నచో, మీరు **helpdesk.evoting@cdslindia.com**కు ఇమెయిల్ చేయవచ్చును. సభ్యులు టోల్ ఫ్రీ నెంబరు 1800 22 55 33 ద్వారా శ్రీ రాకేష్ దాల్వి, సీనియర్ మేనేజర్, CDSL వారిని సంప్రదించవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిలో పోస్టల్ బ్యాలెట్‌ను నిర్వహించడానికి కంపెనీ డైరెక్టర్ల యొక్క బోర్డు మెస్సర్స్ అచ్యుత & అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీలను స్క్రూటినైజర్‌గా నియమించినారు. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు శుక్రవారం, ఆగస్టు 22, 2025న సా. 5:00 గంటలకు లేదా అంతకంటే ముందు (IST) ప్రకటించబడును. స్క్రూటినైజర్ నివేదికతో పాటు ఈ ఫలితాలను BSE వారికి తెలియజేయబడుతుంది మరియు కంపెనీ వెబ్‌సైట్ **https://www.vbcfal.in** మరియు CDSL వెబ్‌సైట్ **www.evotinginda.com**లో కూడా అప్‌లోడ్ చేయబడుతుంది.

డైరెక్టర్ల బోర్డు ఉత్తర్వు ప్రకారం
**Chrome Silicon Limited** తరఫున
సం/- పి.వి. రావు
పూర్తి కాలపు డైరెక్టర్
DIN: 00149599

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 19.07.2025

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTAT: SECUNDERABAD**
**E.P.No.22 of 2024**
**In**
**O.S.No.148of 2020**

**Between:**
**Ms. Vandana Chotrani** Being represented By her SPA Holder Sri Bhagwandas Chotrani
.. Decree Holder/Plaintiff
**And**
M/s.Prithvi Builders (Licensed Contractors & Builders) & Others
... Judgment Debtor/Defendant

**To**
1)M/a.Prithvi Builders (Licenced Contractors and Builders) A Partnership firm rep. by is Partners (1) Sri Ketan R.Sanghavi (2) Sri G.Chandra Shekar, H.No.5-3-315, Lalji Megji Compound Jeera, Secunderabad - 500 003 (T.S.) (J.Dr.No.1)
2)Sri Ketan R.Sanghavi, Partner of M/s.Prithvi Builders, H.No. 5-3-315, Lalji Megji Compound, Jeera, Secunderabad-003 (T.S.)

Please take notice that the Decree Holder herein filed the above E.P. against you and another to execute and register the Sale Deed in favour of Decree Holder in respect of E.P.Schedule Property ie., all that residential flat No.302 in 3rd floor in building known as Prithvi Balaji Apartments, on Plot No.28 with a built up area of 1424 Sft. together with Undivided share of land adm.38.00 Sq.Yds. situated at Kakaguda Opp: Laxminagar Colony, Vasavinagar Secunderabad Cantonment and the said E.P. stands posted to 23-07-2025 for your appearance. If you fail to appear before the above said Court on 23-07- 2025 at 10-30 A.M. the matter will be decided in your absence.

**// By the Order of the Court //**
**L.SRINIVAS PATEL,** Advocate
Office at H.No.8-1-110/111
Shivajinagar, Secunderabad-500 003
Mobile No.9866648637

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT LB NAGAR**

**O.S.No. 455 of 2025**

**Between :**
**Boggaram Swethu Padmaja** and Anr
**... Plaintiffs**
**And**
All Concerned & Others
**... Defendants**

To,
All Concerned

Take notice that the Plaintiffs have filed the above suit for declaration as legal heirs of Late Sri. Boggram Venkata Ayyappa Raghava Rao in respect to Flat bearing No. 116 in S S Residency, Vinayak Nagar Colony, Behind Andhra Bank, Hayathnagar, Ranga Reddy District, Telangana - 501505. The case stands posted to 30.07.2025 for any objections and appearance before the above court and in absence of any objections either in person or by an advocate on 30.07.2025 at 10:30 a.m. before the above court, the case will be decided on merits.

**(BY ORDER OF THE COURT)**
M/s. D.S.V.G. Nagaraju
Advocate
"Ram Kutir", 51/SRT,
Municipal Colony, Malakpet,
Hyderabad - 500036
9963201717; 9581133324

## ఘనంగా బోనాల జాతర ఉత్సవాలు



**మహేశ్వరం, జులై 20 (నినాదం):** ఎంతో ఘన చరిత్ర కలిగిన అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు రమేష్ నాయక్ అన్నారు. కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామం ఆవరణలో అమ్మవారి ఆలయం వద్ద బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలతో విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బోనాల జాతర ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి రాష్ట్ర పండుగ నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఆలయం వద్ద బోనాల జాతర వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఏడాది భారీ సంఖ్యలో మహిళలు భక్తులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ మాధవికి మంత్రి పరామర్శ



**కరీంనగర్, జులై 20 (నినాదం):** కరీంనగర్ నగరంలో ఏసిపి మాధవిని తన నివాసంలో మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇటీవల ఏసిపి మాధవి భర్త కరీంనగర్ పిటిసి ప్రిన్సిపల్, డీఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి చెందారు. మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పీ చైర్మన్ విజయ తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్స్



**గుండాల, జూలై 20(నినాదం):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ ) గుండాల పాఠశాల మరియు కళాశాల నందు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్స్ జూలై 22 న నిర్వహించబడును. గ్రూపుల వారిగా ఖాళీల వివరాలు సీఈసీ - 30 ఖాళీలు, ఎంపీహెచ్డబ్ల్యూ - 20 ఖాళీలు కలవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పాఠశాల మరియు కళాశాల ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ బి. విజయలక్ష్మి తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 9502135811 ను సంప్రదించాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి కోసం ఎలుకల మందు తాగిన యువకుడు



**వైరా జూలై 20 (నినాదం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇంటి కోసం ఓ యువకుడు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పి మోసం చేశారని ఆ యువకుడు ఆరోపిస్తున్నాడు. వైరా లోని 14 వ వార్డులో మేరీ ఇమాక్యూలేట్ స్కూల్ సమీపంలో నివాసముంటున్న కట్ల నాగరాజు ఇందిరమ్మ ఇల్లు తమ కుటుంబాన్ని కేటాయించలేదని మనస్థాపంతో శనివారం రాత్రి వైరా ఎమ్మెల్యే కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటు వద్ద నాగరాజు ఎలుకలు మందు సేవించి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజు తల్లి కట్ల శ్రావణి పేరుపై ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని నాయకులను అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే ఇందిరమ్మ ఇల్లు మంజూరు జాబితాలో తన తల్లి పేరు లేకపోవడంతో నాగరాజు మనస్థాపానికి గురయ్యాడు. అయితే ఎలుకల మందు తాగిన నాగరాజును కుటుంబ సభ్యులు వైరాలోనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైరాలో ప్రైవేట్ ఆస్పత్రిలో ఆ యువకుడు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈనెల 5 తారీఖున నిరు పేదరాలైన తమ్మిశెట్టి లక్ష్మి అనే నిరుపేదలైన మహిళ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన విషయం విధితమే. కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలని వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే కేటాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.నాయకులు ప్రలోభాలకు లొంగకుండా నిరుపేదలైన మహిళలకు అర్హులకు గుర్తించి ఇల్లు కేటాయించాలని పలువురు కోరుకుంటున్నారు.

## చల్లంగా చూడు తల్లి.. అమ్మవారికి బోనాలు సమర్పణ

వైభవంగా బోనాల పండుగ

భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయం

గ్రామంలో పండగ వాతావరణం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం):** చల్లంగా చూడు తల్లి అంటూ అమ్దాపూర్ గ్రామ మహిళలు బోనాలు ఎత్తి అమ్మవారికి సమర్పించారు.ఆదివారం బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.మహిళలు వారి వారి ఇంటి వద్ద నుంచి మంగళ హారతులు చేతిన పట్టి బోనాలను తలపై పెట్టి భాజా భజంత్రీలతో ఊరేగింపుగా గ్రామంలోని అమ్మవారి మందిరానికి డప్పు వాయిద్యాలతో చేరుఎకున్నారు.అమ్మవారికి బోనాలను సమర్పించారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి ప్రీతికరమైన వంటకాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఆనవాయితీగా వస్తుంది అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని,పిల్లా పాపలు వృద్ధులు,పశుపక్షాదులు,గ్రామస్తులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు.గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.అమ్మవారి ఆలయానికి గ్రామస్తులు,భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.అమ్మవారి ఆలయం కిటకిటలాడింది.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల సీపీఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి


**రెండో రోజు సీపీఐ జిల్లా మహాసభలో భాగం హేమంతరావు**



**ఖమ్మం,జులై 20(నినాదం):** వందేళ్ల సుదీర్ఘ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగవ హేమంతరావు కోరారు.సిపిఐ ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలు రెండవ రోజు ముఖ్యఅతిధిగా హాజరైన భాగం హేమంతరావు మాట్లాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కరంకోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తోందన్నారు.సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రలో భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం,ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని,అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు.శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 2025 డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మల్హర్ జూలై 20 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల గ్రామంలో తాండ్ర జక్కమ్మ మరణించగ వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి అలిమ్, ఆకుల ఓదెలు లు మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి మరియు కిషన్ రావు పల్లె గ్రామంలో పొలం రామయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి గాదంపల్లె గ్రామంలో గాధం భూధమ్మ మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



# అటవీ, పోలీసు శాఖ సిబ్బందిపై పోడు రైతుల దాడి

**జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**





**ఖమ్మం, జూలై20(నినాదం):** అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 2020-21 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు.
ఎర్రబొడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 2022-25 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తి లు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 10-7/2020, తేది. 17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీకి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే ఇలాంటి నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నూతన కమిటీ ఎన్నిక



**గుండాల, జూలై 20(నినాదం):** మండలంలోని వేపలగడ్డ పగిడిద్దరాజు గద్దెల వద్ద ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ మండల అధ్యక్షులుగా పెండేకట్ల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శిగా కల్తీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా ఈసం లెనిన్, మొక్కటి ప్రశాంత్, జాయింట్ సెక్రటరీగా తెల్లం కిరణ్, ప్రచార కార్యదర్శిగా అరేం సందీప్, కార్యదర్శులుగా ఈసం శివాజీ, అరేం శేఖర్ ఎన్నుకున్నారు. నూతన కమిటీ మాట్లాడుతూ మండల కేంద్రంలో 1970 తరువాత వలస వచ్చిన గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నారని, వాటిని వెంటనే నిలుపుదల చేయాలని, లేని పక్షంలో మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపడతామని, అలాగే 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని అన్నారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా ద్వారా మండలం దాటి వెళ్ళిపోతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఈ అక్రమదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దనసరి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు, ఇల్లందు మండల అధ్యక్షులు చింత ఉపేందర్, కిన్నర కిషోర్, మోకల వీరస్వామి, అరేం అప్పయ్య,, వివిధ గ్రామాల నుంచి యువకులు పాల్గొన్నారు.

## కమిటీలు కాదు చక్కెర కర్మాగారం పునఃప్రారంభం ఎప్పుడు

**బీజేపీ మండల అధ్యక్షుడు గోపిటి శ్రీనివాస్ రెడ్డి**



**మల్లాపూర్, జూలై 20(నినాదం):** చక్కెర కర్మాగారం తెరిపించాలని కోరుతూ మల్లాపూర్ బిజెపి ఆధ్వర్యంలో సోమన్న గుట్ట నుండి ముత్యంపేట చక్కెర కర్మాగారం వరకు పాదయాత్ర చేపట్టారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్రగా చక్కెర కర్మాగారం కి చేరుకొని చక్కెర కర్మాగారం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో తెరిపిస్తానన్న చక్కెర కర్మాగారం కమిటీ వేసి కాలయాపన చేస్తుదని అన్నారు. రైతులకు కావలసింది కమిటీలు కాదని చక్కెర కర్మాగారం పునఃప్రారంభం ఎప్పుడు జరుపుతారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేయడంతో ఆ గతిపట్టిందని, ప్రస్తుత ప్రభుత్వ తీరు అలానే ఉంటే రానున్న రోజుల్లో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పునః ప్రారంబించడం చేత కాకుంటే కేంద్రానికి లేఖ ద్వారా కర్మాగారం అప్పుజెప్పాలని, ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో పునఃప్రారంభం కోసం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మభ్యపెడుతూ ఎన్నికల్లో ముందుకు వెళుతున్నారని చక్కెర కర్మాగారం పునఃప్రారంభం నిర్ణయ తేదీ తెలుపని యెడల స్థానిక ఎన్నికల్లో రైతులు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# బంద్‌ను జయప్రదం చేయండి

**ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 20 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగరంలో వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ధర్నా చౌక్ నుండి గాంధీ చౌక్ మీదుగా ధర్నా చౌక్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యుజిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల,కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్,బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీచర్స్, లెక్చరర్స్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అమలు చేయాలన్నారు. గురుకులాలకు, ఎస్ఎంఎస్ హాస్టల్లకి సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సందర్భంగా ఈ నెల 23న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలల బందుకు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ బందుకు మేధావులు, యాజమాన్యాలు,విద్యార్థులు, ప్రజానీకం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, ఏ ఐ ఎ స్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పిడి ఎస్ యు జిల్లాప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు బోడ అనిల్, ఏఐ డి ఎఫ్ సి జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్, అనుముల సతీష్, దినేష్,నగర అధ్యక్షులు ఆజాద్, అబి, గణేష్, అశుర్ జిల్లా నాయకులు వినోద్, సృజన్,మనోజ్, గబ్బర్ సింగ్, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాకూర్, నాయకులు గణేష్ సింగ్, యశ్వంత్, సూర్య పాల్, నీరజ్,మధు, సాయి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పదముల ప్రవాహం సముద్రాల సాహిత్య సౌరభం



తెలుగు సినిమా అభివృద్ధిలో రచయితల పాత్ర అపారమైనది. సినీ రంగంలో కవులలో, సాహితీ వేత్తలలో సముద్రాల రాఘవాచార్యులు ప్రముఖులు. పౌరాణిక, భక్తిరస చిత్రాలకు ఆయన అందించిన పద్యాలు, సంభాషణలు తెలుగు భాష లోని కవితా బలాన్ని, వాక్పటుత్వాన్ని విశిష్టంగా ప్రతిబింబించాయి. సముద్రాల రాఘవాచార్యులు గుంటూరు జిల్లా రెపల్లె తాలూకాలోని పెద్దపులివర్రు అనే గ్రామంలో జన్మించారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సంస్కృత విద్యాభ్యాసంలో రాణించారు. ఆయనకు పురాణాలు, ఇతిహాసాల పట్ల అపారమైన ఆసక్తి ఉండేది. ఈ అభిరుచి ద్వారానే ఆయన నాటక రంగం, తర్వాత సినీరంగానికి ప్రస్థానం ప్రారంభించారు. సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టి, అతి తక్కువ కాలంలోనే రచయితగా, సంభాషణ రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా అత్యంత విశేషమైన కీర్తిని సంతరించు కున్నారు. 1940 దశకంలో ఆయన పూర్తి స్థాయిలో రచయితగా పరిపక్వతను పొందారు. అప్పటి సినిమాల్లో ఆయన రచనలు గంభీరంగా నిలిచాయి. సముద్రాల రచనలు అన్నీ నెరళ్లు, గంభీరత కలిగి ఉండేవి. ఆయన రచించిన పాటలు శాస్త్రీయతను, భావ గంభీరతను కలిగి ఉండేవి.
ఉదాహరణకు:"భక్త పోతన" చిత్రంలో: పద్యాలు, పాటలలో సంగీత పటిమ, రాగభావ నిక్షిప్తత ఎంత లోతైనదో గుర్తించ దగినది.
**ఇక "భక్త ప్రహ్లాద" చిత్రంలో:** ఇది శివుడిని ఆరాధిస్తూ చెప్పిన భక్తిరస పూరిత గీతం. ఈ పాటలలోని భాషా సౌందర్యం, ఛందోబద్ధత, భావనల తీవ్రత సముద్రాల రచనా కౌశల్యానికి నిదర్శనం. 1940లలో వచ్చిన "గృహలక్ష్మి" చిత్రానికి ఆయన అందించిన సంభాషణలు, పాటలు సామాజిక భావజాలానికి అద్దంపట్టినట్టుగా ఉండేవి. అలాగే "దేవదాసు" చిత్రంలో 'మానవ మనోవ్యథ'ను భాషలోని సహజతతో, కవితాత్మకతతో బలంగా వ్యక్తీకరించారు. పౌరాణిక చిత్రాలకు సముద్రాల రచనల్లో ఉండే సంస్కృత ధోరణి, అలంకారబద్ధత ప్రేక్షకులను అంతర్భావంగా ఆకట్టుకునేవి. ఉదాహరణకు "పాండవ వనవాసం", "బభ్రువాహన", వంటి చిత్రాలలో ఆయనే రచించిన పద్యాలు, సంభాషణలు, దర్శకత్వం ఇప్పటికీ ఆదరణ పొందుతూనే ఉన్నాయి. సముద్రాల దర్శకత్వం వహించిన చిత్రాలలో వినాయక చవితి, బబ్రువాహన ముఖ్యమైనవిగా నిలిచాయి. ఆయన తన స్వంత నిర్మాణ సంస్థ "సముద్రాల పిక్చర్స్" ద్వారా పలు చక్కటి చిత్రాలను నిర్మించారు. రచయితగా మాత్రమే కాక, దర్శకుడిగా కూడా కథ, పాత్రల రూపకల్పనలో ఆయన చూపిన దిట్టమైన దృక్పథం ప్రత్యేకత కలిగి ఉంది. ఆయన పాటలు వినిపించే ప్రతిసారీ తెలుగు భాషలోని శబ్ద సౌందర్యం, భావ ప్రవాహం మనసును హత్తుతుంది. ఆయన పాటలు, సంభాషణలు వినడం అంటే ఒక పాఠశాలలో అందమైన భాషను, ఛందస్సును నేర్చుకున్నట్టే. ఆయన పాటలు శ్రోతకు ఆధ్యాత్మికానందాన్ని, భక్తిభావాన్ని, విలువల బోధనను సమకూర్చేవి. సముద్రాల రచనా శైలి అతి గంభీరమైనది. ఆధ్యాత్మికత, శాస్త్రీయత, కళాత్మకత మేళ వించిన రచనలే ఆయనదివి. 1968లో ఆయన మృతి చెందినా ఆయన రచనలు, గీతాలు ఇప్పటికీ జీవిస్తూనే ఉన్నాయి. తెలుగు భాషాభిమానులకు, సినిమా రచయితలకు సముద్రాల రాఘవాచార్యులు ఒక మార్గదర్శి. సినీ సాహిత్యానికి పౌరాణిక ధారాదీప్తి అందించిన ఆ మహోన్నత రచయిత జీవితం తెలుగు సినీ చరిత్రలో అమర గాథగా నిలిచిపోతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## దశదినకర్మలో పాల్గొన్న సోయం వీరభద్రం



**దమ్మపేట, జూలై 20(నినాదం):** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రావెల్లి చెన్నయ్య దశదినకర్మలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు గాజుబోయిన ఏసుబాబు, పాశం వరప్రసాద్, పాకనాటి శ్రీను, ఎర్రంశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**నందిపేట్ బ్యాక్‌వాటర్స్‌లో పరిశుభ్రత అవగాహన కార్యక్రమం**

**నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీల కార్యదర్శి క్యాతం సంతోష్ కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి ,జూలై 20 (నినాదం):** నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ కార్యదర్శి క్యాతం సంతోష్ కుమార్ , సమన్వయ కర్త హితెన్ భిమానీ ,నవ్య భారతీ గ్లోబల్ స్కూల్ , సంయుక్తంగా నందిపేట్ బ్యాక్‌వాటర్స్ పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గత వారం విద్యార్థులకు నిర్వహించిన ఫాస్ట్‌ట్రాక్ అవగాహన శిక్షణ కార్యక్రమానికి ఇది కొనసాగింపుగా కొనసాగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రకృతి ప్రదేశాల పరిరక్షణ , ప్రజా ప్రదేశాలలో శుభ్రతపై సామాజిక అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి సందర్శక వాహనానికి ట్రాష్ బ్యాగులు (కంచెలు) అందజేయడం జరిగిందని ,ఇలా చేయడం ద్వారా పర్యాటకులలో బాధ్యతాయుతమైన ధోరణి పెంపొందించి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలనే సందేశాన్ని ప్రచారం చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత కల్పించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీ చిన్నారెడ్డి, నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ న్యూస్ కార్యదర్శి సంతోష్ కుమార్, నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ న్యూస్ ప్రతినిధి ఈ కార్యక్రమ సమన్వయకర్త హితెన్ భిమానీ, నవ్య భారతీ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆంతోనీ , విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అజరామరాలు.. చందమామ శంకర్ చిత్రాలు



మన తెలుగు సంస్కృతికి ప్రతీక, భారతీయ సనాతన సంప్రదాయానికి పతాక, చక్రపాణి మానస పుత్రిక బి.నాగిరెడ్డి పిల్లల పత్రిక... చందమామ. దాదాపు ఆరున్నర దశాబ్దాల క్రితం, 1947 జూలై నెలలో తొలిసారిగా 'చందమామ' ఆవిష్కృతం అయింది. సరళమైన భాష, చక్కటి శైలి, చిన్న చిన్న పదాలు అర్థవంతమైన భాష, ఆకర్షణీయ మైన బొమ్మలు. చందమామ అనిర్వచనీయ కథలన్నీ ఆ బాల గోపాలాన్నీ మరో ప్రపంచానికి తీసుకెళ్ళే వశీకరణ రూపాలే. చందమామ గురించి కవిసమ్రాట్, 'చందమామ నా చేత కూడా చదివిస్తున్నారు. పత్రిక రావడం ఆలస్యమైతే కొట్టువాడితో దెబ్బలాడతా' అని ఒక సందర్భంలో అన్నారంటే చందమామ ఎంత ప్రసిద్ధి పొందిందో, పిల్లల పెద్దల మనసులో ఎంత స్థానం సంపాదించుకుందో అర్థం చేసుకోవచ్చు.
చందమామతో ప్రత్యేక సంబంధం అనుబంధం కలిగిన అసమాన చిత్రకారుడు శంకర్. చందమామ తాతయ్యగా గుర్తింపు పొందిన శంకర్ పేరు తీయగానే గుర్తొచ్చేవి భేతాళ కథలు. ప్రతినెలా శవంలోకి బేతాళుడు ప్రవేశించి కథచెప్పి, ప్రశ్నలడిగి, హెచ్చరించి, విక్రమార్కుడికి మౌనభంగం చేసి, అతను వచ్చిన పని కాకుండా చేసేవాడు. బాలల పత్రిక చందమామలో చిత్రకారునిగా "విక్రం, భేతాళ" కథలలో చిత్రాలు వేయడం ద్వారా శంకర్ గుర్తించ బడ్డారు. ఆయన చిత్రాలలో "శంకర్" అనే సంతకం ఉంటుంది. ఆయన వేసిన బొమ్మలు అన్నీ ఒక ఎత్తు, బేతాళ కథలకు శీర్షిక బొమ్మగా వేసిన బొమ్మ ఒక ఎత్తు. బేతాళ కథలకు ప్రత్యేక శీర్షిక బొమ్మగా విక్రమార్కుడు చేతిలో కరవాలం భుజాన శవాన్ని మోసుకుంటూ వెడుతూ ఉంటే, శవంలోని బేతాళుడు కథ చెప్పటం ఆయన వేసిన బొమ్మ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. తెలుగు పత్రికా చరిత్రలో అతి ఎక్కువకాలం ధారావాహికగా కొనసాగిన శీర్షిక చందమామలో బేతాళ కథలే. చందమామలో చివరివరకూ ఆయన వేసిన బేతాళ బొమ్మనే కొనసాగించారు. చందమామ పత్రికతో 60ఏళ్లకు పైగా మమేకమై, మొట్ట మొదట పనిచేసిన చిత్రకారులైన వడ్డాది పాపయ్య, తోడా వీర రాఘవన్ (చిత్రా) లతో పాటు కలిసి పని చేశారు.1955లో చక్రపాణి, కుటుంబరావు తెలుగులో బేతాళ కథలకు అప్పటివరకు వస్తున్నవాటిని మార్చి కొద్దిగా మార్పులు చేర్పులు చేసి బొమ్మలు గీయమని సూచించగా, 2012 చివరి వరకు ఆయన చిత్రాలు గీస్తూనే వచ్చారు. చందమామలో శంకర్ బొమ్మలు వాటిని అనుసరించిన పిల్లలకు పౌరాణిక పాత్రలు ఇలా ఉంటాయని చెరగని ముద్రలు వేసిన గొప్పదనం శంకర్ కే దక్కింది. పురాణాల పాత్రలను పిల్లలకే కాదు పెద్దలకు కూడా కళ్ళకు కట్టిన ఘనత ఆయనది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్ 9440595494**

# ఏపీ లిక్కర్ కేసులో జగన్ పేరు ప్రస్తావన

### సిట్ ప్రిలిమినరీ ఛార్జ్‌షీట్‌లో కీలక అంశాలు




**అమరావతి, జులై 20( నినాదం):** ఏపీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో సిట్ ప్రైమరీ ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ప్రాథమిక ఛార్జ్‌షీట్‌లో వైసీపీ అధినేత జగన్ పేరును ప్రస్తావించడం కాక రేపుతోంది. వరుస పరిణామాలతో లిక్కర్ కేసు ఏపీ పాలిటిక్స్‌లో మరింత హీట్ పెంచుతోంది. ఒకవైపు ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్, మరోవైపు ప్రాథమిక ఛార్జ్‌షీట్ దాఖలు.. అందులో మాజీ సీఎం జగన్ పేరుండడం.. ఇలా ఏపీలో లిక్కర్ కేసులో ఒకే రోజు సంచలనాలు క్రియేట్ అయ్యాయి. లిక్కర్ కేసులో 305 పేజీలతో ప్రాథమిక ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన సిట్.. పలు కీలక అంశాలు పొందుపర్చింది. ప్రైమరీ ఛార్జ్‌షీట్‌లో జగన్ పేరు ప్రస్తావించింది. ఆయనకు తెలిసే లిక్కర్ స్కామ్ జరిగిందని పేర్కొంది. కేసులో మరో 8 మందిని నిందితులుగా చేర్చింది. సైమన్ ప్రసన్, కొమ్మారెడ్డి అవినాష్, అనిల్‌రెడ్డి, సుజల్ బెహ్రాన్, మోహన్, రాజీవ్, బొల్లారం శివ, ముప్పిడి అవినాష్ అనే 8మంది పేర్లను జత చేసింది. తాజా జాబితాతో లిక్కర్ కేసులోని నిందితుల సంఖ్య 48కి చేరింది.

ఈ కేసులో ఇప్పటికే 11మందిని అరెస్ట్ చేసిన సిట్.. వారిని అనేక సార్లు విచారించింది. వాళ్ల వాంగ్మూలాలు, రిమాండ్ రిపోర్టులు, వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను జత చేసి కోర్టుకు సమర్పించారు. 268మంది సాక్షులను విచారించి సేకరించిన సమాచారంతోపాటు 62 కోట్ల రూపాయలను సీజ్ చేసినట్లు పేర్కొంది. మరో 20 రోజుల్లో రెండవ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. అయితే.. ఏపీ లిక్కర్ కేసులోని నిందితులంతా జగన్‌కు పరిచయస్తులేనని ప్రైమరీ ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొనడం ఆసక్తిగా మారింది. మరోవైపు.. ఏపీ మద్యం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. లిక్కర్ కేసులో ఏ4గా ఉన్న మిథున్‌రెడ్డిని దాదాపు 6గంటలకు పైగా విచారించిన సిట్ అధికారులు.. నోటీసు ఇచ్చి అరెస్ట్ చేశారు. ఈ కేసులో మిథున్‌రెడ్డిది కీలక పాత్ర పోషించినట్లు సిట్ భావిస్తోంది. లిక్కర్ అమ్మకాలను ఆన్‌లైన్ నుంచి మాన్యువల్‌కి మార్చడం వెనక మిథున్‌రెడ్డి పాత్ర ఉందంటోంది. లిక్కర్ లావాదేవీలను మిథున్‌రెడ్డి పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకున్నట్లు ఆరోపించింది. సొంత బ్రాండ్స్ మార్కెట్లోకి ప్రవేశపెట్టి వసూళ్ల నెట్‌వర్క్‌లో మిథున్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారంటోంది సిట్. మిథున్‌రెడ్డి అరెస్ట్‌తో ఏపీ లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్ట్ అయినవారి సంఖ్య 12కు చేరింది. ఇదిలావుంటే.. ఇది



ముమ్మాటికీ రాజకీయ కక్షతో పెట్టిన కేసే అన్నారు ఎంపీ మిథున్‌రెడ్డి. ఇలాంటి కేసులు ఎక్కువ కాలం నిలబడవని గుర్తు చేశారు. తాత్కాలికంగా రాక్షస ఆనందం పొందుతుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు మిథున్‌రెడ్డి. బైట్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైసీపీ ఎంపీ

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. 6గంటల విచారణ తర్వాత సిట్ ఆయన్ని అరెస్ట్ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో 12మంది అరెస్ట్ అయ్యారు. ఇప్పుడే అందిన వార్త ఇది! మేము ఈ వార్తను అప్డేట్ చేస్తున్నాము. మీకు తొలుత ఈ వార్తను అందించే ప్రయత్నం చేస్తాం. ఎప్పటికప్పుడు అప్డేట్స్ కోసం ఈ పేజీని రిఫ్రెష్ చేయండి. ఈ వార్తకు సంబంధించిన మిగతా కథనాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

## ఎంపీ మిథున్ రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్



**అమరావతి, జులై 20( నినాదం):** ఆయన్ను ఏసీబీ కోర్టు జడ్జి ఎదుట హాజరు పర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ కోర్టుకు నివేదించింది. సెక్షన్ 409, 420, 120(బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్టు 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపింది. సిట్ తరపున న్యాయవాది కోటేశ్వరరావు, మిథున్‌రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ తరఫు న్యాయవాది కోరారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. మిథున్‌రెడ్డి ప్యానెల్ స్పీకర్‌గా పనిచేశారని, ఆయన అరెస్టుపై స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

### వరుస ఉద్యోగ నోటిఫికేషన్‌లు వస్తున్నాయ్!

**అమరావతి, జులై 20( నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పిం ది. త్వరలోనే వరుస జాబ్ నోటి ఫికేషన్లు విడుదలకానున్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి రోస్టర్ పాయింట్లు కమిషన్‌కు చేరాయి. దీంతో వరుస నోటిఫికేషన్‌లు ఇచ్చేందుకు ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది. అటవీ శాఖలో 691 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ (06/2025) జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులతోపాటు త్వరలోనే అటవీ శాఖలోనే 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టులు, ఇతర శాఖలకు చెందిన మరో 75 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు రానున్నాయి. అటవీ శాఖలోని సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించి మరో వారం రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువడనుంది.

**శాఖల వారీగా వెలువడనున్న నోటిఫికేషన్లు ఇవే..**

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖలో జూనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ కేటగిరీ 2, సీనియర్ ఎకౌంటెంట్ కేటగిరీ 3, జూనియర్ ఎకౌంటెంట్ కేటగిరీ 4 కింద మొత్తం మూడు కేటగిరీలు కలిపి 11 పోస్టులు, టెక్నికల్ అసిస్టెంట్ (భూగర్భ నీటిపారుదల) పోస్టులు 4, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ (మత్స్యశాఖ) పోస్టులు 3, హార్టికల్చర్ ఆఫీసర్ (ఉద్యానవన) పోస్టులు రెండు ఉన్నాయి. ఇక అగ్రికల్చర్ ఆఫీసర్ (వ్యవసాయ శాఖ)లో 10 పోస్టులు, కార్యనిర్వహణ అధికారి (దేవాదాయ) పోస్టులు 7, జిల్లా సైనిక అధికారి పోస్టులు 7, గ్రంథ పాలకులు (ఇంటర్ విద్య) పోస్టులు 2, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 1 (క్యారీ ఫార్వర్డ్), జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు పోస్టులు 1 (ప్రిజన్స్) (క్యారీ ఫార్వర్డ్)-1, ఇతర శాఖల్లో ఇంకొన్ని పోస్టులకు నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ పోస్టులకు ఏపీపీఎస్సీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. సిలబస్‌ను అనుసరించి ఉమ్మడిగా పరీక్షలు నిర్వహించాలా? వద్దా? అనే దానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు, ఇతర పోస్టుల భర్తీలోనూ ఉమ్మడి పరీక్ష విధానాన్ని ఏపీపీఎస్సీ అనుసరించింది.

## మిథున్ రెడ్డిపై పెట్టిన కేసు పూర్తిగా అక్రమం : వైఎస్ జగన్



మద్యం కేసు లో ఎంపీ మిథున్‌రెడ్డి ని రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అయితే ఈ అరెస్ట్, రిమాండ్‌పై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "మిథున్ రెడ్డిపై పెట్టిన కేసు పూర్తిగా అక్రమం. బలవంతంగా మిథున్ రెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. లేని లిక్కర్ స్కాంను ఉన్నట్టుగా చూపించారు. చంద్రబాబు హయాంలో జరిగిన మద్యం కేసును కొట్టివేయించు కునేందుకే ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. మా హయాంలో బెల్టులు షాపులు, పర్మిట్ రూములు తీసేశాం. మద్యం దుకాణాలను కూడా తగ్గించాం. మద్యం స్కాంతో పాటు మరిన్ని కేసుల్లో చంద్రబాబు ఉన్నారు. ఆ కేసులన్నింటిలో ఇప్పుడు దర్యాప్తును నిలిపివేశారు." అని జగన్ పేర్కొన్నారు.

## ఏఏఐబీ దర్యాప్తుపై నాకు పూర్తి నమ్మకముంది

**అమరావతి, జులై 20( నినాదం):** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఊహాజనిత కథనాలను ప్రచురించాయని పేర్కొంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు భారత పైలట్ల సమాఖ్య (ఎఫ్ఐపీ) లీగల్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎయిరిండియా విమాన ప్రమాదంపై తప్పుడు కథనాలు, ఊహాగానాలు ప్రచారం చేయొద్దని పాశ్చాత్య మీడియా వర్గాలను కోరారు. తనకు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తుపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎయిరిండియా ప్రమాదంపై తుది నివేదిక వచ్చే వరకు ప్రభుత్వం వేచి ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో మొదటిసారిగా ఎయిరిండియా బ్లాక బాక్స డేటాను విజయవంతంగా డీకోడ్ చేసినందుకు రామ్మోహన్ నాయుడు ఏఏఐబీని ప్రశంసించారు. గతంలో బ్లాక బాక్సును డీకోడ్ చేయాలంటే విదేశాలకు పంపే వారని.. కానీ, ఇప్పుడు ఆ పనిని దిల్లీలోనే చేయడం అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ఇప్పటికే ఏఏఐబీ పాశ్చాత్య మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేసినప్పటికీ.. అవి తమ స్వలాభం కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తుది నివేదిక వచ్చే వరకు విమాన ప్రమాదంపై ఎవరూ ఎటువంటి నిర్ణయానికి రావద్దని పునరుద్ఘాటించారు. నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేశాక తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామన్నారు.



'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు సిద్ధం.. అఖిలపక్ష భేటీలో కేంద్రం

కాగా ఏఏఐబీ ఇటీవల 15 పేజీలతో ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని తెలిపింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది.

## సైబర్ క్రైమ్స్‌పై పిటిషన్ల కమిటీ ఉక్కుపాదం..!

### వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లు

**అమరావతి, జులై 20( నినాదం):** సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనుంది ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ. ఆ కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు ఈ విషయం స్పష్టం చేశారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సమగ్రంగా చర్చించింది. రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ క్రైమ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేశారు. వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించింది. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతో మంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయి, మొత్తం రూ.960 కోట్లు మేర మోసం జరిగింది, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేశారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుతున్నట్లు అంచనా. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై, సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేకపోవటంతో ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవిల్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే



విధంగా నూతన చట్టాన్ని తీసుకొచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనుంది. డిజిటల్ అరెస్టు చేసినట్లు మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకున్నాయి. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటు వంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పదేపదే అవగాహన కార్యక్రమాలు జరిగిన మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటు వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసినట్లైతే తక్షణ చర్యలు తీసుకుంటారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సీఐడీ శాఖ కాల్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఏడాది కాలంలో ఈ సైబర్ క్రైమ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తుంది, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్జాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరుగుతున్నాయి. ఈ ప్లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగిస్తున్నారు. తక్కువ వడ్డీ రుణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్ను వీడియోలు, లింకులు పంపించడం, బ్యాంక్ ఓటిపి లను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుతున్నాయి. ఇటు వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

### సభ ముందుకు 8 కీలక బిల్లులు

**అమరావతి, జులై 20( నినాదం):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా ప్రారంభం కాబోతున్నాయి. వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు జరుగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమవుతున్నాయి. 21 రోజులపాటు జరుగనున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలున్నాయి. సోమ వారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఇండి కూటమి నేతల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 10 పార్టీల నేతలు హాజరయ్యారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్రాన్ని పార్లమెంట్ సమావేశాల్లో నిలదీయాలని ఇండి కూటమి నేతలు



నిర్ణయించారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్రం ఇప్పటికి కూడా వాస్తవాలు వెల్లడించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని విపక్ష నేతలు వెల్లడించారు. విదేశాంగ విధానంపై ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు ఆపరేషన్ సింధూర్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రాజకీయ రచ్చ రాజుకుంది. చాలా యుద్ధాలను తాను ఆపినట్లు ట్రంప్ ప్రకటించుకున్నారు. లేదంటే రెండు దేశాల మధ్య న్యూక్లియర్ వార్ జరిగేదన్నారు. అంతేకాకుండా యుద్ధంలో ఐదు ఫైటర్ జెట్స్‌ను కూల్చేశారని అన్నారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు నిలదీస్తున్నారు. ట్రంప్ మాటలను ట్వీట్ చేశారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ. ఐదు యుద్ధ విమానాలు కూలిపోయాయని ట్రంప్ అంటున్నారని , దేశ ప్రజలు దీనిపై స్పష్టత కోరుకుంటున్నారని రాహుల్ ట్వీట్ చేశారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ , కాంగ్రెస్ ఎంపీల మధ్య మాటలయుద్ధం మరింత ముదిరే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇండి కూటమి సమావేశానికి ఆప్ ఎంపీలు హాజరుకాలేదు. ఇండి కూటమితో తమకు సంబంధం లేదని , పార్లమెంట్ వరకే తమకు పొత్తు ఉందని , కేజ్రీవాల్ స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 8 బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టబోతోంది. ఈ సందర్భంగా ఏడు పెండింగ్ బిల్లులతోపాటు 8 కొత్త బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. విపక్షం లేవనెత్తే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తామని కేంద్రమంత్రులు స్పష్టం చేస్తున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాలలోనే పార్లమెంటు ముందుకు రానుంది. వర్షాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోని భార్య భర్త ఏం చేశాడంటే




**అమరావతి, జులై 20( నినాదం):** ఇటీవల కాలంలో వెలుగు చూస్తున్న ఘటనల్లో దాదాపు 90శాతం వివాహేతర సంబంధాలకు ముడిపడినవే ఉంటున్నాయి. తాజాగా కడప జిల్లాలో ఇదే తరహా ఘటన వెలుగు చూసింది. భార్య వివాహేతర సంబంధం పెట్టుకున్నట్టు గుర్తించిన భర్త ఆగ్రహంతో ఆమెను హత్యచేసి అడవిలో పడేశాడు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపో యాడు. వివరాల్లోకి వెళితే.. పెద్ద చీపాడు గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తికి సుజాత అనే మహిళలో 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే గోపాల్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుం డగా భార్య ఇంట్లోనూ ఉంటూ పిల్లలను చూసుకుంటుంది. అన్యోన్యంగా సాగుతున్న వీళ్ల జీవితాంతంలోకి మూడో వ్యక్తి ఎంటర్‌కావడం పెను అనార్థాలకు దారి తీసింది. ఇంట్లో ఉంటున్న భార్య సుజాతకు కల్లూరుకు చెందిన తాపీ మేస్త్రీతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ప్రేమగా మారి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న భర్త గోపాల్.. ఈ వ్యవహారాన్ని బంధువుల దృష్టికి తీసుకెళ్లి.. పెద్దల సమక్షంలో పంచా యితీ పెట్టారు. పెద్దలు వాళ్లకు సర్దిచెప్పి మరోసారి ఇలా చేయొద్దని భార్యకు బుద్ధి చెప్పారు. అయినా భార్య ప్రవర్తనలో మాత్రం మార్పు రాలేదు.. ఇలా అయి తే కుదరదని అనుకున్న భర్త గోపాల్ ఫ్యామిలీని హైదరాబాద్‌కు తరలించాడు. అయితే హైదరాబాద్ వెళ్లిన కొంత కాలానికే భార్య మళ్లీ తిరిగి స్వగ్రామం పెద్దచీపాడుకు వచ్చి యోధావిధిగా ప్రియుడు తాపీ మేస్త్రీతో వివాహేతర సంబంధాన్ని కొనసాగించింది. ఇక ఈ విషయం తెలుసుకున్న భర్త గోపాల్ ఆగ్రహానికి గురయ్యాడు. వెంటనే స్వగ్రామానికి చేరుకొని ఇంట్లో నిద్రిస్తున్న భార్యపై కత్తితో దాడి చేశాడు. దీంతో భార్య అక్కడికక్కడే మరణించింది. ఆ తర్వాత మృతదేహాన్ని ఒక సంచిలో మూటకట్టుకొని తీసుకెళ్లి సమీపంలోని అడవిలో పడేసి ఇంటికి వచ్చాడు. తర్వాతి రోజు పోలీసులకు లొంగిపోదామని అనుకొని మైదకూరు పీఎస్ ప్రాంతానికి వచ్చాడు. కానీ అతనికి ధైర్యం చాలకపోవడంతో తనకు తెలిసిన ఒక హెడ్‌కానిస్టేబుల్‌కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని చెప్పాడు. అతని లొంగిపోవాలని సూచించడంతో.. కాసేపటికే గోపాల్ చాపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. గోపాల్‌ను వెంటపెట్టుకొని అడవిలోకి వెళ్లి సుజాత మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మొదటి రోజు మృతదేహం లభ్యం కాకపోవడంతో ఆ తర్వాత రోజు మళ్లీ గాలించగా కుళ్లిపోయిన స్థితిలో సుజాత మృతదేహాన్ని గుర్తించారు. చనిపోయి ఇప్పటికే రెండ్రోజులు కావడంతో మృతదేహం కుళ్లిపోయింది. దీంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు పోలీసులు. నిందితుడు గోపాల్‌పై కేసు నమోదు చేశారు.

## వైసీపీ నేత ముద్రగడకు తీవ్ర అస్వస్థత..

### విషమంగానే కాపు నేత ఆరోగ్యం..



**అమరావతి, జులై 20( నినాదం):** కాపు ఉద్యమ నేత, వైసీపీ సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు వెంటనే కాకినాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి ముద్రగడ పద్మనాభంను జాయిన్ చేశారు. వెంటనే ఆయనకు చికత్స ప్రారంభించారు వైద్యులు.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. అంతకుముందు.. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని కుటుంబసభ్యులు నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కి తీసుకువెళ్లాలని వారికి ముద్రగడ సూచించారు. ఈ క్రమంలో.. స్థానిక వైద్యుల సూచన మేరకు ముద్రగడను హుటాహుటిన కాకినాడ మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. హైదరాబాద్ యశోదకి తరలించాల్సి ఉన్నా.. వైద్యుల సూచన మేరకు కాకినాడ మెడికవర్ ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు.. కాకినాడ మెడికవర్ హాస్పిటల్‌లో ముద్రగడకు చికిత్స కొనసాగుతోంది.. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఉన్న ముద్రగడ పద్మనాభంను కుమార్తె క్రాంతి పరామర్శించారు. డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్తున్నారు. గత కొన్ని రోజులుగా ముద్రగడ కుమార్తె బార్లపూడి క్రాంతికి.. తండ్రికి విభేదాలు కొనసాగుతున్నాయి..

## తీర్థయాత్రకు వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్ల

**అమరావతి, జులై 20( నినాదం):** ఏపీలో దోపిడి దొంగలు రెచ్చిపోతున్నారు. తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా దొంగతనాలకు పాల్పడుతున్నారు. పట్టపగలే ఇళ్లు లూటీ చేస్తూ పోలీసులకే సవాల్ విసురుతున్నారు. తాజాగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొంతమూరు భవానిపురంలో దొంగలు రెచ్చిపోయారు. స్థానిక పంతులు గరిమెళ్ళ పవన్ కుమార్ ఇంట్లో బంగారు నగలు, వెండి, నగదును దుండగులు దోచుకెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు, తాళాలు పగలగొట్టి బీరువాలోని నగలు, వెండి వస్తువులు, నగదు అపహరించారు దుండగులు. శ్రీశైలం వెళ్లి తిరిగి వచ్చేసరికి ఘటన జరిగినట్లు బాధితులు తెలిపారు. దాదాపు 20 కాసులు బంగారు ఆభరణాలు, వెండి కంచాలు, వెండి బిం దెలు, కనక సెల్లు, కాసులపేరు, నెక్లెస్, బంగారపు కడియం, ఉంగరాలు, నగదు, 2.5 కేజీల వెండి వస్తువులు పోయినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. గరిమెళ్ళ పవన్ కుమార్ కుటుంబం ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం నిధులు విడుదల

**అమరావతి, జులై 20:** ప్రభుత్వ, ప్రైవేట్‌తోపాటు ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో 9 ,10వ తరగతీ, ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువు తున్న షెడ్యూల్డ్ క్యాస్ట్ విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద ప్రభు త్వం ఆర్థిక సహాయం అందించింది. ఈ పథకం ద్వారా 3.93 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంలో 40 శాతం వాటాగా.. రూ. 382.66 కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే 9, 10 తరగ తుల ఎస్సీ డే- స్కాలర్ విద్యార్థులకు రూ.10,900 మొత్తాన్ని విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేసిం ది. ఇక 9, 10 తరగతుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు రూ.8,800 నగదు మొ త్తాన్ని ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో వేసింది. అదే విధంగా ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు.. మొత్తం ర్యాంకింగ్ ఆధారంగా 5,200




నుంచి 10,972 పిల్లల తల్లుల ఖాతా లోకి నగదును ప్రభుత్వం మళ్లించింది. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు సూపర్ సిక్స హామీలు ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికి తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం ద్వారా 42,69,459 మంది తల్లుల ఖాతాల్లో 67,27,164 మంది విద్యార్థులకు రూ. 15 వేలు చొప్పున నగదు జమ చేస్తున్నారు. అయితే ఈ రూ. 15 వేలల్లో రూ. 2 వేలు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే ఖాతాలకు మళ్లించి.. పాఠశాలల నిర్వహణ, అభివృద్ధి, పారిశుద్ధ్యం కోసం వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ తల్లికి వందనం నిధులను ఆయా కార్పొరేషన్ల ద్వారా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## ఏపీ, తెలంగాణ ప్రజలకు అలర్ట్

**అమరావతి, జులై 20( నినాదం):** నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో గురువారం నాటికి అల్పపీడనం ఏర్పడనుంది. దీంతో పాటు బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈదురు గాలులతోపాటు.. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేసింది. అమరావతి వాతావరణ కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో 12 జిల్లాలకు వర్ష సూచన చేసింది.. పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఆదివారం అల్లూరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి-మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. తెలంగాణలో ఆదివారం, సోమవారం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. 9 జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. వాయువ్య, దాని సమీపంలోని ఈశాన్య రాజస్థాన్ ప్రాంతంలో ఉన్న వాయుగుండ కేంద్రం మీదుగా ఈశాన్య బంగాళాఖాతం వరకు ద్రోణి కొనసాగుతుంది. దక్షిణ కర్ణాటక నుండి దక్షిణ కోస్తా ఆంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుండి 5.8 కి మీ మధ్యలో ఉపరితల ద్రోణి కొనసాగుతుంది. ఆదివారం తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయన్నారు.

## పిల్లలపై పెరుగుతున్న వేడి గాలుల ప్రభావం

### మన భవిష్యత్తుకు ప్రమాదం

మన దేశంలో వేడి గాలుల తీవ్రత ఆందోళనకరంగా పెరుగుతోంది. 2020 నుండి 2024 మధ్య కాలంలో వేడి రోజులు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఇది కేవలం పెరుగుతున్న ఉష్ణోగ్రత మాత్రమే కాదు, మన దేశంలోని చిన్నారుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే తీవ్రమైన సమస్య. పిల్లల శరీరాలు పెద్దల మాదిరిగా వేడిని తట్టుకోలేకపోవడం వల్ల వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.

పిల్లల శరీరంపై వేడి ప్రభావం – ఎందుకు ప్రమాదం?
పిల్లల శరీరాలు వేడికి భిన్నంగా స్పందిస్తాయి. వారి ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందదు. అంటే వారి శరీరం సాధారణ ఉష్ణోగ్రతను నిలపడానికి చాలా కష్టపడుతుంది. పిల్లల చర్మం తక్కువ మందంగా ఉండటం వల్ల వారు వేడిని త్వరగా గ్రహిస్తారు. కానీ వారి చర్మంపై చెమట గ్రంథులు సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల శరీరం చల్లబడటానికి అవసరమైన చెమటను తక్కువగా ఉత్పత్తి చేస్తాయి. ఇలా వేడిని త్వరగా పీల్చుకొని సరిగా చల్లబడకపోవడం వల్ల పిల్లల శరీర ఉష్ణోగ్రత చాలా వేగంగా ప్రమాదకర స్థాయికి పెరుగుతుంది. ఇది వడదెబ్బ వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. పిల్లలు ఆడుతున్నప్పుడు వారి శరీరం ఎక్కువ వేడిని పుట్టిస్తుంది, వారి శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది కాబట్టి వారు త్వరగా డీహైడ్రేషన్ బారిన పడతారు. పసిపిల్లలు, చిన్న పిల్లలు వేడి వల్ల కలిగే ఇబ్బందులను గుర్తించడానికి, వారికి నీళ్లు ఇవ్వడానికి, చల్లబరచడానికి పూర్తిగా పెద్దలపైనే ఆధారపడతారు. కాబట్టి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి ఈ విషయంపై అవగాహన ఉండటం చాలా ముఖ్యం.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం:
వేడి గాలులు పిల్లలపై తక్షణ ప్రభావం చూపడమే కాకుండా దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తాయి. వేడి వల్ల కలిగే అత్యంత ప్రమాదకరమైన స్థితి వడదెబ్బ. దీనివల్ల శరీరంలోని అవయవాలు త్వరగా పనిచేయకుండా పోవచ్చు, మెదడుకు శాశ్వత నష్టం కలగవచ్చు, ఒక్కోసారి ప్రాణాలు కూడా పోవచ్చు. తీవ్రమైన వేడి కిడ్నీ పనితీరును, మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వేడి గాలుల సమయంలో గాలి కాలుష్యం కూడా పెరిగి, పిల్లలలో ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలను మరింత తీవ్రం చేస్తుంది. అంతేకాకుండా, వేడి గాలులు పిల్లలకు పోషకాహార లోపాన్ని కూడా పెంచుతాయి. పంటలు పాడవడం, నీటి వనరులు తగ్గడం వల్ల ఆహార కొరత ఏర్పడుతుంది. ఇది ఇప్పటికే ఉన్న పోషకాహార లోపాలను మరింత తీవ్రం చేసి, పిల్లలలో ఎదుగుదల లోపం, బలహీనమైన రోగనిరోధక శక్తికి దారితీస్తుంది. వేడి ప్రభావం శిశువు పుట్టకముందే ప్రారంభమవుతుంది. అధిక ఉష్ణోగ్రతలు ముందుగానే ప్రసవం, తక్కువ బరువుతో పుట్టడం, పిండం ఎదుగుదల తక్కువగా ఉండటం వంటి వాటితో ముడిపడి ఉన్నాయి.

ఎడిటోరియల్

చదువుకు అడ్డంకులు – బడిలో ఇబ్బందులు:
పాఠశాలలు వేడి గాలుల సమయంలో వేడి కుంపటిగా మారతాయి. ఇది పిల్లల చదువుకు తీవ్రంగా అడ్డుపడుతుంది. ఒక్కోసారి బడులు మూసే పరిస్థితి రావచ్చు, దీనివల్ల ముఖ్యమైన చదువు సమయం వృథా అవుతుంది. పల్లెటూళ్లలో, లేదా సరైన సౌకర్యాలు లేని పట్టణ ప్రాంతాల్లోని లక్షలాది మంది పిల్లలకు ఆన్‌లైన్ తరగతులు అందుబాటులో ఉండవు. కాబట్టి ఈ కోల్పోయిన సమయాన్ని తిరిగి పొందలేరు. పాఠశాలలు తెరిచి ఉన్నా కూడా, సరిగా గాలి వెళ్ళని తరగతి గదుల్లోని తీవ్రమైన వేడి, పిల్లల ఆలోచనా శక్తిని బాగా తగ్గిస్తుంది. పిల్లలు తలతిరగడం, అలసిపోవడం, ఏకాగ్రత కుదరక ఇబ్బంది పడతారు. ఇది వారి నేర్చుకునే, గుర్తుంచుకునే, పరీక్షలలో బాగా రాణించే సామర్థ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. ఎయిర్ కండిషనింగ్ ఉన్న మంచి పాఠశాలల్లోని పిల్లలు చదువుకోవడం కొనసాగించవచ్చు. కానీ వెనుకబడిన ప్రాంతాల్లోని వారి తోటివారు ఎక్కువ చదువు కోల్పోతారు. తద్వారా విద్యాపరమైన అసమానతలు పెరుగుతాయి. విపరీతమైన వేడిలో బయట ఆడుకోవడం సాధ్యం కాదు, ఇది పిల్లల శారీరక, సామాజిక, భావోద్వేగ ఎదుగుదలకు అడ్డు పడుతుంది.

ఆర్థిక సమస్యలు, మానసిక ఒత్తిడి:
వేడి గాలుల ప్రభావం కేవలం ఒక్క బిడ్డకు మాత్రమే కాదు, ఇది కుటుంబాలు, సమాజాల ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రభావితం చేస్తుంది. పొలం పనులు లేదా బయట కూలీ పనులపై ఆధారపడిన కుటుంబాలకు వేడి గాలుల వల్ల ఆదాయం తగ్గిపోతుంది. ఇది పిల్లలను బాల కార్మికులుగా మార్చి కుటుంబాన్ని పోషించడానికి సహాయపడేలా చేస్తుంది. పేద వర్గాల పిల్లలు సరైన ఇళ్లు లేని ప్రాంతాల్లో నివసిస్తూ, చల్లదనం, స్వచ్ఛమైన నీరు, వైద్యం అందుబాటులో లేక ఎక్కువగా నష్టపోతారు. శారీరక ఇబ్బందులతో పాటు, పిల్లలపై మానసిక ఒత్తిడి కూడా పెరుగుతోంది. నిరంతరం వేడి వల్ల కలిగే శారీరక అసౌకర్యం, దినచర్యలో మార్పులు, సరిగా నిద్ర పట్టకపోవడం, కుటుంబంలో పెరిగిన ఒత్తిడి పిల్లలలో ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలను పెంచవచ్చు. పిల్లలలో "వాతావరణం గురించి భయం" అనే భావన పెరుగుతోంది.
ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీలు వంటి పిల్లల కోసం ఉన్న ప్రదేశాలకు, స్థానిక పరిస్థితులకు తగినట్లుగా వేడి ప్రమాదాలను అంచనా వేసి సరైన పరిష్కారాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఉండాలి. అవి అన్ని వర్గాల ప్రజలకు స్థానిక భాషలలో కూడా చేరేలా చూడాలి. ఆరోగ్య వ్యవస్థ పటిష్టంగా సిద్ధంగా ఉండాలి. అంటే అన్ని స్థాయిలలోని ఆరోగ్య కార్యకర్తల నుండి డాక్టర్ల వరకు పిల్లలలో వేడి సంబంధిత అనారోగ్యాలను గుర్తించడం, చికిత్స చేయడం, నిర్వహించడం కోసం శిక్షణ ఇవ్వడం. చివరగా, ఒక ముఖ్యమైన దీర్ఘకాలిక ప్రణాళిక వాతావరణ మార్పులు, వేడి గాలుల గురించి అవగాహనను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చడం. పిల్లలకు వేడి నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో, ప్రథమ చికిత్స, పర్యావరణ పరిరక్షణ గురించి జ్ఞానాన్ని అందించాలి. స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రత, మంచి ఆహారం, వేడి వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందుల బారిన పడిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు అందించడం వంటి ప్రాథమిక సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించడం కూడా మొత్తం స్థితిస్థాపకతను పెంచడానికి చాలా ముఖ్యం.
ఈ సమగ్ర ప్రణాళికలను అమలు చేయడం ద్వారా మనదేశం వేడి గాలుల వినాశకరమైన ప్రభావాన్ని తగ్గించి పిల్లల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తును కాపాడగలదు. తక్షణమే, అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం ఇదే.



**జనక మోహన రావు దుంగ**
**8247045230**

## పదవిలో పవిత్రత, కలంలో కవిత్వం కలబోసిన జీవితం

### జె. బాపురెడ్డి జయంతి



ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అనే గంభీరమైన వ్యవస్థలో ఒక మానవీయ హృదయం కలిగిన అధికారి కావడం అరుదైన విషయం. అదే విధంగా, పదవీ బాధ్యతలపై నిబద్ధతతో పాటు సాహిత్య తపస్సులో అంతర్నిర్మితంగా జీవించడం అద్భుతం. ఈ రెండు గుణాల సమన్వయ రూపమే జె. బాపురెడ్డి. పాలనా రంగంలో భద్రతతో, సమర్థతతో సేవలందించినా... అంతర్గతంగా మౌన తత్వవేత్తగా, చింతనా పరుడిగా, లోతైన కవిత్వ స్పర్శ కలిగిన రచయితగా అభివృద్ధి చెందారు. జె. బాపురెడ్డి 1936, జూలై 21న కృష్ణారెడ్డి – రామలక్ష్మిదంపతులకు తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, సిరికొండ గ్రామంలో జన్మించారు.

పాఠశాల దశ నుంచే పఠనానికీ, భావ ప్రపంచానికీ ఆసక్తి కలిగి ఉన్న ఆయన, విద్యాభ్యాసాన్ని హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో కొనసాగించారు. పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లాంటి ప్రజాసేవకు సంబంధిత విషయాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగించుకుని ఐఏఎస్‌కి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వాలలో వివిధ కీలక పదవుల్లో పనిచేశారు. జిల్లా కలెక్టర్‌గా ప్రజల మధ్యకు వెళ్ళిన తొలి శ్రేణి అధికారిగా గుర్తింపు పొందారు. కార్యాలయం గదిలో కాకుండా గ్రామాల్లో, సమస్యల మధ్య ప్రజలతో కలిసి పనిచేసిన సేవా నిరతి, నిబద్ధత కలిగిన శ్రేష్ఠమైన పరిపాలకుడు ఆయన.

అయితే, ఆయన పాత్ర ఒక్క పరిపాలనా వ్యవస్థతో పరిమితమవ్వలేదు. పదవిలో ఉన్నప్పుడే కాక, పదవీ విరమణ అనంతరం పూర్తిగా సాహిత్య సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు.

మౌనంగా, ఆంతర్య చింతనతో, భాషపై పదును పెట్టిన ఆయన కవిత్వం, సమకాలీనతను తేటతెల్లంగా ప్రతిబింబించే వచన రచనలు, పరిపాలన లోని లోతులను తాత్వికంగా విశ్లేషించే వ్యాసాల అన్నీ ఆయన భావ ప్రపంచాన్ని పటిష్టంగా చాటాయి.

"చెట్టు నీడ" అనే కవితలో "నాలోన సేదతీర్చిన నీడలకు నేం చేయలేకపోయాను, కానీ నా నీడను మాత్రం ఎవరికైనా పంచుకుంటాను" అనే పంక్తులు ఆయన సేవాధర్మాన్ని, నిర్లోకితను ప్రతిబింబించేవి. ఇదే కవితలో కనిపించే ఆత్మీయత, మౌనం, త్యాగ భావన ఆయన్ని అధికారిలో ఓ ఆత్మవేదన గల కవిగా నిలబెట్టాయి.

"కలల దారులు" కవితా సంపుటిలో ఆయన వ్యక్తిగత అనుభవాలనే కాక, సామూహిక స్పందనల్ని పదాల్లో బంధించారు. కలలు చూసే మనిషి యథార్థానికి ఎలా ఎదురవుతాడో, ఆశలు ఎలా విరగ బెడతాయో, ఆశయాలు ఎలా రూపమిస్తాయో స్పష్టంగా ఆ కవిత్వంలో కనిపిస్తుంది. "వాస్తవం ఎదురయ్యే దారులే చివరికి పయనం" అనే వాక్యం జీవిత చాతుర్యాన్ని ప్రతిబింబించే అక్షర సత్యం.

ఇక పరిపాలన మీద ఆయనకు ఉన్న లోతైన అవగాహన అనేక వ్యాస రూపాల్లో వెలువడింది. "పరిపాలనా ధ్యానాలు", "ఆలోచనా పథాలు" వంటి వ్యాస సంకలనాలు అధికార వ్యవస్థల్లోని నైతికత, సమర్థత, ప్రజల జీవన ప్రమాణాల మధ్య సంబంధాన్ని విశ్లేషించాయి. "పదవులు పాలక అధికారాలుగా కాక, బాధ్యతల నెరవుగా ఉపయోగ పడాలిబీ ప్రజాస్వామ్యంలో శాసక వర్గం కాక, సేవక వర్గంగా రూపాంతరం చెందాలి" అన్న ఆయన భావన, నిజంగా ప్రజాహిత పరిపాలనకు మార్గదర్శిని.

ఆయన వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించే అంశం %-% మౌనం. ఆ మౌనం భయంకరమైన ఖాళీగా కాక, లోతైన తత్వవ్యాఖ్యానంగా మారేది. ఆయన మాట్లాడిన మాటలు కన్నా %-% మౌనంగా చెప్పిన సందేశాలు ఎక్కువ. ఆత్మగౌరవం, నిగ్రహం, వినయం %-% ఇవన్నీ ఆయన జీవన ధ్యానం.

ఆయనను సన్నిహితంగా చూసినవారు, కలిసి పనిచేసిన అధికారులు, సాహితీ వేత్తలు చెప్పే మాటలు ఇదే చెబుతాయి. "ఆయన గదిలో కుర్చీలో అధికారి... కానీ బయట సాహితీవేత్త... ప్రజల్లో మానవతా వాదిగా కనిపించేవారు" అంటారు మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్. నాయుడు. "ఆయన వచనంలో పదం పదంగా వేదార్థం ఉంటే, వాక్యాల్లో సాధ్వీ లక్ష్యం ఉండేది" అంటారు రచయిత శివరామకృష్ణ.

ఇలాంటి విశిష్టమైన జీవితం %-% నేటి యువతకు, అధికారులకు, రచయితలకు ఒక మార్గదర్శనం. పదవిలో ఉండగలిగినా, పదంలో పరిమళించ గలిగిన వ్యక్తి చాలా అరుదు. జె. బాపురెడ్డి అలా ఇద్దరినీ సమన్వయపర్చిన అద్భుత జీవనం గడిపారు. కేవలం పదవిలో కాక, పదాల్లోనూ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే వ్యక్తి అయిపోయారు.

ఆయన కవితలోనే చెప్పినట్లు %-
%"జీవితమే ఒక దీపమైతే,
నిగ్రహమే ఆ వెలుగు.
ఆ వెలుగే పయనమవుతుంది
మరణానంతర మార్గాల్లోనూ."

ఈ వెలుగు, ఈ మౌనం, ఈ సేవా తత్వం %-% ఇవన్నీ కలిసిన వ్యక్తిత్వమే జె. బాపురెడ్డి. తెలుగు భూమికి, భారత సర్వీసుల ప్రపంచానికి ఆయన సాహిత్యం ఒక విలక్షణ అభిషేకం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ జర్నలిస్టు, కాలమిస్ట్...9440595494**

## నాటక రంగానికి పోణంగి అప్పారావు ఎనలేని సేవలు

### పోణంగి శ్రీరామ అప్పారావు జయంతి




తెలుగు నాటక రంగానికి పోణంగి శ్రీరామ అప్పారావు చేసిన సేవలు సాటి రానివి. అంతేకాదు ఉపాధ్యాయునిగా, ఉపన్యాసకునిగా, పరిపాలనా దక్షునిగా, రచయితగా, పరిశోధకునిగా ఆచార్య పోణంగి శ్రీ రామ అప్పారావు చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు జాతికి, కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహా మనీషి పోణంగి.

పోణంగి శ్రీరామ అప్పారావు (జూలై 21, 1923 – జూలై 2, 2005) నాటకకర్త, అధ్యాపకులు, నాట్యశాస్త్రం అనువాదకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత. అప్పారావు 1923, జూలై 21 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు తాలూకా, బందపురంలో జన్మించారు. కొవ్వూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, విజయవాడ శ్రీరాజా రంగయ్యప్పారావు కళాశాలలో, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోను విద్యాభ్యాసం చేశారు.

తెలుగు నాటక వికాసం' అనే అంశంపై పరిశోధన చేసి 1961 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా స్వీకరించారు. తెలుగు నాటక రంగాన్ని గురించిన సర్వ సమగ్రమైన గ్రంథమిది. 1967లో ఈ గ్రంథం వెలువడిన నాటినుంచి నాటక రంగానికి ప్రామాణిక గ్రంథంగా విరాజిల్లుతుంది. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది.

భీమవరం, రాజమండ్రి, కడప, శ్రీకాకుళం, మద్రాసు కళాశాలలో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఉపన్యాసకులుగా, హైదరాబాద్ న్యూ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, పాఠ్య పుస్తకాల ప్రత్యేకాధికారిగా, సాంస్కృతిక శాఖ ప్రత్యేకాధికారిగా, తెలుగు అకాడమీ – అంతర్జాతీయ తెలుగు సంస్థల స్థాపక డైరెక్టర్ గా, ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభల ప్రధాన కార్యదర్శిగా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ గా, ఆయా పదవులకే వన్నె తెచ్చారు.

రాష్ట్ర సంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకునిగా, తెలుగు అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ (అదే శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంగా మారింది) వ్యవస్థాపక సంచాలకునిగా అప్పారావు ఎనలేని సేవలందించారు. గతంలో హైదరాబాద్‌లో జరిగిన ప్రప్రథమ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ప్రధాన కార్యదర్శి హోదాలో నిర్విరామంగా శ్రమించి, "నభూతో నభవిష్యతి" గా విజయ వంతం చేశారు. ఆనాటి ముఖ్య మంత్రి జలగం వెంగళరావు, విద్యా మంత్రి మండలి వెంకట కృష్ణారావు నేతృత్వంలో తెలుగుజాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా అంతర్జాతీయ తెలుగు మహా సభలకు రూపకల్పన చేసి, తర్వాతి మహా సభలకు మార్గ నిర్దేశనం చేశారనడంలో అతిశయోక్తి ఏంతమాత్రం లేదు. అప్పారావు 1987 లో కలకత్తాలో జరిగిన విశ్వ ఉన్నయన్ సంసద్లో రాష్ట్ర నాట్య సామ్రాట్ బిరుదును, 1990లో హైదరాబాదు యువ కళావాహిని వారిచే నాటక రత్న బిరుదాన్ని, 1992 లో శ్రీకాళహస్తి భరతముని ఆర్ట్స్ అకాడెమీ వారిచే కళారత్న బిరుదాన్ని అందుకున్నారు.

భరతముని సంస్కృతంలో వ్రాసిన నాట్య శాస్త్రాన్ని డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు తెలుగు లోకి అనువదించారు. నాట్యంలోని వివిధ అభినయాలపై సవివరంగా ఎన్నో పుస్తకాలు రచించారు. నాట్యంలో శిక్షణ ఇచ్చే గురువులకు, నృత్యం నేర్చుకునే కళాకారులకు అవి ప్రామాణిక పాఠ్య గ్రంధాలుగా గుర్తింపు పొందాయి. అలనాటి నాటక రంగ ప్రముఖుల జీవిత విశేషాలను సేకరించి, గ్రంధస్తం చేశారు. ఎన్నో ప్రభుత్వ, ప్రయివేటు, స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలు ఆయనను గౌరవించి సత్కరించాయి. దేశ, విదేశాలలో నాట్య శాస్త్రం.పైన, రంగస్థల విషయాలపైన పరిశోధనలు చేసి, అనేక ప్రసంగాలు చేశారు. తాజ్ మహల్ (నాటిక), విశ్వభారతి (నవల), వేణువు (పద్యాత్మక గద్యము), నాట్యశాస్త్రము (గుప్తభావ ప్రకాశికా సహితము – జాతీయ బహుమతి పొందిన గ్రంథం), నాటక రచనా ప్రయోగములు (సిద్ధాంత గ్రంథము), తెలుగు నాటక వికాసము (డాక్టరేట్ పట్ట పరిశోధన వ్యాసము) తదితరాలు ఆయన ఇతర రచనలు.

'నాట్యశాస్త్ర 'గ్రంథానికి దివంగత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా కేంద్ర సాహిత్య అకాడమీ జాతీయ అవార్డును అందుకొన్నారు.

నాటకరంగ పరిశోధనలో విశేషంగా కృషి చేసిన అప్పారావు 2005, జూలై 2 న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల ...**
**9440595494**

## ముక్క..చుక్క..!

గ్రామీణం గానం చేస్తున్నది..
ముక్క, చుక్కల 'సారా' పాటలు
ఊళ్లల్లో ఏరులై పారుతోంది..
ఆల్కహాల్ మత్తు వరద ప్రవాహాలు !

ఊరు వాడ ఊగి తూగుతోంది
ఇండ్లల్లో మత్తు గమ్మత్తు గొడవలు
కంచాల్లో పచ్చడి మెతుకులు కరువు
మత్తు మందుకు లేదెపుడూ కరువు !

చుక్క గొంతులోంచి జారాలంటే..
మాంసం ముక్క, బొక్క కావల్సిందే
చుక్క దిగనిదే మాటరాని జనాలు
ముక్కలేనిదే ముద్ద దిగని రోజులు !




మందు తాగనోడు మనిషే కాదని..
ముక్క పట్టనోడు చుట్టమే కాదని..
ముక్క, చుక్క కలిస్తేనే ఆత్మబంధువని..
తెలుగు పల్లెలు, పట్నాల్లో..
గుప్పు మంటున్న 'దారు' మత్తులు
పల్లెంలో మూలుగు బొక్కల శబ్దాలు !

పంట పండితే మత్తు పార్టీలు
దిగుబడి దిగులుతో మందు పార్టీలు
చుట్టం వస్తే ముక్క చుక్కలే మర్యాదలు
వాడ వాడల్లో వెలిసె బెల్ట్ షాపులు !

తూలుతున్న ఊరి యువతరాలు
మందుతాగి బక్కచిక్కిన దేహాలు
లివర్ కాలిపోయి చావుబతుకులు
ఊళ్లో సగానికి పైగా వితంతువులే !

గంజాయి ప్యాకెట్ల దుర్వ్యసనాలు
సిగరెట్ల గుప్పు గుప్పు విషపు పొగలు
సుస్తు పడిన అస్థిపంజర దేహాలు
చుక్క దిగి దిగజారిన యువకులు
భవిష్యత్తుకే పెను ప్రమాద హెచ్చరికలు !

**మధుపాళీ**
**9949700037**

## రుచులకు లొంగితే ఆసుపత్రి పడక పైకే !

**(21 జూలై "జాతీయ జంక్ ఫుడ్ వ్యతిరేక దినం" సందర్భంగా)**



పాశ్చాత్య దేశాలు వంటింటికి ఎప్పుడో విడాకులు ఇచ్చాయి. వారి ఇండ్లల్లో జంక్ ఫుడ్స్ దండయాత్ర చేశాయి. ఒక్క పూట కూడా జంక్ ఫుడ్ లేకుండా దినం గడవడం లేదు. 'జంక్' అంటేనే 'చెత్త' అని కదా అర్థం. 1950 తర్వాత మైక్రోబయాలజిస్ట్ మైఖేల్ జాకబాసన్ రూపొందించిన పదం "జంక్ ఫుడ్" నేడు విశ్వవ్యాప్తం అయ్యింది. పెద్ద పెద్ద మాల్స్ నుంచి చిన్న చిన్న పాన్ కొట్ల వరకు అంతటా జంక్ ఫుడ్ ప్యాకెట్ దండలే స్వాగతం పలుకుతున్నాయి. చిన్న, పెద్ద అందరూ తరుచుగా ఏదో ఒక సందర్భంలో జంక్, ఫాస్ట్, ప్రాసెస్డ్ అండ్ ప్యాకెట్ ఫుడ్స్‌ను అమితానందంగా రుచి చూస్తున్నారు పిల్లలు మాత్రం జంక్ ఫుడ్ విషవలయంలో చిక్కినట్లే కనిపిస్తున్నది.

జంక్ ఫుడ్‌తో పోతున్న ప్రాణాలు:
మన ఆహారపు అలవాట్లే మన ఆరోగ్యాన్ని శాసిస్తాయి. ఆధునిక వేగవంతమైన జీవనశైలిలో నేటి మానవుడు కొట్టుకుపోతున్నాడు. ఫ్యాషన్ల పేరుతో జంక్ ఫుడ్‌ను లొట్టలేసుకుంటూ ఆరగిస్తున్నాడు, ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నాడు. నేటి డిజిటల్ నరుడు జంక్, ఫాస్ట్ ఫుడ్స్‌కు బానిస అయిపోయి తమ తమ ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నాడు. జంక్, ఫాస్ట్ ఫుడ్స్‌కు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, జంక్ ఫుడ్ పట్ల జనాల్లో అవగాహన కల్పించవలసిన అగత్యం ఏర్పడిందని గమనించిన అంచర్జాతీయ సమాజం ప్రతి ఏట 21 జూలై రోజున "జాతీయ జంక్ ఫుడ్ వ్యతిరేక దినం (నేషనల్ జంక్ ఫుడ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. సాలీనా సగటున పొగాకు దురలవాట్లతో 8 మిలియన్ల ప్రజలు మరణిస్తే, జంక్ ఫుడ్ అతిగా తీసుకోవడం వల్ల 11 మిలియన్ల ప్రజలు మరణిస్తున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. 70 ఏండ్లు పైబడిన వృద్ధుల్లో సహితం 22 శాతం మరణాలు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగినట్లు స్పష్టం అవుతోంది.

**జంక్ ఫుడ్ అనగా ఏమిటి ? వాటి దుష్ప్రభావాలు ఏమి ?**
అధిక కొవ్వులు, చక్కెరలు, ఉప్పు, క్యాలరీలతో పాటు అతి తక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను జంక్ అండ్ ఫాస్ట్ ఫుడ్ అని నిర్వచిస్తారు. తొలుత అమెరికాలో కాలుమోపిన జంక్ ఫుడ్ సంస్కృతి నేడు విశ్వవ్యాప్తం అయ్యింది. పెద్ద పెద్ద మాల్స్‌లో జంక్, ఫాస్ట్, ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్, బేకరీ, ఫ్రోజెన్ ఫుడ్స్ వినియోగదారులకు నోరూరిస్తూ, వారిని బుట్టలో వేసుకుంటున్నాయి. డిజిటల్ నరులు ప్రయాణాలు అధికంగా చేయడం, భార్యాభర్తలు ఉద్యోగాలు చేయడం, ఆర్థికంగా బలపడడం, బజారు రుచులకు అలవాటు పడడం లాంటి అవలక్షణాలతో జంక్ ఫుడ్ విప్లవం కొనసాగుతున్నది. డీప్ ఫ్రై లేదా అతి వేపుడు చేసిన జంక్ అండ్ ఫాస్ట్ ఆహారం తీసుకోవడం వల్ల స్థూలకాయం లేదా అధిక బరువు, మధుమేహం/బీపీ లాంటి జీవనశైలి రుగ్మతలు, కొలెస్ట్రాల్ పెరగడం, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు, జీర్ణ సంబంధ వ్యాధులు, అలసట, సోమరితనం, మానసిక అస్థిరత, ఏకాగ్రత లోపించడం, దంత సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్లు, కాలేయం/మూత్ర పిండ సమస్యలు, పోషకాహార లోపం, నిరాశ, దురలవాటుగా మారడం, మానసిక సమస్యలు లాంటి అనారోగ్యాలు కలుగుతాయి.

**భారత్‌లో జంక్ ఫుడ్ ఉప్పెన:**
అమ్మ చేతి వంట తినడం మాత్రమే తెలిసిన నాటి భారత మానవుడి నుండి నేటి డిజిటల్ నరుడి జీవనశైలిల్లో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. మహా నగరాలకు పరిమితమైన జంక్ ఫుడ్ నేడు వాడ వాడల్లో తిష్ట వేసింది. 1996లో మాక్‌డొనాల్డ్స్ సెంటర్ల రాకతో నేడు 400లకు పైగా శాఖలతో జంక్ ఫుడ్ కల్చర్ వేగంగా పెరగడం ప్రారంభమైంది. నేడు భారత్‌లో దాదాపు 400 వరకు కెఎఫ్‌సి సెంటర్లు నడుస్తున్నాయి, జంక్ ఫుడ్‌ను ప్రచారం చేస్తున్నాయి. నేడు బహుళజాతి సంస్థలు నెలకొల్పిన మాల్స్ ద్వారా జంక్ ఫుడ్ విరివిగా అమ్ములు పోతున్నది, ఆరోగ్యాలను కాటు వేస్తున్నది. బర్గర్లు, పీజ్జాసు, వైట్ బ్రెడ్, వేపుడు పదార్థాలు, కుక్కీస్, పొటాటో చిప్స్, ఐస్ క్రీమ్స్, శీతల పానీయాలు, చాకొలెట్స్, ప్రాసెస్డ్ మీట్, స్ట్రీట్ ఫాస్ట్ ఫుడ్స్ లాంటి రూపాల్లో జంక్ ఫుడ్స్‌గా మార్కెట్‌లను ముంచెత్తున్నాయి. భారత్‌లో ప్రతి ఏట జంక్ ఫుడ్ వినియోగం 10 శాతం వరకు పెరగడంతో పాటు 93 శాతం వరకు పిల్లలు వారానికి రెండు పూటలు జంక్ ఫుడ్, 56 శాతం పిల్లలు ఐస్‌క్రీమ్స్/చాకొలెట్స్ తింటున్నారు. కౌమార యువత రోజుకు ఒక్కసారైనా ప్యాకెట్ ఫుడ్స్ తింటున్నట్లు, 40 శాతం పిల్లల లంచ్ బాక్సుల్లో ప్యాకెట్ ఫుడ్స్ ఉంటున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అమ్మ చేతి వంట అమృత తుల్యమని, ఇంటి వంటలు ఆరోగ్య ప్రదాయినులు అని, బజారు చిరుతిండ్లు బేజారు చేస్తాయని, జంక్ ఫుడ్స్ తింటే రోగాలు దండయాత్ర చేస్తాయని గమనిస్తూ, మన ఆహారమే ఆరోగ్యానికి మూలమని తెలుసుకుంటూ, అనునిత్యం పోషకాహారం తీసుకుంటూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవిద్దాం, కుటుంబంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## "ఆహారానికి ఆధునిక రూపం ఆరోగ్యానికి విఘాతం!"

### జాతీయ జంక్ ఫుడ్ డే

ప్రతి సంవత్సరం జూలై 21వ తేదీన జరుపుకునే జాతీయ జంక్ ఫుడ్ డే, ఆధునిక జీవనశైలిలో భాగమైన ప్రత్యేకమైన రోజు. ఈ రోజున ప్రజలు సాధారణంగా పాటించే ఆరోగ్య నియమాలకు స్వల్ప విరామం ఇచ్చి, తమకు ఇష్టమైన రుచికరమైన, ఆకర్షణీయమైన ఆహార పదార్థాలను తినేందుకు సమయం కేటాయిస్తారు. ఇవే 'జంక్ ఫుడ్'గా పిలవబడే పదార్థాలు. వీటిలో అధికంగా చక్కెర, కొవ్వు, ఉప్పు ఉండటంతో పాటు, విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు వంటి పోషకాల స్థాయి తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ రుచిలో ప్రబలమైన ఆకర్షణ ఉండటంతో ప్రజలు వీటిని మక్కువతో స్వీకరిస్తారు. ఈ రోజు ద్వారా అలాంటి పదార్థాలను మితంగా తినుతూ ఆనందించడానికి ఒక అవకాశం లభిస్తుంది.

'జంక్ ఫుడ్' అనే పదాన్ని 1972లో అమెరికాకు చెందిన శాస్త్రవేత్త మైఖేల్ జాకబ్సన్ మొదట ఉపయోగించారు. అయితే, 1950ల నాటికే అమెరికాలో ప్యాకెట్ ఫుడ్‌లు, రెడీ టు ఈట్ స్నాక్స్, కార్బొనేటెడ్ పానీయాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. కాలక్రమంలో ఈ వినియోగం అంతర్జాతీయంగా వ్యాపించి, పట్టణ జీవనశైలిలో ఒక భాగంగా మారింది. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో తినగలిగే వీలుతో పాటు రుచిలో విశేషమైన ఆకర్షణ కలిగి ఉండటం వల్ల జంక్ ఫుడ్ విపరీతంగా ప్రాచుర్యం పొందింది.

జాతీయ జంక్ ఫుడ్ డే ఒక సామాజిక భావోద్వేగానికి ప్రతీక. ఇది రోజూ కఠినమైన ఆహార నియమాలకు కట్టుబడి జీవించే వారికి ఒక మితమైన విరామం. మితమైన తినడం ద్వారా రుచికి విలువ ఇచ్చేలా ఉండడం, ఆరోగ్యపరమైన నియమాలు పూర్తిగా విస్మరించకుండా ఆనందించడమనే భావన దీనిలో నిక్షిప్తమై ఉంటుంది. 'తినడం తప్పే' అనే తపన లేకుండా, ఒక్కరోజైనా మన ఇష్టమైన పదార్థాలను నిరాకరణ

### జంక్ ఫుడ్ కారణంగా సంప్రదాయ వంటల విలువను మరవద్దు

లేకుండా ఆస్వాదించ గలగడం దీనివల్ల సాధ్యమవుతుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 39 శాతం మంది వయోజనులు అధిక బరువుతో బాధ పడుతున్నారు. వారిలో 13 శాతం మంది ఊబకాయానికి లోనవుతున్నారు. భారత దేశంలో ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. 2020 నాటికి భారత దేశ బాలలలో సుమారు 14 శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారని అధ్యయనాలు తెలుపు తున్నాయి. దీని ముఖ్య కారణాలలో జంక్ ఫుడ్ వినియోగం ప్రధానమైనది.

ఈ రోజున ప్రజలు ఇంట్లోనే తాము ఇష్టపడే వంటకాలను తాయారు చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. కొంతమంది రెస్టారెంట్లకు వెళ్లి ప్రత్యేకమైన డిష్‌లను ఆస్వాదిస్తారు. స్నేహితులతో కలిసి జంక్ ఫుడ్ పార్టీలు ఏర్పాటు చేస్తారు. మరికొందరు స్థానిక స్ట్రీట్ ఫుడ్‌లు, కొత్త రుచుల కోసం అన్వేషణ చేస్తారు. సామాజిక మాధ్యమాలలో ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ ఈ రోజు ఆనందోత్సవంగా మారుతుంది.

అయితే, జంక్ ఫుడ్‌ను అతి మోతాదుగా తీసుకోవడం వల్ల శరీరానికి తీవ్రమైన హానులు కలుగుతాయి. గుండె సంబంధిత రుగ్మతలు, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువ. తరచూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం శరీరాన్ని మాత్రమే కాకుండా మనో వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ రోజును పురస్కరించుకుని "మితమే మానవత్వం" అన్న దృష్టితో వినియోగాన్ని పరిమితం చేయడంపై దృష్టిపెట్టాలి.




జంక్ ఫుడ్‌ను పూర్తిగా తిరస్కరించాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో మన ఇష్టమైన ఆహారాన్ని ఆనందంగా తినడం జీవనానందాన్ని ఇస్తుంది. అయితే ఇది రోజువారీ అలవాటుగా మారకూడదు. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మితంగా తినే అలవాటు పెంపొందించుకోవాలి. ఒకరోజు ఆనందం, మిగతా రోజులు ఆరోగ్యం అనే భావన ఈ దినోత్సవానికి దిక్సూచి కావాలి.

ఈ సందర్భంగా మనం సమకాలీన సమస్యలను కూడా పరిశీలించాలి. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, రెడీమేడ్ స్నాక్స్‌కి పట్టణ ప్రాంతాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉద్యోగం, విద్య, ప్రయాణం వంటి కారణాలతో వేగంగా తినగలిగే ఆహారాలపై ఆధార పడడం పెరిగింది. ఫుడ్ డెలివరీ యాప్స్, రెస్టారెంట్ సంస్కృతి, స్ట్రీట్ ఫుడ్ కల్చర్ "ఈ పరిస్థితులన్నీ కలసి, తాత్కాలికంగా రుచికోసం తినడమూ, దానికి బానిసలుగా మారి పోవడమూ మధ్య గల స్పష్టతను తొలగించేశాయి."

ఇది పిల్లల్లో శారీరక చలనం లోపించి అకాల బరువు పెరుగుదలకు దారి తీస్తోంది. స్కూల్ క్యాంటీన్లలో, టిఫిన్ బాక్సుల్లో జంక్ ఫుడ్ స్థానం పెరగడం భవిష్యత్ తరాలకు హానికరం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించాలి. పాలకులు ఆరోగ్య విద్యను పాఠ్యాంశాల్లో కలపాలి.

పర్యావరణానికి కూడా జంక్ ఫుడ్ వినియోగం వల్ల హాని కలుగుతోంది. అధికంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, డిస్పోజబుల్ వస్తువుల వాడకం వల్ల మానవాళికే కాక ప్రకృతికి కూడా ముప్పు ఏర్పడుతోంది. ఇది వ్యర్థాల సంచయాన్ని పెంచుతుంది. అందుకే బాధ్యతాయుతమైన వినియోగం మార్గాన్ని అవలంబించాలి.

అలాగే మన సంప్రదాయ వంటల్లోనే రుచికరమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. మిలెట్స్‌తో తయారు చేసే చిప్స్‌లు, జొన్న గారెలు, పప్పు వడలు, శనగల మిక్చర్‌లు ం ఇవన్నీ ఆరోగ్యానికి మంచివి. వీటిని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యపరమైన ఆహార సంస్కృతిని కాపాడ వచ్చు. అంతేకాదు, మన యువతకు ఆరోగ్యపరమైన ఆహారపట్ల అవగాహన పెంపొందించవచ్చు.

ఆహారం అనేది కేవలం ఆకలి తీరుస్తూ శరీరానికి ఇంధనం ఇచ్చే ప్రక్రియ కాదు. అది మన కుటుంబ బంధాలను, సంస్కృతిని ప్రతిబింబించే అనుబంధం. జంక్ ఫుడ్‌తో మమేకమవుతూ మన సంప్రదాయ వంటల విలువను మర్చి పోకూడదు. పిల్లలలో చిన్ననాటి నుంచే ఆహారపట్ల సరైన అవగాహన కలిగించాలి.

ఈ నేపథ్యంలో జాతీయ జంక్ ఫుడ్ డే మనకు ఒక ఆత్మపరిశీలనకు దారి చూపుతుంది. ఆహారాన్ని శాస్త్రీయంగా, సమతుల్యంగా చూసే దృష్టిని పెంపొందించాలి. ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూనే, ఒకరోజు అయినా ఇష్టమైన రుచులను ఆస్వాదించడానికి అవకాశం కల్పించాలి.

ఈ జూలై 21న, ఒక్కరోజు సంతోషంగా గడపండి %-% కానీ మిగతా 364 రోజులు ఆరోగ్యంగా గడపాలని సంకల్పించండి.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...9440595494**



చికెన్ వెజిటెబుల్
అడవి ఆహారం..
పోషకాల సమాహారం
బోడ కాకర కాయలకు భలే క్రేజ్
అటవీ గ్రామాల్లో మంచి డిమాండ్
వానాకాలం సీజన్ గిరిజనులకు ఉపాధి

# అదరహో.. అడవి కాకర..!

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** కాకర అనమంటే.. చేదును చూసి మొదట.. కీకర అన్నదట ఒకామే! రుచికి చేదైనా.. ఆరోగ్య విలువకు చిరునామా కాకర! అలాంటి కాకరనే మించిన పోషక విలువలున్న కాయ ఉందొకటి! అదే 'బోడకాకర' చూడ్డానికే కాదు.. తినడానికి ముద్దొచ్చేలా ఉంటుంది. అడవిలో ఇది సహజ సిద్ధంగా దొరుకుతుంది. ఇది మంచి పత్యం దినుసు కూడా. అడవి నుంచి వచ్చింది కదా.. ఇది పొట్టిగా ఉంటుంది,, ఇది ఏం చేస్తుందని లైట్ గా తీసుకోకండి. టచ్ చేస్తే దాని టేస్ట్ సాలీడే. అడవిలో సహజసిద్ధంగా దొరికే కాయగూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి గిరిజనులకు ఎంతో ఉపాధినిస్తాయి. అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే బోడ కాకరకాయ భలే క్రేజ్ ఉంది. వీటి కోసం పట్టణాల నుంచి ఇక్కడికి వచ్చి మరీ తీసుకెళ్తారు.



**అడవుల్లో లభ్యం..!**

అడవుల్లో బోడకాకర మొక్కలు గడ్డల రూపంలో భూమి లోపల ఉండి వర్షాకాలం తొలకరి జల్లులకు వేర్ల నుంచి పిలకలు పుట్టి ఏపుగా పెరుగుతాయి. జూన్ చివరి వారంలో పూత కాత వస్తుంది. జూలై రెండో వారం నుంచి ఆగస్టు చివరి వరకు కాస్తూనే ఉంటాయి. ఈ సారి వర్షాకాలం తొలకరి జల్లులు ముందుగా రావడంతో బోడకాకర కాయలు కూడా ముందుగా వచ్చాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్లలో కనబడుతుంది. ఏడాదికి ఒక్కసారి లభించే బోడ కాకరకాయ కొనేందుకు ఎవరు వెనకాడరు. బోడకాకర రుచికరంగా ఉండటమే కాకుండా అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా లభిస్తుండటంతో చాలామందిని వీటిని కొనుక్కునేందుకు ఎగబడతారు.

**చికెన్ వెజిటెబుల్..!**

బోడకాకరను నేరుగా వండుకున్నా.. మాంసంలో కలిపి వండుకుని తిన్నా భలే రుచిగా ఉంటుంది. బోడకాకర కూరను పట్టణ వాసులు చికెన్ వెజిటెబుల్గా అని కూడా పిలుస్తారు. పట్టణ ప్రాంతాల్లో ఇవి అరుదుగా దొరకడంతో పట్టణవాసులు ఎంతో ఇష్టంగా ఆరగిస్తారు. చాలా మంది మాంసాహారాలతో కలిపి వండుకుంటారు. ధర ఎంతైనా పెట్టి కొనేందుకు వెనకాడరు.

**గిరిజనులకు ఉపాధి..!**

అటవీ ఉత్పత్తుల్లో ఒకటైన బోడ కాకర గిరిజనులకు ఉపాధి నిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలోని పలు గ్రామాల్లో అడవులు విస్తరించి ఉండడంతో బోడకాకర కాయలు విరివిగా లభిస్తాయి. గిరిజనులు ఉదయాన్నే అడవికి వెళ్లి సాయంత్రం వరకు కష్టపడి సేకరిస్తారు. జిల్లాల్లోని ఆయా గ్రామాల శివారు అడవుల్లో ఎలాంటి పెట్టుబడులు లేకుండా దొరికే కాకరకాయలు సేకరించి గిరిజనులు ఉపాధి పొందుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహారాష్ట్ర, చత్తీస్ గడ్ సరిహద్దు మండలాల్లోని అటవీ గ్రామాల్లో గిరిజనులు అటవీ ప్రాంతంలో బోడకాకరను సేకరిస్తున్నారు.

**గ్రామాల్లో కిలో రేటు రూ.200 నుంచి రూ.300..!**

గిరిజనులు అటవీ ప్రాంతంలో సేకరించిన కాకరకాయలను కిలో రేటు రూ. 200 నుంచి రూ. 300లకు అమ్ముతారు. పట్టణవాసులు గ్రామానికి వచ్చి కొంటే కిలో రేటు రూ. 200 వరకు ఇస్తారు. అయితే గ్రామాలకు వ్యాపారులు వెళ్లి గిరిజనుల వద్ద కొని పట్టణ ప్రాంతాలకు తరలించి ఎక్కువ రేటు అమ్ముతారు. దీంతో కాకరకాయకు రేటు మరింత పెరిగింది. అటవీ గ్రామాల్లో కొని వీటిని జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని పలు పట్టణ ప్రాంతాలకు వెళ్లి అమ్ముకుంటారు.



## ఈ సారి తక్కువ కాసినయి..!

**మడయ్య గిరిజనుడు మద్దిమడుగు**



ఈ ఏడాది వర్షాలు ముందుగా వచ్చి తరువాత రాకపోవడంతో బోడకాకర మొలకలు తొందరగా పెరగలేదు. దీంతో కాయలు తక్కువగా కాసినయి. అడవిలో బాగా దొరకడం లేదు. వర్షం వస్తే ఆ రోజు అడవికి వెళ్లం. ప్రతి ఏటా బోడకాకరతో ఉపాధి పొందుతున్నం.

## వర్షాకాంలోనే దొరుకుతయి..!

**హరిబాబు గిరిజనుడు రెడ్డిపల్లి**



బోడకాకర కాయులు వర్షాకాలం సీజన్లోనే అడవుల్లో దొరుకుతయి. అడవిలో కాకర చెట్లున్న చోట చూసి వాటిని తెంపుకుంటం. ఒక్కొక్కరికి 10 నుంచి 15 కిలోల వరకు దొరుకుతయి. పొద్దున్నే అడవికి వెళ్ళి సాయంత్రం వరకు వీటి కోసం అడవంతా తిరుగుతం.

## పొద్దంత కష్టపడతం..!

**జ్యోతి గిరిజనురాలు మద్దిమడుగు**



బోడకాకరకాయల కోసం పొద్దంత అడవిలోనే ఉంటాం. గూడెం అంతా కలిసి బోడకాకర కోసి వాటాలు పెట్టుకుని పంచుకుంటం. వ్యాపారులు సైకిల్మోటర్లతో గూడెంకు వచ్చి కొనుక్కుంటారు. ఈ సారి వర్షాలు లేటుగా రావడంతో ఇంకా పిందెలే దొరుకుతున్నయి.

## నెల రోజులు కూలీ గిట్టుతది..!

**లక్ష్మి గిరిజనురాలు రెడ్డిపల్లి**



వర్షాకాలంలో నెల రోజుల పాటు బోడకాకర కోసేందుకు అడవికి పోతం. రోజు వారి కూలీ గిట్టబాటు అయితది. రోజు ఒక్కో ప్రాంతానికి పోతం. రోజు దొరకవు. దొరికిన కాయలను మా దగ్గరకు వచ్చి కొనుక్కున్న వాళ్లకు కిలోకు రూ. 200లోపే అమ్ముకుంటం. పట్టణాల నుంచి వ్యాపారులు ఇక్కడికి వచ్చి కొనుక్కుంటున్నారు.





అవని

## రోజూ ఒక కప్పు సోయాబీన్‌ను

# ఉడకబెట్టి తినండి



**ఎన్నో లాభాలు కలుగుతాయి..!**

ఆరోగ్యకరమైన ఆహారాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ సాయంత్రం అయిందంటే చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. కానీ సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో ఆరోగ్యకరమైన ఆహారాలనే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు, శక్తి లభించడంతోపాటు రోగాలను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. సాధారణంగా వీటిని చాలా మంది తినరు. కానీ అవి అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటాయి. సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి కాస్త పోపు వేసి గుడాల (గుగ్గిళ్ల) మాదిరిగా చేసుకుని తినవచ్చు. దీంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

**పోషకాలు అధికం..**

సోయాబీన్స్‌ను 100 గ్రాముల మోతాదులో ఉడకబెట్టి తింటే సుమారుగా 170 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 18 గ్రాములు, కొవ్వులు 9 గ్రాములు, పిండి పదార్థాలు 6 గ్రాములు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్, మాంగనీస్, ఫాస్పరస్, కాపర్, మెగ్నిషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు సోయాబీన్ ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. సోయాబీన్స్‌లో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

సోయాబీన్‌లో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి సోయాబీన్ ఎంతగానో మేలు చేస్తుంది. సోయాబీన్ గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సోయాబీన్‌ను తింటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. వీటితో షుగర్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**

సోయాబీన్‌లో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు పెళుసుగా మారి సులభంగా విరగకుండా దృఢంగా ఉంటాయి. ఎముకలు గుల్లబారిపోవడం తగ్గుతుంది. 45 ఏళ్లు దాటిన మహిళలు మెనోపాజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. కానీ సోయాబీన్‌ను తింటే వారి ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం బయట పడవచ్చు.


**బరువు తగ్గేందుకు..**

సోయాబీన్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజువారి ఆహారంలో సోయాబీన్‌ను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోయాబీన్‌లో ఐసోఫ్లేవోన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# మీకు పీఎఫ్‌వో అకౌంట్ ఉందా

**డబ్బులు విత్‌డ్రా కోసం పదేళ్ల నిబంధన!**

ప్లాట్ కొనడానికి లేదా ఇల్లు కట్టుకోవడానికి, ఈపీఎఫ్ డబ్బులో 90 వరకు ఉపసంహరించుకోవచ్చు. గతంలో ఐదు సంవత్సరాల పాటు పీఎఫ్ ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోలేనప్పుడు, ఇల్లు కట్టుకోవడానికి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ఇప్పుడు 10 సంవత్సరాల ఉపసంహరణ నియమం ప్రకారం, డబ్బును.. ఈపీఎఫ్ ఖాతా నుంచి పూర్తి మొత్తాన్ని ఉపసంహరించుకోవాలంటే పదవీ విరమణ వరకు వేచి ఉండాలి. లేదా ఉద్యోగం కోల్పోయి మూడు నెలలు నిరుద్యోగిగా ఉండాలి..




ఈ విషయంలో ప్రభుత్వం కొన్ని పరిమితులను సడలించి నియమాలను రూపొందించింది. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ఈపీఎఫ్ డబ్బును పూర్తి స్థాయిలో ఉపసంహరించుకునే అవకాశం కల్పించిందని మనీకంట్రోల్ వెబ్‌సైట్ తన ప్రత్యేక నివేదికలో పేర్కొంది. చందాదారులు తమ డబ్బును నిర్వహించుకోవడానికి, పదవీ విరమణ కోసం వారు కోరుకున్న విధంగా ప్లాన్ చేసుకోవడానికి అనుమతించాలి. ప్రతి పదేళ్లకు ఈపీఎఫ్ డబ్బును ఉపసంహరించుకున్నప్పటికీ, రాబోయే పదేళ్లలో కొంత డబ్బు జమ చేయబడుతుంది. ఈ డబ్బుతో ఏమి చేయాలో వారు నిర్ణయించుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. 10 సంవత్సరాల పాటు పూర్తి బ్యాలెన్స్ మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి నిర్ణయం తీసుకోకపోయినా, కనీసం 60 ఉపసంహరించుకోవడానికి అనుమతించవచ్చు. ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పరిశీలిస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో 7.4 మిలియన్ల %జూఖీ% సభ్యులు ఉన్నారు. అలాగే వారి ఈపీఎఫ్‌వో ఖాతాలలో ఉన్న డబ్బు దాదాపు రూ. 25 లక్షల కోట్లు. ఇప్పుడు కూడా ఈపీఎఫ్ డబ్బును ఉపసంహరించుకోవడానికి 10 సంవత్సరాలు వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఇంటి నిర్మాణం, వైద్య అత్యవసర పరిస్థితి, విద్య, వివాహం వంటి కారణాల వల్ల ఈపీఎఫ్ ఖాతా నుండి ముందస్తు డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ప్లాట్ కొనడానికి లేదా ఇల్లు కట్టుకోవడానికి, ఈపీఎఫ్ డబ్బులో 90% వరకు ఉపసంహరించుకోవచ్చు. గతంలో ఐదు సంవత్సరాల పాటు పీఎఫ్ ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోలేనప్పుడు, ఇల్లు కట్టుకోవడానికి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ఇప్పుడు దానిని మూడు సంవత్సరాలకు తగ్గించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక అవసరాలను తీర్చడానికి ఈ సౌకర్యం అందిస్తోంది. ఇప్పుడు 10 సంవత్సరాల ఉపసంహరణ నియమం ప్రకారం, డబ్బును ఉపసంహరించుకోవడానికి ఎటువంటి కారణం చెప్పాల్సిన అవసరం లేదు. ఈపీఎఫ్ సభ్యులు తమ డబ్బును వేరే చోట పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్ వార్షిక వడ్డీని 8.25% సంపాదిస్తుంది. బదులుగా ప్రజలు 10-16 వార్షిక రాబడినిచ్చే మ్యూచువల్ ఫండ్స్ లేదా షేర్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ కారణంగా ప్రభుత్వం 10 సంవత్సరాల నియమాన్ని రూపొందించాలని చెబుతున్నారు.

# ఆగస్టు 1 నుండి యూపీఐలో కీలక మార్పులు

**ముఖ్యమైన అప్‌డేట్‌లు తెలుసుకోండి!**

కొన్ని రోజులు మిగిలి ఉన్నాయి. ఆగస్టు 1, 2025 నుండి అనేక యూపీఐ నియమాలు మారుతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని ప్రకటించింది. ఈసారి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వ్యవస్థకు అనేక ముఖ్యమైన అప్‌డేట్స్ వస్తాయి. ఈ సంవత్సరం యూపీఐ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, వినియోగదారు అనుభవానికి సాంకేతిక అడ్డంకులను తొలగించడానికి అనేక చర్యలు ప్రవేశపెడుతున్నారు. మీరు ఆధారపడినా లేదా అప్పుడప్పుడు ఉపయోగించినా ఈ మార్పులు తెలుసుకోవాల్సిందే.




1. మీరు మీ బ్యాలెన్స్‌ను ఎన్నిసార్లు తనిఖీ చేయవచ్చు?
వచ్చే నెల నుండి వినియోగదారులు ప్రతి యాప్‌లో రోజుకు 50 సార్లు వరకు తమ బ్యాలెన్స్‌ను తనిఖీ చేసుకోచ్చు. మీరు లేదా ఇతర యాప్‌లను ఉపయోగిస్తుంటే మీరు ప్రతి దానిలో 50 సార్లు మీ బ్యాలెన్స్‌ను తనిఖీ చేయవచ్చు. ఈ పరిమితి తరచుగా బ్యాలెన్స్ అభ్యర్థనల నుండి సర్వర్ ఓవర్‌లోడ్‌ను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.
2. లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా చెక్ పరిమితి మార్పు:
వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌కు ఏ బ్యాంక్ ఖాతా లింక్ చేసి ఉందో రోజుకు 25 సార్లు మాత్రమే తనిఖీ చేయవచ్చు. మీ యూపీఐ ప్రొఫైల్ కింద లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా పేరును తనిఖీ చేస్తున్నప్పుడు ఈ పరిమితి వర్తిస్తుంది.
3. ఆటోపే లావాదేవీలకు కొత్త సమయం:
నెట్‌వర్క్ రద్దీని తగ్గించడానికి సబ్‌స్క్రిప్షన్‌లు, బీమా ప్రీమియంలు, మ్యూచువల్ ఫండ్ ఇతర ఆటోపే ఆదేశాలు వంటి పునరావృత చెల్లింపులు నాన్-పీక్ స్లాట్‌లలో మాత్రమే ఉంచబడతాయి.
4. తక్కువ లావాదేవీ స్థితి తనిఖీలు
చెల్లింపు ఆలస్యం అయితే లేదా బ్లాక్ చేయబడితే, మీరు ఇప్పుడు ప్రతి లావాదేవీకి మూడుసార్లు మాత్రమే దాని స్థితిని తనిఖీ చేయవచ్చు. ప్రతి ప్రయత్నం మధ్య కనీసం 90 సెకన్ల గ్యాప్ ఉంటుంది. ఈ నియమం తక్కువ సమయంలో పదేపదే స్థితి తనిఖీల నుండి సర్వర్‌పై అధిక లోడ్‌ను నిరోధిస్తుంది. అందుకే ఈ నిబంధనలు విధిస్తోంది.
సర్వీస్ అంతరాయాలకు భారీ బ్యాకెండ్ ట్రాఫిక్ కారణమని గుర్తించింది. చెల్లింపు యాప్‌లు, బ్యాంకులు ప్రతిరోజూ మిలియన్ల కొద్దీ ఆటో అభ్యర్థనలను కాల్‌లు) మార్పిడి చేసుకుంటాయి. ఇవి తరచుగా పునరావృతమయ్యే బ్యాలెన్స్ తనిఖీలు, స్థితి తనిఖీలు, ఖాతా ధృవీకరణల కారణంగా పెరుగుతాయి. ఈ ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, యూపీఐ లావాదేవీలను సజావుగా, నమ్మదగినదిగా చేయడానికి కొత్త పరిమితులు రూపొందిస్తున్నారు.

## వరుసగా మూడు రోజుల పాటు

# పోస్టాఫీసులు బంద్!




డిజిటల్ ఎక్సలెన్స్ కోసం తపాలా శాఖ నెక్ట్స్ జెనరేషన్ ఏపీటీ యాప్‌ను ప్రవేశపెడుతుంది. జూలై తేదీల్లో దేశవ్యాప్తంగా అనేక పోస్టాఫీసులు తాత్కాలికంగా మూతపడతాయి. తెలంగాణలోని కొన్ని జిల్లాలు మినహా, అన్ని పోస్టాఫీసులు ఈ మూసివేతకు లోనవుతాయి. మెరుగైన సేవల కోసం ఈ అప్‌గ్రేడ్ అవసరం. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని పలు పోస్టాఫీసులు మూడు రోజులపాటు తాత్కాలికంగా మూతపడనున్నాయి. డిజిటల్ ఎక్సలెన్స్‌లో భాగంగా నెక్ట్స్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తపాలా శాఖ ప్రకటించింది. ఇందులో భాగంగా తిరుపతి డివిజన్ లోని అన్ని పోస్టాఫీసుల్లో ఈ నెల 22న అప్ గ్రేడ్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ అధునాతన డిజిటల్ ప్లాట్ఫామ్‌కు అవాంతరాలు లేకుండా సురక్షితంగా మారడానికి వీలుగా జూలై 21 వరకు ప్రణాళికాబద్ధమైన డౌన్‌టైమ్ అమలు చేస్తున్నారు. దీంతో ఆయా రోజుల్లో పోస్టాఫీసులలో ఎటువంటి ప్రజా లావాదేవీలు జరగవని పోస్టాఫీసుల సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ సయిదా తన్వీర్ ఒక ప్రకటనలో తెలిపారు. డేటా మైగ్రేషన్, సిస్టమ్ ధృవీకరణలు, కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి, కొత్త సిస్టమ్ సజావుగా, సమర్థవంతంగా లైవ్ లోకి వెళ్లేలా చూసుకోవడానికి సేవల తాత్కాలిక నిలిపివేత అవసరమని వివరించారు. మెరుగైన వినియోగదారు అనుభవం, వేగవంతమైన సర్వీస్ డెలివరీ, మరింత కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్ఫేస్‌ను అందించడానికి ఏపీటీ అప్లికేషన్‌ను రూపొందించారు. నెక్ట్స్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్ అమలులో భాగంగా జూలై 21న తెలంగాణలోని రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలు మినహా అన్ని పోస్టాఫీసుల్లో ఎలాంటి లావాదేవీలు జరగవని అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (టెక్-ఆపరేషన్స్) నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.




## వాహనదారులకు గుడ్‌న్యూస్..

# వీరికి టోల్ ట్యాక్స్ ఉండదు!



ఈ పాస్ ఒక టోల్ ప్లాజాకు మాత్రమే చెల్లుతుంది. దీనిని మరొక ప్రదేశంలో ఉపయోగించలేరు. మీరు ప్రతి నెలా అదే ప్రక్రియ, రుసుములతో దీన్ని పునరుద్ధరించాలి. మీరు మీ వాహనం లేదా చిరునామాను మార్చినట్లయితే మీ రికార్డులను అప్‌డేట్ చేయడానికి.. టోల్ ప్లాజాల విషయంలో ప్రభుత్వం ప్రతిరోజూ కొత్త నియమాలను రూపొందిస్తోంది ప్రభుత్వం. ఇటీవల టోల్ టాక్స్ చెల్లించడానికి ఫాస్టాగ్ రీఛార్జ్ చేసుకోవాలని తెలిపింది. ఇప్పుడు మళ్ళీ కొత్త టోల్ వ్యవస్థ ప్రారంభమైంది. ఇది మీ ఇల్లు టోల్ ప్లాజా నుండి 20 కి.మీ పరిధిలో ఉంటే, మీరు నెలలో ఎన్నిసార్లు కావాలంటే అన్నిసార్లు వచ్చి వెళ్ళవచ్చు. ఒకసారి పాస్ తీసుకుంటే సరిపోతుంది. దీనితో మీరు పదే పదే అదనపు ఛార్జీని నివారించవచ్చు.

**20 కి.మీ. పరిధిలో ఉంటే నో టోల్:**

మీరు 20 కి.మీ వరకు ప్రయాణిస్తుంటే మీరు టోల్ ప్లాజా వద్ద ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు ముందుగానే పాస్ తీసుకుంటే సరిపోతుంది. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం "జిత్నీ దూరి, ఉత్నా టోల్" విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నియమం ప్రకారం.. వ్యవస్థ (లొకేషన్ ట్రాకింగ్ టెక్నాలజీ)తో ట్రాక్ చేయగల వాహనాలు 20 కి.మీ వరకు ప్రయాణంలో ఎటువంటి టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ సౌకర్యాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం నేషనల్ హైవే ఫీజు రూల్స్ 2008ని సవరించింది. ఈ నియమాన్ని జూలై 2024 నుండి కొన్ని జాతీయ రహదారులపై పైలట్ ప్రాజెక్టుగా అమలు చేశారు.

**340 రూపాయలకు పాస్ పొందండి.**

టోల్ ప్లాజా చుట్టూ 20 కి.మీ. పరిధిలో నివసించే వారికి ఈ సౌకర్యం కల్పిస్తోంది. దీని కోసం ప్రజలు ఒక్కసారి మాత్రమే రూ.340 పాస్ పొందవలసి ఉంటుంది. ఈ పాస్‌తో మీరు 1 నెల పాటు మీకు కావలసినన్ని సార్లు టోల్ గేట్ దాటి వెళ్లవచ్చు.. రావచ్చు. ప్రత్యేక ఛార్జీ విధించరు. ఇందులో మీ నుండి అదనపు డబ్బు తీసివేయరు. మీరు సమయానికి పాస్ తీసుకుంటే మీరు అన్ని సమస్యలను నివారించవచ్చు. మొత్తంమీద ఇది ఒక గొప్ప అవకాశం. దీనిలో మీరు టెన్షన్ లేకుండా ప్రయాణించవచ్చు.
నెలవారీ పాస్ కోసం సమర్పించాల్సిన పత్రాలు:
తరువాత మీరు పాస్ పొందాలనుకుంటున్న టోల్ ప్లాజా పరిపాలనా కార్యాలయానికి వెళ్లండి.
అక్కడి నుండి స్థానిక నివాసి నెల పాస్ పొందడానికి దరఖాస్తు ఫారమ్ తీసుకోండి.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై20(నినాదం):** ఆషాడ బోనాల పండుగ సందర్భంగా చర్లపల్లి డివిజన్ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ లోని బంగారు మైసమ్మ అమ్మ వారిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు పద్మా రెడ్డి లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్య, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్, లక్ష్మి నరసింహ స్వామి కాలనీ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కాలనీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కనకయ్య, పాండు, శ్రీను, తిరుమలరావు, రవి, శ్రీధర్, అనసూయ, స్వరూప, జ్యోతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, జులై 20 ( నినాదం)** : ఆషాడ మాసం బోనాల పండుగా సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్, నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 1, 2, 3, సూర్యనగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీ, దుర్గానగర్, సింగం చెరువు తండా, అన్నపూర్ణ కాలనీ ల్లోని వివిధ అలయాలల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రజలకు బోనాల పండుగా శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, జులై 20 (నినాదం)** : ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ పోచమ్మ, నల్ల పోచమ్మ మరియు ముత్యాలమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, సీతారాంరెడ్డి, చర్లపల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు పోలెపాక అంజయ్య, ఏ ఎస్ రావు నగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్, శ్రీనివాస్ ముదిరాజ్, విఠల్ నాయక్, ఉదయ్, సురేష్, మల్లికార్జున్, సురేశ్ గౌడ్, జెమిని, లింగం, సుంకు శ్రీకాంత్ రెడ్డి, సునీత, భూపాల్ రెడ్డి, అజీజ్, నర్సింహ, సుజీత్ రెడ్డి, సాకెత్, చరణ్, డివిజన్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడమాసం బోనాల వేడుకలు

### అమ్మవార్లకు బోనమెత్తిన మహిళలు

### దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై20,(నినాదం):** ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని న్యూ శ్రీనివాస్ నగర్ పోచమ్మ దేవాలయం, కాప్రా ఎల్లారెడ్డి గూడ సాయిరాం కాలనీ పోచమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజ్,అంజి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, ఏ ఎస్ రావు నగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్, నాగరాజు, పాకాల రాజు, అల్లూరయ్య, నరసింహ, విఠల్ నాయక్, లింగం, సుంకు శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అజీజ్,నర్సింహ, పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, తోటకూర శ్రీకాంత్, సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలి

### సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండగ

### అంగరంగ వైభవంగా బోనాలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**జవహర్‌నగర్, జులై 20( నినాదం):** అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలని,బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక నిలుస్తుందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో మహంకాళి అమ్మవారిబోనాల పండుగ వేడుకల్లో ఆదివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడాలని, ప్రభుత్వం ప్రాజెక్టులోని నీళ్ళు వదిలితేనే పంటలు పండుతాయని, లేకుండా రైతులు బతుకులు అగమ్యగోచరం అవుతాయని అన్నారు. జవహర్ నగర్ డ్రైనేజీ, సీసీరోడ్లు వేయడంతో కార్పొరేషన్ రూపురేఖలు పూర్తిగామారిపోయాయని పేర్కొన్నారు.ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలతో అంటురోగాలు దరిచేరవని, ప్రజలంతా ఆరోగ్యంగా..ఉండాలని ఆకాంక్షించారు. మాజీ మేయర్ మేకల కావ్య బోనంతో అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించారు. డప్పుచప్పుల్లతో, పోతరాజుల విన్యాసాలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేక లలితాయాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జిల్లా నాయకులు మేకల అయ్యప్ప ఆలూరిరాజశేఖర్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, ప్రసాద్ గౌడ్, నర్ర మహేష్, రెడ్డిశెట్టి మహేష్, మునిగాల సతీష్, కేతమ్మ, శోభారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీర్వాదానికి ప్రతిరూపమే బోనాల పండుగ

### మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి



**జవహర్‌నగర్, జులై 20 (నినాదం):** గ్రామ దేవతల విశిష్టత స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచే వైభవమే బోనాల పండుగ అని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆషాడ బోనాల పండుగ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ దేవాలయాలలో ఆదివారం మాజీ మంత్రి మల్లారెడ్డి హాజరై విశిష్ట పూజలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని తెలంగాణ ఆషాడ బోనాల పండగ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ నగర్ లోని అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానం, ప్రాచుర్యమైన సంప్రదాయం సంస్కృతి ఉన్నాయని తెలిపారు. శక్తి స్వరూపులైన పోచమ్మ, మహంకాలమ్మ, మారెమ్మ, తల్లుల ఆశీర్వాదంతో జవహర్ నగర్ ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరుకున్నామన్నారు. దైవభక్తి మానసిక ప్రశాంతతకు నిలయమని అది ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సంస్కృతి సంప్రదాయాలకు న్యాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మేక లలిత యాదవ్, సతీష్, మహేష్, ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### నెమలి అనిల్ కుమార్



**నాచారం, జులై 20 ( నినాదం):** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది. కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి, సలహాదారు శ్రీపాద సర్వేశ్వర్రావు, గ్రీన్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు నెమలి సత్తయ్య, గోవర్ధన్ రెడ్డి, మోసిన్, అల్తాఫ్, అశోక్, వరుణ్ రెడ్డి, మోటె సురేష్, విజయ్ గౌడ్, హనుమంత్, పాపి రెడ్డి, జహంగీర్, మధు రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ సలహాదారు సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్, సాయి, రఘు, హరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు



**జిన్నారం, జులై 20 (నినాదం):** ఆషాడమాసం బోనాల సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి శివారు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాల తో బోనాల సంబరాలు నిర్వహించారు. మట్టి కుండలొ అమ్మ వారికి నైవేద్యం తీసుకొని దప్పు చప్పుడ్లు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్ రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసం వచ్చిందంటే చాలు తెలంగాణలోని పల్లెలు, గ్రామాల్లో బోనాల ఉత్సవాలు జరుపుకునే తీరు వర్ణించలేమని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేసి చరిత్రను కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషాధారణ ఆకట్టుకుంది. ఈ బోనాల ఉత్సవాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మహంకాళి అమ్మవారికి..

## సారె సమర్పణ



**జవహర్‌నగర్, జులై 20 (నినాదం):** జవహర్‌నగర్, ఆషాడ బోనాల పండుగ సందర్భంగా జవహర్నగర్ మున్సిపల్ కార్పొరేషన్లోని శ్రీమహంకాళి అమ్మవారికి పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సారె సమర్పించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రేగొండ ముకుందం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బాలాజీనగర్లోని శ్రీశివ భక్త మార్కండేయస్వామి ఆలయం నుంచి డప్పు చప్పుళ్లతో పద్మశాలి కులస్తులు అందరు మహంకాళి ఆలయం వరకు భారీ ఉరేగింపుగా బయలుదేరి వెళ్లారు. గుడి చుట్టు ప్రదక్షణలు చేసి సంఘం ప్రతినిధుల చేతులమీదుగా అమ్మవారికి సారె(భక్తి కానుకలు) సమర్పించారు. పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్, చీర, పూలు, పలురకాల పద్దుతో సారెను సమర్పించారు. ఈసందర్భంగా అధ్యక్షులు పాము బుచ్చయ్య మాట్లాడుతూ... బోనాల జాతరను పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి యేటా అమ్మవారికి సారె సమర్పించడం జరుగుతుందన్నారు. తాను అధ్యక్షులుగా ఉన్న సమయంలో కమిటీ సభ్యులు, కులస్తులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రేగోటి సురేష్, ఉపాధ్యక్షులు సుంచు సిద్దిరాములు, పాము భాస్కర్, ఎస్ మార్కండేయ, కోశాధికారి శివరాములు, సహాయ కోశాధికారి కందకట్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు వీరబత్తిని నర్సింహులు, కోమటిశాలి కృష్ణ, ఆర్గనైజర్ చిరుమల్ల నర్సింహులు, ప్రచార సహాయ కార్యదర్శి బొమ్మ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, వంగ బాలాజీ, జయరాజ్, సత్యనారాయణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా బోనాల ఉత్సవాలు



**అల్వాల్, జులై 20 (నినాదం):** తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయాల పత్రిక తెలంగాణ ఆత్మ గౌరవ ప్రత్యేక బోనాల పండుగ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పండుగకు చాలా విశిష్ట ఉందని ప్రతి ఒక్కరు చెప్పుకుంటారు. ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో చిన్నలు పెద్దలు డాన్సులు చేస్తూ అత్యంత వైభవగా నిర్వహిస్తారు. రాంనగర్. భారతి నగర్ కాలనీలలో సాయి సూర్యగోవిందా సదన్ అపార్ట్మెంట్ వాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. అపార్ట్మెంట్ నుండి ఓల్డ్ అల్వాల్ అమ్మవారి గుడి వరకు తొట్టెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమము లో అపార్ట్మెంట్ వాసులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో ముదిరాజ్‌లకు అన్యాయం

### ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి

### స్థానిక ఎన్నికల్లో అధికసంఖ్యలో ముదిరాజ్‌లను గెలిపించుకోవాలి

### జగన్మోహన్ ముదిరాజ్



**కొడంగల్, జులై 20 (నినాదం):** ఉద్యోగ, రాజకీయాల్లో ఏళ్ళతరబడి ముదిరాజ్ లకు అన్యాయం జరుగుతూనే ఉందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు జగన్మోహన్ ముదిరాజ్ అన్నారు.బిసి ఉపకులాల జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లను ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారనీ, రాజకీయ కీలకమైన పదవులలో ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పించడం లేదని,ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ,మంత్రవర్గం వంటి కీలక పదవుల్లో ఏఒక్క అధికార ప్రభుత్వం కూడా న్యాయం చేయలేకపోయిందనీ ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా ముదిరాజ్ లు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా అధికసంఖ్యలో ముదిరాజ్ లు పోటీ చేయాలని, పోటీ చేసిన ముదిరాజ్ ల గెలుపు కోసం పార్టీలను పక్కనబెట్టి ముదిరాజ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటితే ముున్ముందు జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజ్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఉపయోగపడుతుందనీ అన్నారు.రాబోయేది బీసీ ల రాజ్యమేనని, బిసి ల రాజ్యాధికారం కోసం కృషి చేయాలని, బిసి రాజ్యం వస్తే, ముదిరాజ్ లకు పాలించే అవకాశం దక్కుతుందనీ అన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ లను బిసి డి నుంచి ఏ కి మార్చుతామని మెనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్నా, ముదిరాజ్ ల ప్రస్తావన తీసుకురావడం లేదని, ముదిరాజ్ లంతా ఏకమై తాడోపేడో తేల్చుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.. ఆగష్టు 3 వ తేదీ న కోడంగల్ లో నిర్వహించే ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ముదిరాజ్ లు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య, ఆయా మండలాల అధ్యక్షులు బి.వెంకటయ్య, హన్మంతు, సంఘం నాయకులు మడిగె శ్రీనివాస్, మెరుగు వెంకటయ్య, జగతి అశోక్,బాల్ రాజ్, బొంబాయి రాములు, నర్సప్ప సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు


# అస్సాంలో బుల్డోజర్ చర్యలను తక్షణమే ఆపాలి

### టీఎస్ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీమ్



**కొడంగల్, జులై 20 (నినాదం):** అస్సాంలో పేద మరియు మైనారిటీ వర్గాలపై ప్రభుత్వం చేస్తున్న అక్రమ బుల్డోజర్ చర్యలను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీమ్ తీవ్రంగా ఖండించారు. సరైన ఆధారాలు లేకుండా పేదల ఇళ్లను కూల్చడం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వం అస్సాంలో రాక్షస ధోరణితో వ్యవహరిస్తోందని అన్నారు. పేదలు, అణగారిన వర్గాల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చడం అన్యాయమూ, అమానవీయమూ అని ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలి," అని డిమాండ్ చేశారు. 2014 తర్వాత బీజేపీ ప్రభుత్వ పాలన మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్న మత రాజకీయాలతో నిండిపోయినదని ఆయన విమర్శించారు.అస్సాంలో 1080 మందికి పైగా పేద, మైనారిటీ కుటుంబాల ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చారని, నిరసన తెలిపిన ప్రజలపై లాఠీచార్జ్, కాల్పులకు పాల్పడటం హేయమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇటువంటి మతోన్మాద చర్యలను భారత దేశ ప్రజలు ఏకతాటిపై వచ్చి ఖండించాలి," అని పిలుపునిచ్చారు. "దేశంలోని మైనారిటీలపై, రైతులపై, కార్మికులపై, వామపక్ష కార్యకర్తలపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం దాడులు కొనసాగిస్తోందన్నారు. ఈ దుష్ట పాలనను అంతమొందించే వరకు మా పోరాటం ఆగదు," అన్నారు. కేంద్ర ప్రభుత్వం, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు తక్షణమే మద్దతుగా నిలవాలని, కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించాలని, ప్రతి కుటుంబానికి న్యాయమైన నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, జులై 20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పలు డివిజన్, కాలనీలలో ఘనంగా జరిగిన ఆషాడ మాస బోనాల వేడుకలకు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య శివసత్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**అల్వాల్, జులై 20 (నినాదం):** మల్కాజిగిరి లో బోనాల పండుగను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిలబడి బోనాలు సమర్పించేందుకు ఆలయాలను తరలివచ్చారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం వద్ద భక్తుల రద్దీ భారీగా కనిపించింది. సఫిల్ గూడ కట్ట మైసమ్మ దేవాలయం, మూడు గుళ్ళ దేవాలయాల లోనూ భక్తులు పోటెత్తారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాల పరిసరాలు భక్తి పాటలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు



కార్పొరేటర్ సునీత రాము యాదవ్, టీఆర్ఎస్ నాయకులు జగదీష్ గౌడ్, తదితరులు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు

**అల్వాల్, జులై 20 (నినాదం):** బోనాల పండుగ సందర్భంగా పలు అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాలి అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముత్యం రెడ్డి నగర్ లో అమ్మవారికి ప్రతి పూజలు నిర్వహించి ఓడిబియ్యం సమర్పించారు. ఓల్డ్ ఆల్వాల్ లోని అర్చన బస్తి గల నల్ల పోచమ్మ దేవాలయం కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డిప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా బోనాలు ఎత్తుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్, లింగారెడ్డి, రహమత్ ఖాన్, సాజిత్, భక్తులు పాల్గొన్నారు.



## విజన్ వికసిత్ భారత్ 2047
# సెమినార్‌కు హాజరైన జమ్మికుంట వాసి

**జమ్మికుంట, జూలై 20 (నినాదం):**
హైదరాబాద్ లో నిర్వహించిన విజన్ వికసిత్ భారత్ 2047 ఉమెన్ ఎంపవర్మెంట్ ఏంట్రా ప్రెన్యూర్ స్టేట్ సెమినార్ కి జమ్మికుంట కి చెందిన అబేదా భాను ఎంపికై సెమినార్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి. కే శ్రీదేవి ఐ. ఏ. ఎస్, సెస్ డైరెక్టర్ ప్రొపెసర్. ఇ. రేవతీ, రిజిస్ట్రార్స్ సి యు ఎ పి ప్రొపెసర్. షీలా రెడ్డి, ఐ ఎఫ్ ఎచ్ సి ప్రో.విజయలక్ష్మి , సెర్ప్ సీఈఓ జెడ్ ఎమ్ అనంత కిషోర్ హాజరయ్యారు.. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ ఆధ్వర్యంలో జూలై18,19న నిర్వహించిన సెమినార్ కి జిల్లా నుంచి అబేదా భాను ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అబేదా భాను మాట్లాడుతూ స్త్రీనిది, సెర్ప్ లోను ద్వారా టైలర్ షాపు ఏర్పాటు చేసి 20 మంది మహిళలకు ఉపాధి చూపిన విధానం పై, కరోనా సమయం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా మాస్క్ లు అందించిన అంశాలు వివరించారు. ఇప్పటివరకు టైలరింగ్ లో సుమారు 1200 మందికి ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఆర్థిక



చేయూతను అందించినట్లయితే హుజురాబాద్ నియోజకవర్గం లో స్వయం ఉపాధి పొందడం కోసం 100 మహిళలకు ఉపాధిని కల్పించడమే ధ్యేయంగా అన్ని అంగులతో కూడిన ఒక పెద్ద బోటిక్ షాప్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అందించడానికి సిద్ధంగా ఉన్నానని అబేదా భాను సెమినార్ లో అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వివిధ జిల్లాల నుండి వృత్తి పరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ ఏంట్రాప్రెన్యూర్ హాజరయ్యారు.

# శ్రీ మాత ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**మూడు కిలోల కణితి తొలగించిన డాక్టర్లు**



**జమ్మికుంట, జూలై 21 (నినాదం) :**
హుజురాబాద్ శ్రీ మాత ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి మూడు కిలోల కణితి ని తొలగించి మహిళ ప్రాణాలను కాపాడి న డాక్టర్ కార్తీక్ రెడ్డి డాక్టర్ పి కవిత. ఈ సందర్భంగా ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ పాపిరెడ్డి మాట్లాడుతూ, కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఒక మహిళకు తన కడుపులో సుమారు మూడు కిలోల కనితి ఉండగా దానిని తొలగించడానికి ఎన్నో ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగినప్పటికీ నయం కాకపోవడంతో హుజురాబాద్ పట్టణంలోని శ్రీమాత నర్సింగ్ హోమ్ లో సంప్రదించగా ఆమె కడుపులో కనితి ఉందని గ్రహించిన డాక్టర్లు ఆమెకు మెరుగైన శాస్త్ర చికిత్స చేసి కనితిని తొలగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని హుజురాబాద్ హాస్పిటల్ లో ఆమెకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించి కనితిని తొలగించడం జరిగిందని తెలిపారు. తమకు మెరుగైన వైద్యం అందించి సమస్యను పరిష్కరించిన శ్రీమాత నర్సింగ్ హోమ్ డాక్టర్ల బృందానికి మహిళ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ పాపిరెడ్డి మాట్లాడుతూ, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో శ్రీమాత నర్సింగ్ హోమ్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో శ్రీమాత నర్సింగ్ హోమ్ లో అనుభవం గల డాక్టర్లచే అందించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ మహిళ నేత ఆకినపల్లి శిరీష**



**జమ్మికుంట, జూలై 21 (నినాదం):**
హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో నేడు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఉద్యోగాలు సాధించుకొని మీ భవిష్యత్తుకు బంగారు పునాది వేసుకోవాలని టిఆర్ఎస్ మహిళా నేత ఆకినపల్లి శిరీష ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నేడు నిర్వహించే మెగా జాబ్ మేళాకు సుమారు 70 కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని 3000 ఉద్యోగాలను అందించడానికి వారు సిద్ధంగా ఉన్నారని సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం కార్పొరేట్ కంపెనీలతో మాట్లాడి మూడువేల ఉద్యోగాలు అందించే దిశగా వారిని మన నియోజకవర్గానికి ఆహ్వానించి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. పదవ తరగతి నుండి మొదలుకొని ఇంజనీరింగ్ డిప్లమా పీజీ చేసిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు హాజరై ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఇంతటి సువర్ణ అవకాశాన్ని మనకు కల్పించిన శాసనసభ్యులు కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో
# ప్రభుత్వ ఉద్యోగుల బతుకులు ఆగం

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, జులై 20(నినాదం):**
కరీంనగర్ పట్టణంలోని టిఎన్జి.ఓఎస్ భవన్‌లో తెలంగాణ వ్యవసాయ శాఖ మినిస్ట్రియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మినిస్ట్రియల్ ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీహరి , సెక్రటరీ అరుణ్‌కుమార్ , టిఎన్జిఓఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి , సెక్రటరీ సంగం లక్ష్మణ్ రావు, టాంసా జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, సెక్రటరీ లవ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వీరోచితంగా పోరాడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లోపల ప్రభుత్వ ఉద్యోగుల బతుకులు ఆగమైనాయని అన్నారు గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరిట 33 జిల్లాలుగా విభజన చేసి ఆర్డర్ టు సర్వ్ పేరిట అర్ధరాత్రి ఆర్డర్లు ఇస్తే వాట్సాప్ లో ఆర్డర్లు తీసుకొని జిల్లాలను ప్రారంభించడం జరిగిందన్నారు కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు కానీ క్యాడర్ స్ట్రెంత్ పెంచలేదని ఆ శాస్త్రీయంగా జోన్లు విభజన చేసి స్థానికతను పరిగణలోకి తీసుకోకుండా ఉద్యోగులను వివిధ ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేసి వారి భవిష్యత్తును ఆగం చేశారని ఉద్యోగులను అవినీతిపరులుగా చిత్రీకరించారని ఉద్యోగులపై భౌతిక దాడులకు ప్రేరేపించారని ప్రభుత్వ ఆఫీసులో పెట్రోల్ దాడులు అదేవిధంగా తాళ్లు గట్టుకొని పనిచేయవలసిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత మొదటి తారీకు నే జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి మంత్రి వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూనే అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కనిపించడం అదేవిధంగా వివిధ డిపార్ట్మెంట్లో అనగా ఎకనామిక్ స్టాటిస్టికల్ డిపార్ట్మెంట్లో , ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో కేడర్ స్ట్రెంత్ పెంచడం జరిగిందని వివిధ డిపార్ట్మెంట్లో కూడా క్యాడర్స్ స్ట్రెంత్ పెంచి ఉద్యోగుల్లో పని భారం తగ్గించి పరిపాలన సౌలభ్యం కోసం కృషి చేస్తుందని త్వరలోనే ఉద్యోగుల పెండింగ్ బకాయిలు పిఆర్సి హెల్త్ కార్డ్స్ సరి అయిన నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగులు వేరు కాదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసేది ప్రభుత్వ ఉద్యోగులని అలాంటి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీల పేరిట కాలయాపన చేయకుండా సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖలో ఉన్న , విభాగ సమస్యలు, ఉద్యోగుల సమస్యలు, సంఘానికి సంబంధించిన వివిధ అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అధికారులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌లకు
# ఉద్యోగ భద్రత కల్పించాలి

**పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**
**ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం నాయకులు పార్నందుల మహేందర్**



**భీమదేవరపల్లి జూలై 20 (నినాదం న్యూస్):**
ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యుపిఎ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను నేటి ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకుడు పార్నందుల మహేందర్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మీడియాతో మాట్లాడుతూ,ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా పనిచేస్తున్న క్షేత్ర సహాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్ టి ఈ ద్వారా పని సమయాన్ని గణించి, పనికి తగిన వేతనాన్ని ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలి అని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నాటి యూపీఏ ప్రభుత్వంలో తీసుకువచ్చింది. గత రెండు దఫాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం కొద్దిరోజులు ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుండి పక్కన పెట్టి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసింది. నాడు ఫీల్డ్ అసిస్టెంట్లు ధర్నాలు చేసిన నిరసన తెలిపిన కేసిఆర్ ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించకుండా నియంతల వ్యవహరించాడని అన్నారు. రేవంత్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చేసి,వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినప్పటికీ మమ్మల్ని పట్టించుకోవడం లేదు కాగా గత నాలుగు నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణ భారం అవుతుంది అని ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చి జీతాలు సకాలంలో ఇవ్వగలరని ఫీల్డ్ అసిస్టెంట్ల తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ సంస్కృతికి
# ప్రతీక బోనాలు



**కరీంనగర్, జులై 20(నినాదం):**
తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదా యాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ బోనాలు సంబంధించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా పూజా తంతు జరిపిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లా ప్రజలందరికీ బోనాల పండుగ శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బోనాలు ఆత్మ గౌరవానికి, ఐక్యతకు, సమిష్టికి, ఘనమైన చరిత్రకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఇంటిలోనూ బోనాల సంబరాలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ జీవన విధానం ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. జిల్లా ప్రజలందరి పైనా అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**కరీంనగర్, జులై 20(నినాదం):**
అంధత్వము నిర్మూలించే బృహత్తర కార్యక్రమం లో భాగంగా గోదావరిఖని పరిసర ప్రాంత ప్రజలకు ఆర్థికంగా వెనుకబడిన వారికోసం ఉచిత క్యాంపు నిర్వహింపచేసి కంటి చూపు లోపించి బాధపడుతున్న 30 మంది బీదవారికి ఆధునిక పరికరాలు, అనుభవం ఉన్న డాక్టర్ డా మైమునా మన లయన్స్ రేకుర్తి కంటి దావఖానా యందు ఉచిత క్యాటరక్ట్ సర్జరీ గావించి, ఉచిత రవాణా, మందుల, అద్దాలు, భోజన సదుపాయాలు సమకూర్చి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వారిని తిరిగి వార్ల ఊరికి పంపించడం జరిగింది.

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి**
**కార్తికేయ ఆసుపత్రి డాక్టర్లు ముక్క మౌనిక శరత్ బాబు**



**జమ్మికుంట, జూలై 21 (నినాదం):**
ప్రాణాంతక వ్యాధులు విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని, క్యాన్సర్ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారణ చేయవచ్చునని జమ్మికుంట కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు, ముక్కా మౌనికలు ఒక ప్రకటనలో తెలిపారు. జన వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండలంలోని మాచనపల్లి గ్రామంలో జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ చైతన్యవంతమైన మహిళ తలుచుకుంటే ఆహారమే ఔషధమని, వంటిల్లే వైద్యాలయం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ కోఆర్డినేటర్లు స్వాతి, ఆసియా, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ సాంబయ్య, శ్రీనాథ్ , అలేఖ్య, శృతి, మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతిరెడ్డి, బొలవెన ఎర్రయ్య గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**మెరిట్ విద్యార్థులకు అవోపా అవార్డులు**
**ప్రతిభను ప్రోత్సహించడమే ఆవోపా లక్ష్యం**
**ఆవోపా మండల అధ్యక్షుడు ఆకినపల్లి శ్రీనివాస్**





**జమ్మికుంట, జూలై 21 (నినాదం) :**
ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి ప్రతిభా పురస్కారాలను అందించడమే ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ (ఆవోపా) ముఖ్య ఉద్దేశమని ఆవోపా జమ్మికుంట మండల అధ్యక్షుడు అకినపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆవోపా జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని గీతా మందిర్ కళ్యాణ మండపంలో ఆవోపా మెరిట్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్స్ ను ఆదివారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జోనల్ జనరల్ సెక్రెటరీ అయిత ఈశ్వర్ ప్రసాద్ ప్రధాన వక్త అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అవోపా ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ అవార్డులు కులమతాలకు అతీతంగా కష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి ప్రతిభా పురస్కారం అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందించి వారిని ప్రోత్సహించడమే మా లక్ష్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించడం జరిగిందని దీనితో వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి మరింత ఉత్సాహంతో ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తారని వారు తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని మీ తల్లిదండ్రులు కన్న కలలను మీరు నిజం చేయాలని చదువు కుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలిపారు. భవిష్యత్తులో బాగుపడాలంటే చదువు ఒకటే మార్గమని మన లక్ష్యాన్ని చేరుకోవాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని వారికి సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ఇష్టాలను గుర్తించి వారు ఏ రంగం లోనైతే రాణిస్తారో ఆ రంగంలో వారిని ప్రోత్సహించాలని అప్పుడే వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు. అనంతరం పదవ తరగతి నుండి మొదలుకొని ఇంటర్ ,ఇంజనీరింగ్ మెడికల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు.

## డీఎస్పీ మహేష్ బాబు ఆత్మ శైవక్యం చెందాలి

**-మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే**



**జమ్మికుంట, జూలై 21 (నినాదం) :**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న డి.ఎస్.పి మహేష్ బాబు రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం మహేష్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి. హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త డిఎస్పి మహేష్ గుండెపోటుతో రెండు రోజులు క్రితం మృతిచెందగా ఆదివారం కరీంనగర్ లోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎస్పీ మహేష్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా ప్రార్థిస్తూ ఆ కుటుంబానికి అండగా ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## అంబరాన్ని అంటిన అల్ఫోర్స్ సంస్కృతి వేడుకలు



**కరీంనగర్, జులై 20(నినాదం):**
సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థు లకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని వారికి తరగతి గదిలో ఎదురయ్యే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో సంస్కృతి పేరుతో నిర్వహింపబడిన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలల సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు వినోదం చాలా అవసరమని వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు విజయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయ పడ్డారు. పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కనీస అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం ప్రదర్శించి పాల్గొని ఉపశమనం పొందాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షించిన వారవుతామని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అల్ఫోర్స్ విద్యాసంస్థలకే సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.
1991 లో ప్రారంభమైన అల్ఫోర్స్ విద్యాసంస్థలు నేటికీ తరగని ఉత్సాహంతో విద్యార్థులకు రెట్టింపైన నాణ్యతతో విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిందని వేస్తున్నదని తెలియజేశారు. ఇటీవల కాలంలో పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో ఐఐఐటీలలో, ఎయిమ్స్ లో సీట్లు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అడ్డుకుంటున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, జులై 20(నినాదం):**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోజుకో మాట మాట్లాడుతూ, ప్రజలను ఆందోళన గురి చేస్తున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను మానసికంగా ఇబ్బందులకు గురిచేసి. తెలంగాణ ఉద్యమాలను. మేధవులను దూరం పెట్టి తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నుండి బడా వ్యాపారులకు వంతస్తు పలుకుతూ. పది సంవత్సరాల కేంద్ర పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని. బిఆర్ఎస్ పార్టీ పైన కోపంతోటే,రాష్ట్రంలో బిజెపి ఎంపీలు గెలిచారని బిజెపి పైన తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి ప్రేమ. అభిప్రాయాలు లేవని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్వాగతం పలుకుతుందని. బీసీ రిజర్వేషన్లకు పార్టీ అనుకూలంగా ఉంటుందని. అలాగే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికల్లో అవసరాన్ని బట్టి పోటీ చేస్తామని. స్థానిక ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో కోరుతున్నామని. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు అసలైన నిరు పేద ప్రజలు అందరికీ అందేలాగా అధికారుల అందరికి ఆదేశాలు ఇవ్వాలన్నారు.

# టెట్రా హెడ్రాన్ స్కూల్స్‌లో హెల్త్ చెకప్ క్యాంప్ సక్సెస్



**జమ్మికుంట, జూలై 21 (నినాదం):**
హుజూరాబాద్ పట్టణంలోని టెట్రా హెడ్రాన్ స్కూల్స్ లో ఆదివారం విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ విజయవంతమైందని ఆసుపత్రి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపు లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించామని టెట్రా హెడ్రాన్ స్కూల్స్ చైర్మన్ ముచ్చ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గాథం రవివర్మ ఏం.డి. పెడియాట్రిక్స్ పిల్లలను పరీక్షించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు. అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా డాక్టర్ ని సంప్రదించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసారు. తదనంతరం టెట్రా హెడ్రాన్ స్కూల్స్ చైర్మన్ ముచ్చ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుంది అని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలియజేశారు. తదనంతరం హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎల్కా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని విద్యాసంస్థల్లో నిర్వహించి చిన్నపిల్లలకి తెలియకుండా వచ్చేటువంటి కంటి చూపు సమస్యలు, పోషకాహార లోపం ఇతర వైద్య సమస్యలు గుర్తించి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ముందుకు వెళు తున్నాము అని వివరించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని స్కూల్ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ హుజురాబాద్ నిర్వాహకులు ఎల్కా దేవేందర్ రెడ్డి, ఎడవెల్లి విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మహాలక్ష్మి ఐ కేర్ సిబ్బంది ఏం. కేసరి నందన్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
21 జులై 2025
www.ninadam.co.in

## గోరింటాకు సంబరాలు



**మహాదేవపూర్ జులై 20, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘం లో వాసవి నగర్ మహిళలు గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున మహిళలు గోరింటాకును అలంకరించుకొని పండగ వాతావరణాన్ని సృష్టించారు. అమ్మవారికి పూజలు నిర్వహించి ఆషాడ మాస గోరింటాకు సంబురాలను చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నగర మహిళలు పోల్సాని సునీత, సిరిపురం రేఖ, కలికోటవనజ, కనక లక్ష్మి, చిటికేసి సవిత, సునీత,పావని,, శారద, పద్మ, అనిత, స్రవంతితో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్‌కు..
# జాతీయస్థాయి అవార్డు

**భానుచందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న క్రాంతి కుమార్**

**కరాటేకు మరింత వన్నె తేవాలి**

**సినీనటుడు భానుచందర్**

**కోదాడ/అనంతగిరి,జూలై 20 (నినాదం):** కరాటే విద్య కు మరింత వన్నె తేవాలని సినీ నటుడు కరాటే కింగ్ భానుచందర్ అన్నారు. ఆదివారం విజయవాడలో వైఎంకె అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే మాస్టర్స్ ఎంపిక పోటీల్లో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ క్రాంతి కుమార్ కు జాతీయస్థాయి మాస్టర్ అవార్డును అందజేశారు. కరాటే క్రీడను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. కాగా తెలంగాణ ఆంధ్ర ఒరిస్సా కర్ణాటక నాలుగు రాష్ట్రాల నుండి 400 మంది మాస్టర్లు పాల్గొన్నట్లు క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ... కోదాడ ప్రాంతంలో కరాటే అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. క్రాంతి కుమార్ కు జాతీయస్థాయి అవార్డు వరించడం పట్ల పలువురు కరాటే మాస్టర్లు విద్యార్థులు పాఠశాలల కరస్పాండెంట్లు అభినందించారు.



## సీనియర్ నాయకులు పార్టీ వీడడానికి సిద్ధం



**కమలాపూర్, జులై 20 (నినాదం):** జిల్లా బిజెపి నాయకులు పట్టించుకోవడం లేదని పలువురు సీనియర్ బిజెపి కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని అవసరమైతే పార్టీ విడడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి సీనియర్ నాయకులు బి జె వై ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల సీతారాంరెడ్డి అన్నారు.ఆదివారం సీతారాం రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో గత 25 సంవత్సరాల నుండి కార్యకర్తగా ఉంటు బి జెవైఎం మండల అధ్యక్షునిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా బిజెపిలో కొనసాగుతున్నానన్నారు. జిల్లా నాయకులు కమలాపూర్ మండల సీనియర్ నాయకులను కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఎలాంటి కార్యక్రమాలకైనా సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. బిజెపి లో ఇలాంటి సమన్వయ లోపాలు జరుగుతున్నాయని జిల్లా నాయకులకు విన్నవించుకున్న స్పందించడం లేదన్నారు. పరిస్థితులు ఇలానే కొనసాగితే చాలా మంది సీనియర్ కార్యకర్తలు పార్టీ వీడక తప్పదని అన్నారు. బిజెపిలో అంతర్గత లోపాలను మండల నాయకులు జిల్లా నాయకులు సరి చేసుకోకపోతే రానున్న రోజుల్లో పార్టీకి నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా నాయకులు అంతర్గత విభేదాలను మరిచి సమన్వయంతో అందరినీ కలుపుకొని ముందుకు సాగుతేనే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

## కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా జన్ను రమేష్



**కమలాపూర్, జులై 20 (నినాదర్) :** కమలాపూర్ స్వయంకృషి భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మిక సంఘం నూతన అధ్యక్షులు గా జన్ను రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సెంట్రింగ్ కార్మికులు సంఘము నూతన కమిటీ అధ్యక్షులు జన్ను రమేష్, గౌరవ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్,శనిగరం అననందం,ఉపాధ్యక్షులు శనిగరం రాజేందర్, మాట్ల రాజు,ప్రధానకార్యదర్శి మాట్ల సాగర్, కోశాధికారి మాట్ల పున్నం చందర్,కార్యదర్శి మాట్ల ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పుల్ల అశోక్, శనిగరం మహేందర్, కొయ్యడ రాములు, తులసి ప్రకాష్, శనిగరం రాజేందర్,మాట్ల కిషోర్, గోల్కొండ సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**23 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**



**హుజూర్‌నగర్, జూలై 20(నినాదం):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.23 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఆటపాటలతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి, జూలై 20 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డ్ హైటెక్ కాలనీలో ఐదవ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు తూడి బాస్కర్ రెడ్డి , ప్రదాన కార్యదర్శి పిన్నింటి శ్రీనివాస రావులు తెలిపారు. నూతన కాలని అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ క్యాతం సతీష్ కుమార్, ప్రదాన కార్యదర్శి బొమ్మకంటి పవన్ కుమార్ గెలుపొందారని తెలిపారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా సామల లక్ష్మా రెడ్డి, సాదు సదానందం, ముఖ్య సలహా దారుడిగా రత్నం రోషిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పైతారి మహేష్,పంచనేని రామారావు, కార్యదర్శిగా చల్ల రవీందర్ రెడ్డి, గోపతి రాజు, రాగుల కనకయ్య,సట్ల సరేష్, కోశాదికారిగా పసునూటి సుమన్, గండు శ్రీదర్ ,సహాయ కార్యదర్శిగా గొల్ల శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్,కోడారి రవి, సలహాదారుడిగా అంగిడి సతీష్ ,సల్ల సంపత్, సోషల్ మీడియా ఇంచార్జ్ గా నిమ్మతి జితేందర్, కర్రే రాజు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాద్యతలు అప్పగించినందుకు కాలని వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలని అభివృద్ధి కోసం మరింత కృషి చేయవలసిన అవసరం ఉందని, పాత కమిటీ సభ్యుల, కాలనీ పెద్దల సలహాలు సూచనలు తీసుకోని ఏకాభిప్రాయం మేరకు కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వారు ఈ సందర్బంగా తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**చింతపల్లి,జూలై 20 (నినాదం):** మండలంలోని నసర్లపల్లి గ్రామ సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టివేసినట్లు ఎస్సై ఎం రామ్మూర్తి తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఇంటి స్థలాల్లోనే ఇండ్లు నిర్మించుకునేందుకు..
# ప్రభుత్వం అవకాశం కల్పించాలి

**సిపిఐ బంటు**

**మిర్యాలగూడ, జూలై 20 (నినాదం) :** ఇందిరమ్మ ఇంట్లో నిర్మించుకునే వారికి ఇంటి స్థలాలలోనే ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ప్రతిపాదించిన ఇంటి స్థలంలో ఇండ్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వ అధికారులు చెప్పటం జరుగుతుంది ఇండ్లు శాంక్షన్ అయిన వారిలో చాలామందికి ఇంటి స్థలం తక్కువ ఉండటం వలన నిర్మాణం చేయలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినప్పుడు వారికున్న స్థలాల్లోలని ఇల్లు నిర్మాణం కొరకు పర్మిషన్ ఇచ్చారని ఆయన తెలిపారు. అదేవిధంగా నాగార్జునసాగర్ లో 565 అడుగులు నీరు వచ్చినాయి కాబట్టి వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయాలని వారన్నారు ఎడమ కాలువకు అక్కడక్కడ లైనింగ్ పనులు చేస్తున్నారు కాబట్టి పనులను వెంటనే పూర్తి చేసి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారన్నారు ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లు అంజన్న పెళ్లి రామలింగం జిల్లా యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దాసర్ల దుర్గమ్మ ఎర్రబోతు పద్మ డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి వల్లంపట్ల వెంకన్న మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డా నారాయణ రావు సేవలు మరువలేనిది



**కోదాడ/అనంతగిరి, జూలై 20 (నినాదం):** ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, చిలుకూరు మండల ప్రథమ, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు సేవలు మరువలేనివని, వారి ఆశ సాధనకై నిరంతరం కృషి చేస్తామని అనంతగిరి మండల సిపిఐ పార్టీ సభ్యులు అన్నారు. ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలో నారాయణరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభకు మండల కార్యదర్శి ఎరసాని రవి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి మండల యువజన అధ్యక్షుడు డేగ వీరన్న, స్థానిక మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగభద్రం, మండల రైతు సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి లాల్ సాహెబ్ ,శాంతినగర్ గ్రామ శాఖ కార్యదర్శి వీరబాబు, అనంతగిరి కార్యదర్శి మైబు, మండల కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అనంతగిరి గ్రామ పెద్దలు పాల్గొని నారాయణరావు గారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నారాయణరావు నాటి తెలంగాణ సాయుధ పోరాటాల నుండి ఈనాటి వరకు నిరాడంబరంగా కమ్యూనిస్టు కార్యకర్తగా అనేక పదవులు అనుభవించినప్పటికీ చివరి కంఠ ఎర్రజెండాని విడవకుండా ఎర్రజెండా కోసం ఆశువులు భాషనాడని గుర్తు చేశారు. జైలు జీవితాలు గడిపినాడని అజ్ఞాతవాసం గడిపాడని నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శంగా నిలబడ్డారని కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శంగా తీసుకోవాలని ఎర్రజెండా ఆశయ సాధన కోసం చివరి వరకు పోరాటాలు చేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి, జూలై 20 ( నినాదం):** హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆగస్టు మూడో తేదీన జరగనున్న ఆర్యవైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి ఆదివారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సముద్రాల నగేష్,ఆర్యవైశ్య సంఘ సోదరులు దాచేపల్లి మధు,వంగాల రమేష్,ఆగిరి రవీందర్, వీరమల్ల యాదయ్య, ఆకుతోట జంగయ్య, కొమిరిశెట్టి సురేష్ , కుంచకూరి రాము, తెరెటుపల్లి కిషోర్, బచ్చు సురేష్,ఉప్పల సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి బోనాల వేడుకలు

**బోనం చెల్లించి మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**కుత్బుల్లాపూర్, జూలై 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్‌లో బోనాల పండుగ వేడుకలను స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు ఈ నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన సందర్భంగా, అధ్యక్షులు శ్రీ ఈ. నాగేష్ గారు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.సాంప్రదాయ వేషధారణలతో నిర్వహించిన ఊరేగింపు ఎంతో ఆకట్టుకుంది. అమ్మవారికి బోనాలు అర్పిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారి చెల్లించుకొని తమ కుటుంబ సభ్యులందరూ పిల్లాపాపలతో సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకొని బోనం సమర్పించారు. ఈ వేడుకల సందర్భంగా నృత్య, సంగీత ప్రదర్శనలు చేపట్టడంతో పండుకు మరింత ఆదరణ సంతరించుకున్నది.



## బోనాలు మన సంస్కృతికి ప్రతీక

**మహేశ్వరం, జూలై 20 (నినాదం):** బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీ కగా నిలుస్తాయని సంతోష్ నగర్ మాదన్నపేట్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ అన్నారు. ఆదివారం యాకూత్ పురా నియోజకవర్గం కుర్మాగూడ డివిజన్ మాదన్నపేట్ జిహెచ్ఎంసి వాడ కార్యాలయం వద్ద బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయానికి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయన కుటుంబ సమేతంగా కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రావణమాస బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించామని, మన సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా సీఎం రేవంత్ రెడ్డి బోనాల పండుగను అధికారికంగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. బోనాలను నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని, బోనాల తొట్టెల ఊరేగింపును ఘనంగా నిర్వహించామని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో సందాపట్ల గీత గోవింద్ సాగర్, లావణ్య భారత్ సాయి దర్శిని, మౌనిక భాగత్ అశ్విని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న నార్ల సురేష్



**అల్వాల్, జూలై 20 (నినాదం):** ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నార్ల సురేష్ సేవా సంస్థ అధ్యక్షుడు నార్ల సురేష్ మచ్చ బొల్లారంలోని అమ్మవారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. నర్ల సురేష్ మాట్లాడుతూ అమ్మ బైలెల్లినాదో అంటూ అమ్మవారికిఆడపడుచుల బోనాల సమర్పిస్తారు. బోనాల ఉత్సవం తెలంగాణ ఆడపడుచుల అద్దం పడుతుందని ఆషాడ మాసం అంటే అమ్మవారికి అత్యంత ప్రీతికరం మాసమని అన్నారు.భక్తులు తెచ్చే నైవేద్యం స్వీకరించి భక్తులకు ఏ అనారోగ్యం సమస్యలు రాకుండా అండగా ఉంటూ సుఖ సంతోషాలను కలగ చేస్తుందని నార్ల సురేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జితేందర్, జయన్న యాదవ్, భాస్కర్ యాదవ్, శేఖర్, ధనరాజ్ ,అశోక్, బి.ఆర్.ఎస్ నాయకులు

## దిశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 20 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 17 వ వార్డు పాత బజార్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు హోటల్ మోహన్ యాదవ్ తల్లి పద్మ దిశ దిన కార్యక్రమానికి మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, చంద్ర శేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, సుధాకర్ రెడ్డి, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, మంద రాము, అనుపాటి రాము, వీర సాగర్, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడమాస బోనాల వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేతలు



**కుత్బుల్లాపూర్, జూలై 20 (నినాదం):** ఆషాడమాస బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ లో జరిగిన బోనాల వేడుకలకు పలువు బిజెపి నేతలు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా ఎన్టీఆర్ నగర్ లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ఆషాడమాస బోనాల ఉత్సవాలలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని దేవత అమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, నవాబ్ భాయ్, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, చందర్ గౌడ్ మంజునాథ్,ఆలయ కమిటీ సభ్యులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేకపూజలు



**మహేశ్వరం జులై 20 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ సందర్భంగా యాకుత్ పురా నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సామ సుందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలో వివిధ డివిజన్ పరిధిలోని ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా మోహన్ నగర్ మహంకాళి ఆలయంలో కుటుంబ సభ్యులతో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బంగారు బోనం అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజించాలని కోరారు ప్రతి కుటుంబంలో అమ్మవారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని చెప్పారు ఆలయం వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుకు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి, భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హేమాచల ఆలయానికి భక్తుల తాకిడి

**మంగపేట, జూలై 20 (నినాదం) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్టాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హేమాచలానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేసిన లక్ష్మీనృసింహ స్వామి నామస్మరణతో హేమాచల క్షేత్రం మార్మోగింది.



## దేశానికి కమ్యూనిస్టులు అవసరం

**సిపిఎం సీనియర్ నాయకులు సోమయ్య**

**వనపర్తి ప్రతినిధి, జులై 20(నినాదం):** దేశానికి కమ్యూనిస్టులు అవసరమని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సోమయ్య అన్నారు. సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఆదివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా పార్టీ కార్యక్రమం-విశిష్టత అనే అంశంపై సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సోమయ్య బోధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు పూర్తి స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూనే, భూస్వామ్య రద్దు, భూస్వామ్య ఆధిపత్యాన్ని అంతం చేయడం, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. బ్రిటిష్ పాలకులు భారతదేశంలో కమ్యూనిజాన్ని తుడిచిపెట్టాలని, కమ్యూనిస్ట్ ఉద్యమ నాయకత్వంపై వరుస కుట్ర కేసులు పెషావర్ (1922),కాన్పూర్ (1924), మీరట్ (1929) నమోదు చేశారని అన్నారు. కమ్యూనిస్ట్ ఉద్యమం ఆవిర్భావం నుండి భారత రాజకీయాల్లో ప్రగతిశీల పాత్ర పోషించిందని, దాని ప్రజా పునాది, ప్రజాదరణ, బూర్జువా-భూస్వామ్య పాలనకు ప్రత్యామ్నాయ విధానాలతో, కమ్యూనిస్ట్ ఉద్యమం దేశ రాజకీయ, సామాజిక జీవితంలో ఒక ముఖ్యమైన శక్తి అని చెప్పారు. 1957లో కేరళలో ఏర్పడిన మొదటి కమ్యూనిస్ట్ మంత్రిత్వ శాఖ తరువాత పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపురలో సిపిఐ(ఎం) వామపక్ష నేతృత్వంలోని ప్రభుత్వాలు ప్రజానుకూల విధానాలను అమలు చేయడానికి కృషి చేయడం ద్వారా మార్గాన్ని చూపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్, జి.ఎస్ గోపి, మండ్ల రాజు, ఎ.లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఆర్.ఎన్ రమేష్, పరమేశ్వర చారి, వెంకటేష్, బాల్య నాయక్, ఆది, వెంకట్ రాములు, వెంకటయ్య, వేణు, మదన్, డి.కురుమయ్య, అజయ్, బొబ్బిలి నిక్సన్ పాల్గొన్నారు



## ప్రమాద బాధితుడికి పరామర్శ



**మంథని జూలై 20( నినాదం):** ప్రయాగరాజ్‌లో జరిగిన మహాకుంభా మేళాకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిర్యాల సాగర్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆదివారం మంథనిలోని సాగర్ నివాసంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత మూడు మాసాల క్రితం ప్రయాగరాజ్‌లో ప్రమాదం జరుగగా మిర్యాల సాగర్‌తో పాటు మరో ఆరుగురు గాయపడిన విషయం తెలిసిందే. అయితే రెండు మాసాల పాటు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మిర్యాల సాగర్‌ను పరామర్శించి ఆందోళన చెందవద్దని అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



**మంథని జూలై 20 (నినాదం):** మంథని మండలం బెస్తపల్లి గ్రామస్తులు, శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, దుబ్బపల్లి, ముంబై నుండి కమిటీ సభ్యులు కలిసి ఆదివారం బెస్తపల్లి గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ ద్వాదశ దినంలో పాల్గొని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, సరుకులు అందజేశారు. సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మేడి (దుకాణం) శ్రీనివాస్ గంగపుత్ర మరణం బెస్త పల్లి గ్రామానికి తీరని లోటని వారు గుర్తుకు చేసుకున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న మాస్టర్ సతీష్

**సుల్తానాబాద్, జూలై 20 (నినాదం):** నేషనల్ ఎక్సెన్స్ అవార్డును మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు మాస్టర్ జి .సతీష్ అందుకున్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మాస్టర్ సతీష్ ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ లో వైఎంకె మార్షల్ ఆర్ట్స్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ కరాటే లెజెండ్ సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ జి సతీష్ కు మాస్టర్ మదన కు మార్, మాస్టర్ రాజయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**రూ.85 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, బీమా సౌకర్యం**
**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**సుల్తానాబాద్, జూలై 20(నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యమని పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు అన్నారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రా మంలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చే సి, అనంతరం ఇందిరమ్మ గృహాలకుభూమి పూజ లు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడిం గ్స్ పట్టాపత్రాలనుఅందజేశారు.అనంతరం ఆయ న మాట్లాడుతూ,పేదలకు ఇల్లు,రేషన్ కార్డులు అం దించి మహిళలను మహారాణులుగా మార్చేందు కు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు తా ను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సే వ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రె పల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రాబోయే రోజులలో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నా ని గతంలో మహిళ గ్రూపులకు బీమాసౌకర్యం ఉండేదని పా వలా వడ్డీ రుణాలు (గ్రూపు సభ్యులలో మరణిం చిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తు న్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మ హిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల కింద పంపిణి చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు ఇప్పటి వరకు పంపిణి చేసి నట్లు తెలిపారు అలాగే ప్రభుత్వం ఏర్పడిన సం వత్సరమునర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్ర మాలనుచేపట్టినప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలం గాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బి య్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సం స్థల ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మార్కెట్ చైర్మన్, మినుపాల ప్రకాష్ రావు, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, దానాయక్ దామోదర్ రావు, జూపల్లి తిరుమల రావు, పులి వెంకటేశం, పన్నాల రాములు,బండారి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలి..

**-పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చక్రధరరెడ్డి**



**పెద్దపల్లి, జూలై20(నినాదం):** పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలనీ పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చక్రధరరెడ్డి అన్నారు.రాష్ట్రంలో ప్లాస్టిక్ వినియోగం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రజలు వ్యాధుల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవడం బాధాకరమని బిజెపి పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు జంగ చక్రధరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డులో మొక్కలు నాటిన చక్రధరరెడ్డి అనంతరం మాట్లాడుతూ,పంటల పెంపకంలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి,సేంద్రియ ఎరువులపై రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతులకు విషపూరితమైన రసాయనాలు,కల్తీ విత్తనాలు సరఫరా చేసే వ్యాపారవేత్తలను కట్టడి. చేయడంలో, వారిని శిక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. పర్యావరణాన్ని కాపడటంలో భాగంగా ప్రతీ ఒక్కరు ఒక మొక్కను పెట్టి పెంచి పెద్దచేయాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ సారధ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతోందని, ఆర్థికంగా సూపర పవరుగా ఎదుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాములో దేశానికి కావాల్సిన సామాగ్రిని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడం జరిగిందని, ప్రస్తుతం భారత ప్రభుత్వం చేపడుతున్న పకడ్బందీ ప్రణాళికల వల్ల ప్రపంచదేశాలకు సామాగ్రిని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అవినీతి కాంగ్రేసుకు బుద్ధి చెప్పి, సుపరిపాలన అందించే బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చక్రధరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోదీ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ పల్లె సదానందం, జిల్లా నాయకులు మౌటం నర్సింగం, పర్యావరణ కమిటీ పెద్దపల్లి మున్సిపల్ కన్వీనర్ మెరుగు రవీంద,ర్ గణవేన రాజేందర్, ముత్యాల సంతోష్, కాసనగొట్టు విజయ్, రాజం కొమురయ్య, భూతగడ్డ నరేష్, భూతగడ్డ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పేట ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**మంథని బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్**



**మంథని టౌన్ జూలై 20 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బోయిన్ పేటలో పర్యటించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా బోయిన్ పేటలో వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు అర్హత ఉన్న వారికి కూడా అందడం లేదన్నారు. అలాగే అంగవైకల్యం, మానసిక వైకల్యం గల పిల్లలు చాలామంది పెన్షన్లు లేక దౌర్భాగ్యమైన స్థితిలో బ్రతుకు జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్డుపై చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిని కలిగించడమే కాకుండా గుంతలలో మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ,ఈగలు పెరిగి అనేక రకాల విషజ్వరా లకు,రోగాలకు ఇక్కడి ప్రజలు గురవుతూ నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తికి చేరితేనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుంది కానీ కొంతమంది అవసరాలను తీర్చి మరి కొంతమందిని ఆకలి పీడిస్తే ప్రజల్లో విప్లవం మొదలవుతుందని ఆ విషయాన్ని నాయకులు, అధికారులు గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు,నాయకులు బోయిన్ పేట ప్రజల సమస్యలను గుర్తించి పెన్షన్లు లేని వారికి పెన్షన్లు అందించాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, కొత్తగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిక బోనాలు

**పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



**సుల్తానాబాద్, జులై 20 :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకని లిచే పండగే ఆషాడపు బోనాల పండుగ అని పెద్ద పల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్పష్టం చేశారు. ఆషాడపు బోనాలను పుర స్కరించుకొని అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వ ర్యంలో ఆషాడపు ఎల్లమ్మ, పోచమ్మ బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల జా తరను పురస్కరించుకొని గౌడ మహిళ లంద రూ భక్తి శ్రద్ధలతో బోనం మెత్తుకొని బైండ్లవారి విన్యాసాలు డప్పుచప్పులతో పురవీధుల్లో తిరుగుతూ అమ్మవార్ల తావుకు చేరుకొని నైవేద్యం సమర్పించి, మొక్కు లు చెల్లించుకున్నారు. ఎల్ల మ్మ తల్లి, పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామంలోని ప్రజ లంద రూ ఆయురారోగ్యాల తో,సుఖసంతోషాలతో,పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు.గౌడ సంఘం నాయకులు మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, మంద రమేష్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, ఆనపురం శ్రీనివాస్ గౌడ్, అంత టి సాగర్ గౌడ్, అంతటి లక్ష్మణ్ గౌడ్, కొయ్యడ అజయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, మంద శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఏసిపి గజ్జి కృష్ణను పరామర్శించిన అధ్యక్ష, కార్యదర్శులు



**సుల్తానాబాద్, జూలై 20(నినాదం):** పెద్దపల్లి ఏసీపి గజ్జి కృష్ణ కుటుంబాన్ని పెద్దపల్లి జి ల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యల రవీందర్, అ మిరిశెట్టి తిరుపతి పరామర్శించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా రసూల్ పల్లె గ్రామంలో పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి ఐలయ్య ఇటీవల ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియే షన్ అధ్యక్షుడు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శు లు ముత్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి ప రామర్శించి, మరణించిన వారి చిత్ర పటానికి పూ లమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రి వివేక్






**చెన్నూరు జూలై 20 ( నినాదం న్యూస్ )** చెన్నూరు మండలం కిష్టంపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సుమారు 246 స్వయం మహిళా సంఘాలకు 25కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సంఘాల సభ్యులకు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలంలో కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు వివేక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని అన్ని రంగాల్లో ముందు ఉంచుతామని విస్మరించింది మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ కోటీశ్వరుడు అయ్యాడు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల నిధులు వృథా చేసిండు కాళేశ్వరం ప్రాజెక్టు తో కాంట్రాక్టర్లు ధనవంతులు అయ్యారు కాళేశ్వరం ప్రాజెక్టు తో ఇక్కడ బ్యాక్ వాటర్ తో పంట నష్టం జరిగింది పంట నష్ట పరిహారం కోసం అప్పుడు నేను ప్రభుత్వం తో కొట్లాడాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నాము మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉంది వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగాలి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తుంది నేను గ్రామాల్లో మెరుగైన రవాణా వ్యవస్థ కోసం రోడ్లు వేయించడం జరిగింది చెన్నూరు నుండి కొత్తగా 5 కొత్త బస్ సర్వీసులు ప్రారంభించడం జరిగింది బస్ డిపో కోసం ఇప్పటికే రవాణా శాఖ మంత్రి కి చెప్పడం జరిగింది సోమనపల్లి గ్రామంలో నూతనంగా 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టిస్తున్నాం విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది18 నెలల్లో సుమారు 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగింది రేషన్ కార్డు ఉన్న వారికి అందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరిగింది సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగింది చెన్నూరు నియోజకవర్గంలో సుమారు 8,000 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది.

# కొత్తూర్‌లో కొలుముల సీసీ కెమెరాలు ఏర్పాటు



**ధర్మారం జూలై 20 (నినాదం).** కొలుముల ఫౌండేషన్ ద్వారా మండలంలోని కాకుండా ఇతర మండలాల్లో మరియు ఇతర జిల్లాలలో కూడా సామాజిక సేవా కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాల నుండి చేస్తున్న కొలువుల దామోదర్ యాదవ్ (ఎన్నారై) తన సొంత గ్రామం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడు అయినా ఆయనకు గ్రామం పైన మమకారం తీరడం లేదు ఇప్పుడు 30 వేల రూపాయల సొంత ఖర్చుతో సోలార్ సిసి కెమెరాలను కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేశాడు. ఎస్సై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నారై దామోదర్ యాదవ్ చేపట్టడం, మరో మూడు సీసీ కెమెరాలు కూడా ఆయన తన గ్రామానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడని ఆయనను గ్రామస్తులే కాకుండా మండల మరియు గ్రామాలల్లో ప్రజలుఅభినందిస్తున్నారని,అన్నాడు ఈ సందర్భంగా కొలుమల ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు కొలుమల గంగన్నను సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గ్రామ ఇన్చార్జ్ పులకొల్ల లింగమూర్తి మరియు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వారి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు



**నస్పూర్, జూలై 20(నినాదం):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయానికి ప్రతిబింబంగా నిలిచే బోనాల పండుగను ఆదివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. నస్పూర్ పట్టణంలోని ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయం, శ్రీరాంపూర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగకు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుళ్ల భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి సీసీసీలోని ఆదిపరాశక్తి ఆలయంలో అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు



**పెద్దపల్లి, జూలై20(నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ముత్యాల పోచమ్మ వాడలోనీ ముత్యాల పోచమ్మ తల్లికి భక్తులు భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ప్రతీసంవత్సరం ఆషాడ మాసంలో చివరి ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం ముత్యాల పోచమ్మ వాడ భక్తుల ఆనవాయతని అన్నారు.భక్తులందరూ భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.కులమతాలకు అతీతంగా వాడలో నివసించే ప్రతి ఒక్కరూ అమ్మవారికి బోనాలు ఘనంగా అంగ రంగ వైభవంగా బోనాలు సమర్పించున్నారు.ముత్యాల పోచమ్మ కాలని నుండి భక్తులందరూ పోచమ్మ వాడ, మెయిన్ రోడ్, జండా చౌరస్తా, మీదుగా బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని,సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అందరి ఆరోగ్యం చల్లగా ఉండాలని కోరుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ముత్యాల పోచమ్మ కాలని వాసులు పాల్గొన్నారు.

# జీవో 49 రద్దు చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 20(నినాదం) :** జీవో 49 తో ఆదివాసీలు హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య పేర్కొన్నారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం రోజున మంచిర్యాల పట్టణంలోని చార్వక హాల్ నందు కామ్రేడ్ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసిలను మరియు ఇతర పేదలను ఊరుకు, భూమికి దూరంచేసే విధంగా జీవో నెంబర్ 49 ని 2025 మే 30న మోడీ సర్కార్ కు తలవంచి కాంగ్రెస్ రేవంత్ సర్కార్ తీసుకువచ్చిందని పేర్కొన్నారు.ఈ జీవో అమలయితే కుమురం భీం జిల్లాలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుందనీ తెలిపారు. 21న ఉమ్మడి జిల్లా ఏజెన్సీ బందుకు సిపిఎం మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంకే రవి, కానికరపు అశోక్,చందు, దుంపల రంజిత్ కుమార్,మల్లీశ్వరి, ఉమారాణి, లింగన్న, ప్రేమ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ బోనాలు



**మల్యాల, జులై 20 (నినాదం) :** మల్యాల మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ వాడకు పురాతన పెద్దమ్మ తల్లి దేవాలయం శిథిలావస్థలో ఉండేది అయితే దానిని తిరిగి నిర్మించి నాలుగు రోజుల క్రితం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. నాలుగు రోజుల కార్యక్రమంలో చివరి రోజు అయిన ఆదివారం మల్యాల పట్టణంలోని ముదిరాజ్ కుల బంధువులు వందలాది మంది మహిళలు బోనాలు తీసుకొని ఊరేగింపుగా అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. బీసీ కాలనీ నుంచి మొదలైన బోనాలు రెండున్నర కిలోమీటర్ల దూరం ఉన్న పెద్దమ్మతల్లి నూతన ఆలయం వరకు డప్పు చప్పులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మహిళలు వందల మంది పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని తదించారు.

# బంద్‌కు సంపూర్ణ మద్దతు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 20(నినాదం):** జీవో నంబర్ 49 రద్దు కోసం ఈనెల 21న సోమవారం ఆదివాసి సంఘాలు తలపెట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా, లోపాయికారిగా, లోపభూయిష్టంగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని మొత్తం అటవీ ప్రాంతాలను టైగర్ కంజర్వేషన్ రిజర్వుగా ప్రకటించడం అన్యాయమన్నారు. ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలు, ఎంపీలకు కనీస సమాచారం ఇవ్వకుండా ఇంత పెద్ద నిర్ణయం చేయడం దారుణమన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండా, స్థానికులను సంప్రదించకుండా, ఇలాంటి విధానపరమైన నిర్ణయాలు చేశారంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంత అనాలోచితంగా వ్యవహరించిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆదివాసీ సంఘాలు ఇచ్చిన బందు పిలుపుకు ప్రజలు, వ్యాపారస్తులతో పాటు భాజపా నాయకులు, కార్యకర్తలు కూడా స్వచ్ఛందంగా మద్దతు తెలపాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు మీద ప్రభావం చూపే ఈ జీవో 49ను (కుమురంభీం జిల్లాను టైగర్ కంజర్వేషన్ రిజర్వుగా ప్రకటించడం) రద్దు చేసే వరకు ఈ పోరాటంలో భాగస్వామ్యుల మవుతామని ఆయన తెలిపారు.

## జీవో 282ను రద్దు చేయాలి




**మంచిర్యాల ప్రతినిధి, జులై 20(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 282 ను రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు డిమాండ్ చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా సమితి సమావేశం సిపిఐ కార్యాలయం లో జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో వల్ల దుకాణాలు,షాపింగ్ మాల్స్, షోరూమ్స్ లలో పని చేసే కార్మికులకు 8 గం ల పని నుండి 10పని చేయాలనే సూచించటం దారుణమని కార్మికుల హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. లేబర్ కోడ్ ల మార్పులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు,కలిందర్ అలీ ఖాన్,బీమనదుని సుదర్శన్, వీరభద్రయ్య, బాజీ సైదా, తదితరు లు పాల్గొన్నారు.

# రోడ్డు ఇరువైపులా లారీల నిలుపుదల.. ప్రయాణం సాగేదెలా



**కాగజ్ నగర్ (నినాదం):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని ప్రధాన రహదారి పైన ఇరువైపులా లారీలు నిలపడంతో వాహనదారులకు ప్రయాణం ఇబ్బందికరంగా మారుతుంది అసలే ఇరుకు రోడ్లు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బస్టాండ్ నుండి ఆర్ అండ్ బిగ్ గెస్ట్ హౌస్ వరకు నిత్యం వాహనాలు నిలుపుతున్నారు. సిర్పూర్.కాగజ్ నగర్ ప్రధాన రహదారి కావడం తో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం అయినా బస్టాండ్ ఏరియా నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు వాహనాలు నిలపడంపై పట్టణ ఇతర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం స్కూలు పిల్లల్ని దింపే దగ్గర నుండి ఉద్యోగం చేసుకునేవారు వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలని అంటున్నారు

# అశోక్ నగర్‌లో ఆషాడ మాసం బోనాల సందడి

**కరీంనగర్, జులై 20(నినాదం):** ఆషాడం మాసం చివరి ఆదివారం సందర్భంగా 28 డివిజన్ అశోక్ నగర్ లో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారికి పెద్ద ఎత్తున బోనం సమర్పించారు. అలాగే మహిళా సమైక్యల సభ్యులందరూ కలిసి కన్యకా పరమేశ్వరి గుడిలో మెహందీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోనాలతో, మెహందీ ప్రోగ్రాం తో అశోక్ నగర్ లో ఆషాడ మాస సందడి వాతావరణం కలకలాడింది. బోనాల కార్యక్రమంలో 28వ డివిజన్ అశోక్ నగర్ మహిళలు, ప్రజలతో పాటు మహేంది కార్యక్రమంలో మహిళా గ్రూప్ సభ్యులు కలికోట.భాగ్యలక్ష్మి నగబోతు లక్ష్మి. ముని లక్ష్మి శ్రీదేవి వనజ లక్ష్మి కొమరవెల్లి రమ .ఫాతిమా,గొట్టిముకుల ఉమారాణి, గొట్టిముకుల జమున కడార్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ మెడికల్ షాప్ చోరీ కేసు చేధించిన పోలీసులు




**కరీంనగర్, జులై 20(నినాదం):** త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఈనెల 16వ తేదీన గౌతమ్ మెడికల్ షాప్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ చోరీలో సుమారు 3000 రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ అపహరణకు గురయ్యాయి.దర్యాప్తు చేపట్టిన పోలీసులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో అద్దెకు ఉంటున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సబ్బీర్ ఆలం, అజ్మల్ హుస్సేన్, సకీర్ ను గుర్తించారు. గతంలో సిద్దిపేటలో ఒక హోటల్‌లో పనిచేసినప్పుడు ఇతనికి పరిచయమైన బీహార్ రాష్ట్రానికి చెందిన ఏండి రిజ్వాన్ ఆలం, మహమ్మద్ ఫర్హాన్, ఆలం లను పిలిపించుకొని వారితో కలిసి ఈ దొంగతనం చేసినట్లు విచారణలో తేలింది. నిందితులు గతంలో కూడా రాత్రిపూట జరిగిన దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి దొంగలను పట్టుకున్న ఎస్సై బి. జగదీశ్వర్, క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు సాయి నేత్ర, ప్రశాంత్ లను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

# నిరంకుశ పాలనపై విరుచుకుపడ్డ కవితాగ్ని దాశరథి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్,జూలై 20 (నినాదం) :** తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఫిలిం భవన్ లో జరిగిన దాశరథి శతజయంతి సదస్సుకు కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ, తెలంగాణ అంతా ఎత్తుకు ఎదిగిన కవి దాశరథి అని ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని తెలంగాణ రాష్ట్రానికి అసలు సిసలైన సాహిత్య ఆస్తి దాశరథి అన్నారు. నిరంకుశ నిజాం పాలనపై విరుచుకు పడిన కవితా శతఘ్ని దాశరథి.తెలంగాణ ఆత్మగౌరవ కేతనాన్ని ఎగురవేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి కార్యక్రమాలు చేయకుండా దాశరథిని విస్మరించిందని దాశరథి శతజయంతిని ప్రభుత్వపరంగా సంవత్సరం అంతా నిర్వహిస్తూ ఉత్సవాలు చేయాలని దాశరథి పురస్కారాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దాశరథి శతజయంతి సదస్సును ఘనంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అతని కార్యవర్గాన్ని అభినందిం చారు. అనిల్ స్ఫూర్తితో సాహిత్య సంస్థలు సాహితీవేత్తలు కవులు రచయితలు మరుగున పడ్డ మన తెలంగాణ కవులను మరొక్కసారి స్మృతిలోకి తెచ్చుకొని వారి కవిత్వ వారసత్వాన్ని సమసమాజ దృక్పథాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం దాశరథి జీవితం సాహిత్యం పై డాక్టర్ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు, దాశరథి సినిమా సాహిత్యం పై నిజాం కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునగరి శరత్ చంద్ర విస్తృత ఉపన్యాసాలు చేశారు. అతిథులుగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, విశ్రాంత ప్రాచార్యులు అన్నాడు గజేందర్ రెడ్డి, సంస్కృత తెలుగు పండితుడు దాశరథితో బంధుత్వం ఉన్న డి రాజా రామ్మోహన్, జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల రవీందర్ మాట్లాడారు. అంతకుముందు దాశరథి సాహిత్యం పై కవితలు పద్యాలు రాసిన కవులు రచయితలను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు శాలువాలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొమ్మాటి శంకర్ ప్రసాద్, సంస్థ బాధ్యులు కాందూరి వెంకటేశ్వర్లు నీలగిరి అనిత చిందం సునీత బొమ్మకంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మండిలో వైభవంగా బోనాల వేడుకలు



**మహేశ్వరం, జూలై 20 (నినాదం) :** యాకుత్ పురా నియోజకవర్గం కుర్మా గూడా డివిజన్ మాదన్నపేట్ మండి పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ మహంకాళి దేవాలయం బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. తొట్టెలు, ఫలహార బండ్ల ఊరేగింపు వేడుకలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో వేడుకలు సందడిగా సాగాయి. అమ్మవారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీక అని, పండుగను ప్రజలంతా కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని పలువురు కోరారు. అమ్మవారిని దర్శించుకున్న బోనాల పండుగ సందడి అంబరాన్నంటింది. పవిత్ర ఆషాఢ మాసం సందర్భంగా నగరంలోని మహంకాళి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. మహంకాళి అమ్మవారి జాతరతో భాగ్యనగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి పంతులు, చైర్మన్ గడ్డం మహేష్ సెక్రెటరీ జ్ఞానేశ్వర్ కోశాధికారి శ్రీనివాస్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కాలనీలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

**బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్ పిలుపు**



**వనపర్తి ప్రతినిధి, జులై 20 (నినాదం) :** వనపర్తి పట్టణంలో కాలనీలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 28వ వార్డు వెంగళరావు కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ వార్డులో ఇంకా జరగాల్సిన అభివృద్ధి పనులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఏ ఏ సమస్యలు ఉన్నాయో ప్రజలను ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పరిపాలన, వార్డుల అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, కంచె రవి, పెండెం నాగన్న యాదవ్, తిరుమల్, స్టార్ రహీం, కోప్షన్స్ సభ్యుడు గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, జానంపేట శ్రీనివాసులు, సూగురు మురళి సాగర్, మాధవ్ రావుపల్లి బాలరాజు, దానియేలు, యుగంధర్ రెడ్డి, నందిమల్ల రమేష్, సూర్యవంశం గిరి, గోకం శివ, ముని కుమార్, బొడ్డుపల్లి సతీష్, మంద

# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..
# బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం**

**కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఏది..?**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు**

**మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



**దమ్మపేట, జూలై 20(నినాదం):** మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఈ క్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గంలోని నారవారిగూడెం గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలు మెచ్చా ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు కావస్తున్న ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి నేడు ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కెసిఆర్ ఇచ్చిన కెసిఆర్ కిట్, న్యూట్రిషియన్ లను ఆపి పేద ప్రజలకు ఎంతో అన్యాయం చేశారని, అయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అశ్వరావుపేట నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అందులో భాగంగా అశ్వరావుపేటలో 100 పడకల హాస్పిటల్ భవన నిర్మాణం డయాలసిస్ సెంటర్, ఆర్టీవో ఆఫీస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సెంట్రల్ లైటింగ్, పీహెచ్సీ భవనం, దమ్మపేటలో కోర్టు భవనం, పది పడకల ఆసుపత్రి, అనేక బ్రిడ్జిల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు తమ ప్రభుత్వం లోనే జరిగాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 సంవత్సరాల కావస్తున్నా మీరు చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఇటీవల మంత్రుల సైతం సెంటర్ లైనింగ్ తమ వాళ్లే వచ్చిందంటూ అబద్ధాలు చెప్పటం హాస్యాస్ప దమని అన్నారు. అశ్వరావుపేట మండలంలో రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని అంతేకాకుండా దుమ్ము దూళితో ప్రజలు నరకం చూస్తున్న కనీసం పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గ 26 వేల ఎకరాలకు పోడు భూమి పట్టాలు ఇచ్చి ఎకరానికి 5000 రూపాయలు రైతుబంధు జమ చేశామని తెలిపారు. అలాగే 2021 లో ఎంతోమందికి రేషన్ కార్డులు ఇచ్చామని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ఎంతమందికి పోడు భూమి పట్టాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మోసపురిత హామీలను ప్రజలు గమనిస్తున్నారని, ఈ క్రమంలో యువకుల నుండి వృద్ధుల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉన్నారని అందులో భాగంగానే 40 కుటుంబాలు బిఆర్ఎస్ లోకి చేరారని, ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో భారీగా చేరికలు ఉంటాయని, త్వరలోనే అన్ని గ్రామాల్లో పర్యటించి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రతిని ధి యు ఎస్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఫణీంద్ర, కాసాని చంద్రమోహన్, సత్యవరకు సంపూర్ణ, జై శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచులు నారం రాజశేఖర్, నారం రాధా, మాటూరి మోహన్, తాళం సూరి, తదితరులు పాల్గొన్నారు.

# దున్నపోతుల గండి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ జూలై 20 ( నినాదం) :** దున్నపోతుల కండి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం అడవిదేవులపల్లి లిదున్నపోతుల గండి ప్రాజెక్టులి పనులను పరిశీలించిన శాసనసభ్యులు సంబంధిత అధికారులను కలిసి ప్రాజెక్ట్ పనులపై ఆరాధిసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టు పనులను ఆలస్య చేయకుండా పూర్తి చేసి రైతులకు అందించాలని అధికారులకు సూచించారు. ఆయన వంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ ప్రాజెక్టు డి ఈ అధికారులు తదితరులు ఉన్నారు

NINADAM CINEMA

## టాలీవుడ్ పై బాబు మోహన్ వివాదాస్పద కామెంట్స్



టాలీవుడ్ ఇండస్ట్రీపై సీనియర్ నటుడు బాబు మోహన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దళితుడిని అని... తనకు సినిమా అవకాశాలు తగ్గాయని బాంబు పేల్చారు బాబు మోహన్. తాజాగా సినిమా ఇండస్ట్రీ లో ఉన్న కుల వివక్షత పై సీనియర్ నటుడు బాబు మోహన్ స్పందించారు. చిత్ర పరిశ్రమలో తనకు ఎదురైన అనుభవాలను గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. తాను దళితుడిని అని తెలిసిన తర్వాత సినిమా అవకాశాలు.. తగ్గిపోయాయని గుర్తు చేశారు బాబు మోహన్. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత.. తాను దళితుడుని అని అందరికీ తెలిసిపోయిందని వివరించారు. దాంతో ఇండస్ట్రీలో అవకాశాలు పూర్తిగా దక్కలేదని ఎమోషనల్ అయ్యారు బాబు మోహన్. సినిమా ఇండస్ట్రీలో... ప్రతిభ కంటే కుల వివక్షత ఎక్కువ ఉందని... మండిపడ్డారు. అలా చేయడం వల్ల చాలామందికి అవకాశాలు దక్కకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఇది మారాల్సిన పరిస్థితి ఉందన్నారు. లేకపోతే దళితులకు అవకాశాలు దక్కే ఛాన్స్ లేదనీ.. పేర్కొన్నారు బాబు మోహన్. దీంతో బాబు మోహన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీని షేక్ చేస్తున్నాయి.

## వెకేషన్‌లో ప్రియాంక... ఘాటుగా ముద్దులు పెడుతూ !



బాలీవుడ్ హాట్ బ్యూటీ ప్రియాంక చోప్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రియాంక చోప్రా కు బాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా పాపులారిటీ ఉంది. అయితే ఈ అందాల తార తాజాగా 43వ పుట్టినరోజు చేసుకుంది. ఈ సందర్భంగా తన కుటుంబంతో కలిసి వెకేషన్ కు కూడా వెళ్ళింది. ఈ సందర్భంగా తన భర్తతో దిగిన హాట్ ఫోటోలను పంచుకుంది. కుటుంబంతో కలిసి సముద్ర తీరాన ఎంజాయ్ చేస్తున్న బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా.... తన భర్త నిక్ జోనస్ కు లిప్ లాక్ పెడుతూ మరి రచ్చ చేసింది. ఇటీవల.. తన భర్త పైకి ఎక్కి.. ముద్దులు పెట్టిన బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా... తాజాగా మరోసారి లిప్ కిస్ ఇచ్చి రచ్చ చేసింది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఇది ఇలా ఉండగా 2018 సంవత్సరంలో... తనకంటే పది సంవత్సరాలు చిన్నవాడైన అమెరికన్ సింగర్ నిక్ జోనస్ ను పెళ్లి చేసుకుంది ప్రియాంక చోప్రా. అంతేకాదు వీళ్లకు మల్తీ మేరీ చోప్రా జోనస్ అనే అమ్మాయి కూడా ఉంది. ఇక అటు బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. దీంతో ఆమె గ్లోబల్ స్టార్ గా కూడా మారిపోయారు. ఇటు తెలుగులో కూడా ఆమెకు అవకాశాలు వస్తున్నాయి.



## రెడ్ కలర్ శారీలో పవన్ కళ్యాణ్ బ్యూటీ..

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ గురించి స్పెషల్‌గా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన 'రాజా సాబ్' సినిమాలో నటిస్తోంది. ఇక ఈ చిత్రం మారుతి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన 'హరిహర వీరమల్లు సినిమాలో కూడా నటిస్తోంది. క్రిష్ జాగర్లమూడి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాత ఏ ఎమ్ రత్నం నిర్మిస్తున్నారు.ఇక ఈ మూవీ ఈ నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. అలా ఓ పక్కా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నప్పటికీ నిత్యం సోషల్ మీడియా లోనూ చాలా యాక్టివ్‌గా ఉంటుంది నిధి. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది.ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా నిధి తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. అందులో రెడ్ కలర్ చీరలో అదిరిపోయింది. నడుము కనిపించేలా ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చి కుర్రకారును మెస్మరైజ్ చేసింది. అలాగే తన అందంతో అందరినీ కట్టిపడేసింది. దీంతో ఈ పిక్స్ కాస్త నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఆకాశం నుంచి ఊడి పడ్డ చందమామలా ఉన్నావు అని, పాపలకే పాప మా నిధి పాప అని, బ్యూటిఫుల్ అని, గార్జియస్ అని కామెంట్స్ చేస్తున్నారు.



## టాప్ అండ్ జీన్స్‌లో గత్తరలేపుతున్న కృతిశెట్టి..

**మోనిక వైబ్ అంటూ పోస్ట్**

'ఉప్పెన' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయిన యంగ్ బ్యూటీ కృతి శెట్టి గురించి మనందరికీ తెలిసిందే. తన ఫస్ట్ మూవీతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా బ్యాక్ టు బ్యాక్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది. అలా తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న ఆడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతో పాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటుంది. అలాగే వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ చిన్నదాని పోస్ట్ నెట్టింట వైరల్‌గామారింది. తాజాగా కృతి తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. అందులో రెడ్ కలర్ టాప్, బ్లూ కలర్ జీన్స్ వేసుకుని గత్తర లేపుతోంది. హెయిర్ లీవ్ చేసుకుని మత్తెక్కించే కళ్లతో మెస్మరైజ్ చేస్తుంది. ఇక వీటికి 'ఇన్ మై మోనిక వైబ్' అనే క్యాప్షన్ జోడించింది. ఫొటోస్ నెట్టింట వైరల్‌గా మారగా.. ఆ కళ్లలో ఏదో మ్యాజిక్ ఉంది బేబమ్మ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## విజువల్ వండర్‌గా తేజా సజ్జా మూవీ..




యంగ్ హీరో తేజా సజ్జా 'హనుమాన్' చిత్రంతో సూపర్ హీరోగా గుర్తింపు తెచ్చుకుని ప్రస్తుతం వరుస సినిమాలతో సందడి చేస్తున్నాడు. ప్రస్తుతం తేజా సజ్జా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తుండగా.. రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. గౌర హరి సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన ప్రతి అప్డేట్ ఆకట్టుకోగా.. రీసెంట్ వచ్చిన టీజర్‌కు సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ కాగా.. ఇందులో నుంచి వచ్చే అప్డేట్ కోసం ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన బిగ్గెస్ట్ అప్డేట్ వచ్చింది. 'మిరాయ్' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిమ్ సిటీలో జరుగుతోంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెట్‌లో పోరాట సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. కాగా.. ఇందులో తేజా సజ్జా సూపర్ యోధగా పవర్ ఫుల్ పాత్రలో కనిపించనుండగా.. విజువల్ వండర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీని సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

## హీరోయిన్‌తో విశాల్ పెళ్లి వాయిదా..



తమిళ ఫిల్మ్ ఇండస్ట్రీలో యాక్షన్ హీరోగా పేరు తెచ్చుకున్న విశాల్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో హిట్ సినిమాల్లో నటించి స్టార్ హీరోగా ఎదిగాడు. అయితే అతనికి ప్రజెంట్ 47 ఏళ్లు. అయినప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోలేదు. దీంతో విశాల్ పెళ్లి పై ప్రతీసారి ఏదో ఒక న్యూస్ వైరల్ అవుతూనే ఉంటుంది. అయితే 2016 లో నటుల సంఘం భవన నిర్మాణం ప్రారంభమైనప్పుడు, ఆ భవనం పూర్తయిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని విశాల్ చెప్పిన సంగతి తెలిసిందే. కానీ అనేక సమస్యల కారణంగా ఆ భవనం పూర్తి కావడానికి 9 సంవత్సరాలు పట్టింది. ఇంకా ఆ భవన నిర్మాణం పూర్తి కాలేదు. ప్రస్తుతం చివరి దశ పనులు జరుగుతున్నాయి. తాను చెప్పినట్లుగానే నటుల సంఘం భవనం పూర్తయ్యే వరకు పెళ్లి చేసుకోకుండా ఉన్నారు విశాల్. ఇక నటీనటుల సంఘం భవన నిర్మాణం పూర్తి కావస్తున్న తరుణంలో, విశాల్ తను ప్రేమించి అమ్మాయి గురించి రీసెంట్‌గా అనౌన్స్ చేశాడు. హీరోయిన్ సాయి ధన్సికను ప్రేమిస్తున్నట్లు విశాల్ వెల్లడించారు. యోగిత సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో ఇద్దరూ జంటగా పాల్గొని తమ ప్రేమ, పెళ్లి గురించి ప్రకటించారు. ఆగస్టు 29న తన పుట్టినరోజు సందర్భంగా తమ పెళ్లి జరుగుతుందని విశాల్ ప్రకటించారు. దీంతో విశాల్ - సాయి ధన్సిక జంటకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741